27-9Pg1exHMNWJQEBPRCK.qxd OK:27-9Pg1exHMNWJQEBPRCK.qxd 1/1/02 7:41 AM Page 1

ఆదివారం
గత వారంరోజుల పై విహంగ వీక్షణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

27-9-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 240 పేజీలు: 14 వెల: 6.50

పోలీసు స్టేషన్‌లో తప్పుడు నివేదికలు: సిబిఐ 5లో

చైనాలో రష్యా రహస్య డ్రోన్ ప్రాజెక్టు

# పిజి వైద్య విద్య ఇన్‌సర్వీస్ కోటా సీట్లు: మంత్రి సత్యకుమార్



**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** పిజి వైద్య విద్య క్లినికల్ విభాగంలో ఇన్‌సర్వీస్ కోటా కింద ప్రస్తుతం ఉన్న 15% సీట్ల కేటాయింపునకు అదనంగా మరో ఐదు శాతం పెంచుతామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడించారు.సీట్ల కేటాయింపులో కొత విధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జిఒ 85 పై వైద్యులు వివిధ రూపాల్లో నిరసన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే వీరితో మంత్రి, అధికారులు రెండు దపాలుగా చర్చించారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయంలో పీహెచ్‌సీ వైద్య సంఘం ప్రతినిదులతో మంత్రి గత రాత్రి పొద్దుపోయే వరకు మరోమారు చర్చించి, ప్రభుత్వ నిర్ణయాలు వెల్లడించారు. జిఒ 85ను సవరిస్తాం. ప్రస్తుతం ఆరు స్పెషాలిటీలకు పరమితం చేసిన 15శాతం కోటాసీట్లను 20శాతానికి పెంచుతాం. 19 రకాల స్పెషాలిటీల్లో ప్రవేశాలు పొందేందుకు అవకాశాన్ని కల్పిస్తాం, భవిష్యత్తులో ఇన్‌సర్వీస్ కోటా సీట్ల కేటాయింపులపై సంఘం ప్రతినిధులతో చర్చించిన అనంతరమై నిర్ణయాలు తీసుకుంటాం. పిజి నాన్-క్లినికల్ విభాగంలో పనిచేసి, పీహెచ్‌సీల్లో వైద్యులుగా ఉన్న వారు క్లినికల్ విభాగంలో పనిచేయాలంటే అనుమతిస్తాం. డిప్లొమా చేసి, పిజి చదవాలనుకునే వారికి అవకాశాన్ని కల్పిస్తాం. ఇలాంటి వారికి ప్రభుత్వపరంగా చెల్లింపులు ఉండవు. వైద్యుల సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రభుత్వ సానుకూలంగా ఉంది. అందోళనల సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైద్యులు ఆక్షేపణీయ వ్యాఖ్యలు చేయడం సరికాదు. ప్రస్తుతం ప్రకటించిన నిర్ణయాల్లో ఇక మార్పులకు అవకాశంలేదు. విధులకు హాజరుకావాలి అని వైద్యులను మంత్రి కోరారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యే ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు పాల్గొన్నారు.



గురువారం డి.సిఎం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన బాలినేని, సామినేని, కిలారి

# జనసేనలో చేరిన బాలినేని, సామినేని, కిలారి

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డి.సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయంగా ఉద్దండులు,సామాజిక పరిస్థితుల పట్ల కచ్చితమైన అవగాహన ఉన్న సీనియర్ నాయకులు చివరికి ప్రజలకు న్యాయం చేసే తమకు మద్దతుగా నిలవడం సంతోషంగా ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. వైకాంగ్రెస్ పార్టీని ఇటీవల వదిలిపెట్టిన మాజీ ఎంఎల్‌ఏలు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, సామినేని ఉదయబాను, కిలారి రోశయ్యలు జనసేనలో చేరారు.వారిని పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆహ్వానించారు. ఈ సీనియర్‌నేతల సేవలను పార్టీ పటిష్టతకు ఉపయోగించుకుంటానన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. జనసేనలో చేరిన తరువాత ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను మీడియాతో మాట్లాడుతూ కూటమిలో పనిచేయడం కోసమే జనసేనలోకి వచ్చామన్నారు. పార్టీని శక్తివంచన లేకుండా బలో పేతంచేస్తామన్నారు. ఎటువంటి షరతులు లేకుండా జనసేనలో చేరానన్నారు. 30 >>2


# నేడు జగన్, 30న పవన్ 4న సిఎం చంద్రబాబు తిరుమల రాక

## భారీగా భద్రతా ఏర్పాట్లు

**తిరుమల,సెప్టెంబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వర స్వామి పవిత్ర లడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యిలో జంతువుల కొవ్వునూనె వాడారనే దుమారం రాజకీయంగా సంచలనంగా మారింది. ఈ వివాదంపై ఆయా రాజకీయ పార్టీలు దేవుని వద్ద ప్రమాణానికి ఒకరిపై నొకరు సవాల్ విసురుకున్నారు. కోట్లాదిమంది హిందుభక్తుల మనోభావాలు, విశ్వాసాలు దెబ్బతినేలా గత వైఎస్సార్సీ ప్రభుత్వం, టిటిడి పూర్వ ధర్మకర్తలమండలి ఛైర్మన్లు, గత అధికారులు దేవుని ప్రసాదం నాణ్యత తీసి కట్టుగా మార్చారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల్లో విశ్వాసం కాపాడుకునేందుకు రాజకీయంగా నేతలు ఏడుకొండల స్వామి దర్శనం చేసుకుని తామె లాంటి తప్పులు చేయలేదని ప్రకటించుకునేలా సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా నేడు శుక్రవారం సాయంత్రం తిరుమలకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ పార్టీ నేతలతో కలసి వస్తున్నారు. అలాగే 30వతేదీ జనసేనాని, ఉపముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్ లడ్డూ అంశంపై >>2

# విద్యుత్ పునరుత్పాదనలో ముందడుగు వేయాలి

## 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ లక్ష్యం: సమీక్షలో సిఎం చంద్రబాబు




**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** పునరుత్పాదక రంగంలో పెట్టుబడుల లక్ష్యానికి అనుగుణంగా ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ పాలసీ ఉండాలని సిఎం అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల, 7.5 లక్షల మందికి ఉపాధి కల్పించేలా అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. తీర ప్రాంతంలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుల ఏర్పాటుకు అవకాశం ఉంది. పునరుత్పాదక ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టేవారికి ఏమేరకు ప్రోత్సాహకాలను అందించాలనే దానిపై పరిశీలించాలి. పొరుగునే ఉన్న తమిళనాడు, కర్ణాటక, ఒడిశాకంటే మెరుగ్గా పాలసీ నిబంధనలు ఉండాలి. ఇళ్ల కప్పులపై పిఎం సూర్య ఘర్ పథకంకింద ఏర్పాటుచేసే సౌర విద్యుత్ ప్రాజెక్టులను సాధ్యమైనంత మేరకు ప్రోత్సహించాలి. అలాగే పిఎం కుసుమ్‌పథకం కింద వ్యవసాయం విద్యుత్ మోటార్లకు సౌరవిద్యుత్ ప్రాజెక్టులను అందించడమూ కాకుండా వాటిని ఇంధన శాఖ పర్యవేక్షించాలి అని అధికారులకు సిఎం సూచించారు.

పాలసీ నిబంధనలపై సచివాలయంలో ఇంధనశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ పునరుత్పాదక రంగంలో పెట్టుబడు ఆకర్షణ పాలసీ ప్రధానలక్ష్యం. ఒప్పందం కుదుర్చుకున్న ప్రాజెక్టులు ఐదేళ్లలోనే పూర్తిచేసేలా నిబంధనలు ఉండాలి. ఈ రంగం ద్వారా విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే ప్రభుత్వం ఆలోచన. కేంద్రం 2030నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ లక్ష్యాన్ని నిర్దేశించింది. అందులో కనీసం 30 % రాష్ట్ర భాగస్వామ్యం ఉండాలనేదే మన ఆలోచన. సౌర, పవనవిద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు రాయల సీమ, ప్రకాశం >>2

# భారీగా ఐపిఎస్‌ల బదలీలు 2లో





గురువారం సియాచిన్ బేస్‌క్యాంప్‌ను సందర్శించి సైనికులకు స్వీట్లు పంచుతున్న రాష్ట్రపతి ముర్ము

# సియాచిన్ బేస్‌క్యాంప్‌ను సందర్శించిన రాష్ట్రపతి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భారత్ సైనికదళాల సియాచెన్ బేస్ క్యాంప్‌ను సందర్శించారు. గురువారం లడక్‌లోని ఆర్మీ సియాచిన్ బేస్ క్యాంప్‌ను సందర్శించి సియాచిన్ అమరవీరులకు ఘననివాళి అర్పించారు. ఈ స్మారకచిహ్నం మన ఆర్మీ సైనికులు, అధికారులు ఆపరేషన్ మేఘ్‌ధూత్‌లో అమరులైన వారి త్యాగాలకు గుర్తుగా ఇక్కడ ఏర్పాటుచేసారు. 1984 ఏప్రిల్‌లో సియాచిన్ గ్లేసియర్‌లో భారత్ ఆర్మీ మేఘ్‌ధూత్ ఆపరేషన్ ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌తో సియాచిన్ గ్లేసియర్‌పై భారత్ పూర్తిస్థాయి పట్టుసాధించింది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన యుద్ధభూమిగా సియాచిన్ గ్లేసియర్‌కు పేరుంది. ఆర్మీ యూనిఫామ్‌లోనే రాష్ట్రపతి అక్కడకువెళ్లి అమరులకు ఘననివాళి అర్పించారు. సియాచిన్‌లో ఉన్న భారత దళాలతో కొద్దిసేపు ముచ్చటించారు. భారత పౌరులంతా మీ ధైర్యసాహసాలకు వందనం చేస్తున్నారని అన్నారు. ఆపరేషన్ మేఘ్‌ధూత్ తర్వాతనే భారత సైనికుల ధైర్యసాహసాలు ప్రపంచానికి తెలిసాయని, అంతేకాకుండా ఈ ప్రాంతంలో పూర్తి భద్రత ఏర్పాటుకు మార్గం ఏర్పడిందన్నారు. లడక్ లెఫ్టినెంట్ గవర్నర్ బ్రిగేడియర్ బిడిమిశ్రా రాష్ట్రపతికి సాదర స్వాగతం పలికారు. భారతరాష్ట్రపతుల్లో మూడో ప్రముఖులుగా ద్రౌపది ముర్ము సియాచిన్ బేస్ స్థావరాన్ని సందర్శించారు. లడక్ కేంద్రపాలిత ప్రాంతంలో ఈ స్థావరం ఉంది. ఆమెకుముందు రాష్ట్రపతులు ఎపిజె అబ్దుల్‌కలామ్, రామ్‌నాథ్ కోవింద్‌లు సియాచిన్‌కు వెళ్లారు. 2004 ఏప్రిల్‌లో అబ్దుల్‌కలాం సియాచిన్‌కు వెళితే రామ్‌నాథ్ కోవింద్ 2018 మేనెలలో అక్కడకు వెళ్లారు. సముద్రమట్టానికి 20వేల అడుగుల ఎత్తున ఉన్న సియాచిన్ గ్లేసియర్ కారకోరం పర్వతశ్రేణుల్లో ఉంది.

# ముందడుగు వేయాలి

>> జిల్లాల్లోబీడు భూములన వినియోగించుకుంటాం. మరో రెండు రోజుల్లో మరోసారి పాలసీ నిబంధనలపై సమీక్షించనున్నట్లు అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రిగొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు.ఇదే సందర్భంలో రాష్ట్రంలో వివిధ రంగాలపై సిఎం చంద్రబాబు ఆయా అంశాలపై అధికారులతో తరచు మౌఖికంగాను,వర్చువల్‌గాను చర్చిస్తున్నారు.ఈ క్రమంలో ఆయన అధికారులతో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి అన్ని విధాలుగా చర్యలు చేట్టాలని నిర్ణయం తీసుకున్నామని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.ఈ దిశలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని తీసుకోవాలనుకుంటున్నామని, అంటే బీవోటీ, పిపిపి తదితర పద్దతుల్లో రోడ్లు నిర్మించాలని భావిస్తున్నట్లు తెలిపారు. వాహన రద్దీ అధికంగా ఉన్న రాష్ట్రరహదారుల విస్తరణ, పునరుద్ధరణపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్ర రహదారుల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 12,592 కి.మీ. మేర రాష్ట్ర రహదారులు ఉన్నాయి. వీటిలో ఏటా సగటున 2,500 కి.మీ మేర పునరుద్ధరణ చేయాలి. అంటే గత ఐదేళ్లలో కలిపి మొత్తం 12,592 కి.మీ, మేర పునరుద్ధరణ జరగాల్సి ఉంది. వైఎస్సార్సీ ప్రభుత్వం ఒక్క ఏడాది మాత్రమే 2,329 కి.మీ మేర పునరుద్ధరణ చేసి చేతులు దులిపేసుకుంది. ఇందుకు రూ.2 వేల కోట్ల బ్యాంకు రుణం తీసుకోగా దానిని చెల్లించేందుకు పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూపాయి చొప్పున రహదారి అభివృద్ధి సెస్ విధించింది. ఈ రూపంలో ఏటా రూ.600 కోట్ల చొప్పున 2021 నుంచి వాహనదారులపై భారంవేసింది. గత ప్రభుత్వంలా కాకుండా ఆయా రహదారులను క్రమం తప్పకుండా ఏటా రెన్యువల్ చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ గతంలో ఆర్‌అండ్‌బీ ముఖ్య కార్యదర్శిగా ఉన్నప్పుడు ఆయన నేతృత్వంలో రహదారుల అభివృద్ధికి ఓ నివేదిక రూపొందించారు. గనులు, రవాణాశాఖల ద్వారా ప్రభుత్వానికి వచ్చే రాబడిలో చెరో 10 శాతం చొప్పున రహదారుల అభివృద్ధికి కేటాయించాలని సూచించారు. అలాగైతే అన్ని రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయొచ్చని 2018-19లో నివేదిక రూపొందించారు. ఇప్పుడీ నివేదిక అంశాన్ని కూడా త్వరలో సీఎం వద్ద జరిగే సమావేశంలో ప్రస్తావించే అవకాశం ఉందని తెలుస్తోంది. సీఎం చంద్రబాబు ఆదేశాలను అనుసరించి అధికారులు వీటిపై పలు ప్రతిపాదనలు సిద్ధంచేస్తున్నారు. ముఖ్యంగా వాహన రద్దీ ఎక్కువగా ఉన్న రోడ్లను ఎంపికచేసి, వాటిని 7-10 మీటర్ల మేర విస్తరించేందుకు ప్రతిపాదిస్తున్నారు. టెండర్లు పిలిచి, కాంట్రాక్టర్లు ఆయా రహదారుల విస్తరణతోపాటు కొంతకాలం నిర్వహణ కూడా అప్పగించనున్నారు. ఇందుకయ్యే వ్యయాన్ని గుత్తేదారు టోల్ రూపంలో వసూలు చేసుకునేందుకు వీలుకల్పించే అవకాశాలను పరిశీలిస్తున్నారు. ఒకవేళ విస్తరణకు అయ్యే వ్యయం మేరకు టోల్ వచ్చే అవకాశం లేకపోతే ఆ మిగిలిన మొత్తాన్ని వయబులిటీగ్యాప్ ఫండ్ రూపంలో ప్రభుత్వం సర్దుబాటు చేసేలా చూడాలని భావిస్తున్నారు. జాతీయ అనుసంధాన రహదారులు, ప్రధాన పట్టణాలు,నగరాలకు మధ్య రహదారుల విషయంలోను ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆర్థికంగా అత్యంత వెనుకబాటులో ఉండే దళిత వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు సిఎం నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సోషల్ వెల్ఫేర్ శాఖపనితీరు, వివిధ పథకాల అమలుపై అడిగి తెలుసుకున్నారు. 2014 నుంచి 2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిథి, సివిల్ సర్వీస్ శిక్షణ కోసం ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం, బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్, చంద్రన్న పెళ్లికానుక వంటి పథకాల ద్వారా వేల కుటుంబాలకు లబ్ధి చేకూరిందని అయితే తరువాత వచ్చిన వైఎస్సార్సీ ప్రభుత్వం ఈ పథకాలను నీరుగార్చిందని సిఎం అన్నారు. బడుగు, బలహీన వర్గాలను ఆర్థికంగా నిలబెట్టేందుకు ఉపయోగపడే వారిని పేదరికం నుంచి బయటపడేసే పథకాలను రద్దు చేయడం వల్ల ఆ వర్గానికి తీరని నష్టం జరిగిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సోషల్ వెల్ఫేర్ శాఖకు కేటాయించిన నిధుల్లో 83 శాతం ఖర్చు చేస్తే వైఎస్సార్సీ ప్రభుత్వంలో కేవలం 67 శాతం మాత్రమే నిధులు ఖర్చు చేశారని అధికారులు వివరించారు. రోజువారీ కష్టంపై బతికే, అత్యంత పేదరికంతో ఉండే ఈ వర్గానికి మళ్లీ ఉతంగా నిలవాల్సిన అవసరం ఉందని వారిని పేదరికం నుంచి బయట పడేసేందుకు అవసరమైన కార్యక్రమాలు రూపొందించాలని సిఎం అన్నారు. విద్య, ఉపాధి అవకాశాల ద్వారా వారి జీవితాల్లో మార్పులు తేవచ్చని సిఎం అన్నారు. ఎపి రాజధాని అమరావతిపై దృష్టి సారించిన ప్రభుత్వం తాజాగా మరో కీలక ప్రతిపాదనలను పరిశీలిస్తోంది.ఆ దిశలో సిఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం నగరానికి శోభను తీసుకుని వచ్చే రీతిలో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం అంశంపై దృష్టి సారించింది. విజయవాడ తూర్పు బైపాస్‌కి ఎడంగా, కనీసం 20 కిలో మీటర్లు దూరం నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు వెళ్లే విధంగా ఎలైన్‌మెంట్ సిద్ధం చేయనుంది. ఇందుకు సంబంధించి భూసేకరణ విధానంలోను మార్పులదిశగా యోచన చేస్తోంది. టిడిపి 2014-19 మధ్య అధికారంలో ఉన్న సమయంలో సుమారు 180 కిలో మీటర్లు అమరావతి రింగ్‌రోడ్డుతోఎ పాటు సుమారు 97.5కిలో మీటర్లు పొడవైన ఇన్నర్‌రింగు రోడ్డు ప్రతిపాదనలు సిద్ధం చేసారు.అమరావతి, విజయవాడ చుట్టూ,తాడేపల్లి, మంగళగిరిలతో పాటు, ఉమ్మడి కృష్ణా.గుంటూరు జిల్లాల పరిధిలోని పలు గ్రామాలు ఐఆర్‌ఆర్‌ఆర్ లోపలికి వచ్చేలా ప్లాన్స్ సిద్ధం చేసారు.తరువాత ఈ అంశాలకు అనంతరం వచ్చిన ప్రభుత్వం బ్రేక్ వేసింది.కొత్త ప్రభుత్వం తిరిగి ఐఆర్‌ఆర్‌పై దృష్టి పెట్టింది.



గురువారం హర్యానా ఎన్నికల ప్రచారంలో పార్టీ నేత కుమారి షెల్జాతో రాహుల్ గాంధీ

# భారీగా ఐపిఎస్‌ల బదలీలు

## నిఘా విభాగం ఐజిగా పిహెచ్‌డి రామకృష్ణ, ప్రొవిజన్స్ అండ్ లాజిస్టిక్స్ విభాగం ఐజిగా ఎం. రవిప్రకాష్

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ 15 మంది ఐపిఎస్ అధికారులు, ఒక నాన్ క్యాడర్ ఎస్పీని రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. వీరిలో కొందరికి వెకన్సీ రిజర్వుడ్ నుంచి పోస్టింగ్ ఇచ్చింది.నిఘా విభాగం ఐజిగా పిహెచ్‌డి రామకృష్ణను ప్రొవిజెన్స్ అండ్ లాజిస్టిక్స్ విభాగం ఐజీగా ఎం.రవిప్రకాశ్‌ను నియమించింది.ఎస్ఐబి ఐజీగాఉన్న వినీత్ బ్రిజ్‌లాల్‌ను సిఐడికి పంపించింది. అనకాపల్లి ఎస్పీగా తుహిన్ సీన్హాకు పోస్టింగ్ ఇచ్చింది. ఆస్థానంలో కొనసాగుతున్న ఎం.దీపికను కాకినాడ బెటాలియన్ కమాండెంట్‌గా బదిలీ చేసింది. ఆమె భర్త విక్రాంత్ పాటిల్ కాకినాడ ఎస్పీ. వెయింటింగ్‌లో ఉన్న డి.మేరీప్రశాంతిని విశాఖపట్నం శాంతిభద్రతల విభాగం డిసిపిగా కీలక స్థానంలో నియమించారు. నిఘా విభాగం ఎస్పీ అట్టాడ బాబూజీని అక్కడి నుంచి బదిలీ చేశారు. ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. పోలీసు ప్రధాన కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్ని నెలలుగా వెయిటింగ్‌లో ఉన్న డీఐజీలు ఆర్.ఎన్ అమ్మిరెడ్డి, సీహెచ్. విజయరావు,, ఎస్పీలు సిద్దార్థ కౌశల్ డి.మేరీ ప్రశాంతి , జీఆర్ రాధిక కె.అరిఫ్ హాఫీజ్, కె.తిరుమలేశ్వర్ రెడ్డిలను వివిధ విభాగాల్లో ప్రభుత్వం పోస్టింగు లిచ్చింది. అమ్మిరెడ్డి, సీహెచ్.విజయరాజు, కె.తిరుమలేశ్వర్ కె.అరిఫ్ హాఫీజ్‌లు వైకాపా నాయకులతో అంటకాగుతూ ఆ పార్టీకి అనుకూలంగా పనిచేశారన్న ఫిర్యాదులున్నాయి. వీరిలో కొంతమందిని కోడ్ అమల్లో ఉండగా ఎన్నికల సంఘమే బదిలీ చేయగా మరికొందరిని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే బదిలీ చేసి వెయిటింగ్ పెట్టింది. వారికి ఇప్పుడు పోస్టింగులు లభించాయి.ప్రధానంగా మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి చంద్రబాబు ఇంటిపైకి జోగి రమేష్ దండెత్తిన ఘటనలు జరిగినప్పుడు గుంటూరు ఎస్పీగా ఉంటూ నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోని అరిఫ్ హాఫీజ్‌కు తాజాగా ఇంటిలెజిన్స్ సెక్యూరిటీ విభాగం ఎస్పీగా పోస్టింగు ఇచ్చారు. నెల్లూరు ఎస్పీగా పనిచేసిన సమయంలో అప్పటి ప్రతిపక్ష పార్టీ నాయకుడు, ప్రస్తుత మంత్రి, పి.నారాయణ లక్ష్యంగా అనేక సార్లు దాడులు చేయించి వేదించారనే ఫిర్యాదులున్న కె.ఫక్కీరప్పకు నిఘా విభాగంలో ఎస్పీగా కీలక పోస్టింగులో నియమించారు. విశాఖపట్నం సంయుక్త కమిషనర్ నుంచి ఆయన్ను ఈ పోస్టుకు బదిలీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న అధికారుల్లో 16 మందిని రోజూ ఉదయం 10 గంటలకు డిజిపి కార్యాలయానికి వచ్చి అక్కడ హాజరుపట్టిలో సంతకాలు చేయాలని, పనిగంటలు ముగిసే వరకూ కార్యాలయంలోనే ఉండాలని ఆదేశిస్తూ గత నెల 13న డీజీపీ ద్వారకా తిరుమలరావు ఆదేశాలు జారీ చేశారు.

# ఇజ్రాయెల్ యుద్ధవిరమణ చేయాలి: జో బైడెన్

**జెరూసలేం, సెప్టెంబరు 26:** లెబనాన్‌లో హెజ్బుల్లాపై ఇజ్రేలీలు జరిపిన వైమానిక దాడుల్లో వందలాదిమంది మృతి చెందిన తర్వాత యునైటెడ్ స్టేట్స్, యూరోపియన్ యూనియన్, అరబ్ స్టేట్స్‌తో సహా ఇతర అలీన దేశాలు లెబనాన్‌లో యుద్ధవిరమణకు పిలుపునిచ్చాయి. అమెరికా చొరబాటుకు తన ప్రభుత్వం స్పందించదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతాన్యహు అన్నారు. "ఇది అమెరికన్ - ఫ్రెంచ్ ప్రతిపాదన, ఇందుకు ప్రధాని స్పందించరని, పూర్తి బలగాలతో యుద్ధం కొనసాగించమని ఆర్మీని ఆదేశించారని" నెతాన్యహు కార్యాలయ అధికారులు ప్రకటించారు. లెబనాన్‌లో పరిస్థితి భయానకంగా తయారైందని, ఇజ్రాయిల్ ప్రజలు కానీ, లెబనాన్ ప్రజలు కానీ ఈ పరిస్థితికి సిద్ధంగా లేరని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఫ్రెంచ్ ప్రతినిధి ఇమ్మాన్యుయేల్ మేక్రన్ ఉమ్మడిగా ఈ ప్రకటన జారీ చేశారు. లెబనాన్ పరిసరాల్లో ఈవారం ఇజ్రేలీ వైమానిక దాడుల్లో వందలాది ప్రజలు చనిపోయారని, ఎన్నో జీవితాలు అస్తవ్యస్తమయ్యాయని, ఉగ్రవాద మూకలు ఏవీవీ టెలివిజన్ లక్ష్యంగా బాలిస్టిక్ క్షిపణులతో దాడులు చేశాయని పేర్కొన్నారు.

# ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘానికి ప్రభుత్వం నోటీసులు

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇచ్చింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సాధారణ పరిపాలన శాఖషోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఎపి సచివాలయం సంఘం గుర్తింపు ఎందుకు రద్దు చేయకూడదో తెలపాలని అందులోపేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగులుగా ఉంటూ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంపై వివరణ కోరింది. సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి అందుబాటులో లేకపోవడంతో అప్సా తరపున కార్యదర్శి కృష్ణ ఇతర ఆఫీసు బేరర్లు సమాధానమిచ్చారు. వ్యక్తిగత హోదాలోనే వెంకట్రామిరెడ్డి ఎన్నికలప్రచారంలో పాల్గొన్నట్లు ప్రభుత్వానికి వారు వివరణ ఇచ్చారు. సచివాలయానికి వెలుపవ కార్యకలాపాలపై ఎప్పుడూ సంప్రదదించలేదని సాధారణ పరిపాలన శాఖకు తెలిపారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 659751
2nd Prize Rs.7000/- 99037
3rd Prize Rs.3500/-
07112 08492 14891 25389 26111
41096 54517 55370 89650 91123
4th Prize Rs.200/-
0373 2141 2190 4045 4084
5444 6032 6080 6299 9559
5th Prize Rs.100/-
3243 4020 5211 5386 5804
5966 6410 7575 9271 9380
6th Prize Rs.50/-
0044 1481 3206 4961 6372 8083
0191 1567 3404 5125 6506 8407
0458 1756 3467 5238 6514 8770
0461 1840 3515 5274 6827 9154
0480 1865 3520 5300 6992 9163
0493 1955 3815 5339 7238 9220
0549 2108 3824 5407 7240 9255
0564 2200 3869 5519 7276 9256
0626 2210 3875 5603 7279 9259
0863 2343 3955 5646 7384 9456
0882 2480 4148 5677 7553 9471
1019 2727 4193 5964 7592 9500
1113 2780 4477 6050 7623 9512
1164 2892 4493 6102 7710 9537
1232 2983 4515 6145 7914 9647
1314 3038 4535 6180 7962
1413 3115 4719 6221 8079

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 489520
2nd Prize Rs.7000/- 77857
3rd Prize Rs.3500/-
03504 17399 21960 25082 29019
30026 41223 45871 63542 88146
4th Prize Rs.200/-
0302 0916 2628 4330 4737
4882 5042 5088 6855 7796
5th Prize Rs.100/-
0228 0965 1891 1915 1994
2789 3205 3260 7559 9947
6th Prize Rs.50/-
0020 2128 4058 5859 7718 8830
0092 2328 4144 5892 7921 8859
0164 2411 4176 6034 7947 8974
0216 2456 4628 6225 7967 9002
0565 2540 4783 6401 8035 9012
0584 2692 4861 6463 8103 9029
0614 2925 4908 6482 8113 9052
0615 2934 4972 6496 8355 9142
0749 3056 5019 6632 8371 9186
0946 3065 5034 6703 8456 9301
1083 3247 5056 6737 8464 9581
1254 3436 5143 6826 8501 9748
1561 3552 5205 6962 8636 9772
1684 3651 5427 7409 8695 9814
1698 3733 5472 7431 8777 9932
1878 3784 5581 7600 8803
2110 4025 5775 7706 8819

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 172891
2nd Prize Rs.7000/- 31528
3rd Prize Rs.3500/-
08080 11271 12557 19802 20040
50599 60677 68752 86639 98202
4th Prize Rs.200/-
0898 1964 2670 2716 2865
3048 3924 4991 6962 8570
5th Prize Rs.100/-
0707 1184 1338 1500 2678
4398 5364 8193 8249 8547
6th Prize Rs.50/-
0030 1565 3643 5567 7224 9233
0067 1915 3654 5799 7236 9251
0132 1993 3689 5897 7471 9285
0183 2165 3774 5930 7481 9312
0195 2264 4201 6094 7583 9408
0284 2443 4250 6132 7638 9480
0352 2502 4591 6355 7665 9570
0360 2602 4601 6455 7676 9582
0573 2651 4794 6491 7751 9651
0710 3067 4813 6510 7999 9684
0756 3135 4925 6592 8025 9693
0884 3186 5137 6670 8190 9750
0996 3214 5158 6673 8284 9861
0999 3218 5377 6724 8515 9901
1117 3274 5391 7011 8560 9930
1256 3497 5430 7052 8755
1378 3538 5510 7082 8807

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 279577
2nd Prize Rs.7000/- 06931
3rd Prize Rs.3500/-
12369 31423 37778 40661 45931
48760 55154 65913 75181 78553
4th Prize Rs.200/-
2240 4182 4343 4358 5238
5352 5668 7385 9317 9635
5th Prize Rs.100/-
1810 2032 2213 2264 3714
5540 6577 6749 6972 7200
6th Prize Rs.50/-
0021 2009 3343 4985 6346 8317
0059 2013 3345 5014 6406 8400
0268 2050 3398 5016 6518 8936
0347 2203 3424 5367 6949 9030
0544 2242 3570 5398 7080 9043
0617 2285 3661 5613 7182 9077
1091 2459 3681 5664 7312 9195
1345 2725 3703 5671 7373 9416
1464 2851 3822 5691 7381 9421
1529 2932 3851 5706 7561 9451
1532 2968 3956 5750 7981 9557
1624 3013 4177 5850 8032 9687
1632 3028 4572 5988 8041 9692
1633 3215 4695 6020 8082 9782
1639 3243 4781 6147 8115 9932
1718 3283 4835 6320 8136
1973 3305 4966 6342 8306

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 315406
2nd Prize Rs.7000/- 43493
3rd Prize Rs.3500/-
09436 09597 13280 16499 24934
25503 57110 70892 92126 96702
4th Prize Rs.200/-
0277 0552 0648 1858 2475
3547 3919 4010 7802 9863
5th Prize Rs.100/-
2637 3432 3934 5048 5450
6276 6481 7834 8530 8747
6th Prize Rs.50/-
0095 1908 3125 5206 6628 8595
0105 1969 3212 5254 6866 8619
0137 2147 3368 5297 6870 8717
0411 2320 3458 5381 7215 8725
0500 2399 3669 5447 7317 8772
0624 2454 3776 5475 7384 8958
0700 2458 3795 5542 7497 9066
0739 2474 3938 5559 7569 9346
0939 2565 4026 5676 7647 9488
0984 2585 4362 5839 7663 9635
1001 2589 4369 5875 7781 9668
1017 2714 4616 5938 7820 9696
1284 2863 5001 6035 7992 9795
1365 2939 5073 6112 8218 9838
1535 2972 5093 6156 8273 9906
1678 3037 5102 6339 8327
1737 3111 5156 6615 8392

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 787221
2nd Prize Rs.7000/- 72813
3rd Prize Rs.3500/-
08992 25986 26573 45635 50537
52549 60803 75731 80380 96405
4th Prize Rs.200/-
0433 2043 3576 6812 7933
8244 9135 9495 9720 9763
5th Prize Rs.100/-
1643 4813 6407 6628 6756
7216 7468 7700 8559 9105
6th Prize Rs.50/-
0024 2078 3758 5322 6967 8528
0188 2227 3828 5409 7152 8663
0210 2460 3878 5603 7249 8751
0251 2562 3969 5624 7361 8791
0423 2592 3985 5662 7464 8832
0467 2598 4445 5669 7531 8983
0850 2610 4552 5688 7583 9139
1223 2696 4570 5840 7726 9330
1227 2807 4674 5844 7763 9413
1291 2957 4730 6031 7866 9449
1520 2976 4793 6101 7924 9541
1550 3194 4888 6329 8068 9747
1715 3218 4957 6403 8086 9766
1761 3295 5025 6560 8119 9793
1799 3500 5145 6562 8155 9844
1821 3600 5165 6815 8279
1852 3624 5271 6961 8338

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 536121
2nd Prize Rs.7000/- 49542
3rd Prize Rs.3500/-
32636 35117 42344 49786 54822
60100 62938 74782 75779 82175
4th Prize Rs.200/-
0185 0203 1074 3614 4439
4666 5314 5364 5756 6677
5th Prize Rs.100/-
0066 2821 4515 5731 6229
7010 7615 7659 8918 8991
6th Prize Rs.50/-
0162 1939 3686 5161 7213 8387
0232 2030 3745 5168 7222 8458
0238 2057 3748 5181 7282 8829
0311 2139 3936 5283 7325 8908
0353 2141 4011 5411 7474 9013
0682 2204 4144 5516 7565 9032
1303 2400 4172 5803 7570 9207
1333 2651 4277 5975 7638 9269
1595 2661 4621 6105 7716 9403
1644 3111 4675 6244 7829 9454
1745 3224 4715 6270 7868 9601
1752 3242 4723 6383 7879 9743
1762 3259 4832 6467 8032 9753
1784 3393 4944 6528 8185 9797
1840 3457 4964 6708 8193 9815
1849 3502 4989 6904 8240
1936 3607 5082 7026 8299

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 212855
2nd Prize Rs.7000/- 26277
3rd Prize Rs.3500/-
20806 27492 28380 40164 40561
49340 56291 56763 63691 86408
4th Prize Rs.200/-
0100 2719 3877 5013 5595
5821 7863 9281 9596 9955
5th Prize Rs.100/-
0894 1160 1236 2270 2515
4378 4661 4855 5745 8573
6th Prize Rs.50/-
0176 2352 3478 5522 6797 8270
0498 2370 3716 5614 6833 8862
0550 2424 3735 5688 6882 9008
0576 2499 3752 5731 6938 9080
0868 2542 3790 5795 6961 9108
0946 2761 4018 5812 7009 9295
1068 2819 4030 5837 7324 9310
1117 2878 4183 5903 7363 9375
1308 3160 4195 5953 7451 9475
1347 3194 4223 6051 7564 9555
1379 3282 4355 6098 7616 9713
1435 3333 4368 6166 7720 9768
1656 3368 4621 6200 7910 9782
1730 3370 5181 6363 7936 9797
2055 3404 5329 6435 8026 9957
2107 3433 5401 6751 8082
2317 3464 5499 6786 8159

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 174288
2nd Prize Rs.7000/- 41666
3rd Prize Rs.3500/-
14464 15275 20029 20697 28738
36462 67119 70787 77023 79207
4th Prize Rs.200/-
0026 0324 1567 1759 2200
2895 4315 5205 6484 9805
5th Prize Rs.100/-
0667 1025 4703 5603 6365
7390 7539 7884 9156 9357
6th Prize Rs.50/-
0269 2105 3710 5372 6976 8596
0479 2264 3847 5472 7046 8672
0741 2316 4070 5481 7059 8708
0781 2655 4248 5539 7080 8762
0913 2656 4271 5568 7102 8895
0929 2672 4278 5636 7298 8970
0987 2846 4434 5675 7443 9025
1012 2879 4484 5923 7519 9174
1023 3027 4512 6010 7541 9394
1085 3044 4683 6231 7605 9464
1104 3107 4748 6245 8025 9733
1120 3119 4913 6360 8135 9749
1168 3218 4934 6719 8247 9774
1347 3344 5050 6732 8376 9845
1608 3380 5221 6845 8380 9986
1858 3524 5329 6863 8416
1948 3541 5350 6897 8542

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 964906
2nd Prize Rs.7000/- 21623
3rd Prize Rs.3500/-
01793 06767 33391 39830 43799
45449 49920 52726 57848 76488
4th Prize Rs.200/-
0793 1586 1770 2517 3344
4577 6020 6406 6461 6621
5th Prize Rs.100/-
1999 2086 2927 2944 3998
7298 7332 7469 8205 9023
6th Prize Rs.50/-
0000 2326 4031 5695 6924 8965
0005 2457 4093 5755 7202 8988
0008 2480 4122 5762 7263 9024
0133 2485 4277 5769 7402 9050
0315 2508 4508 5935 7487 9119
0327 2668 4525 5965 7501 9185
0672 2672 4676 5993 7585 9272
0895 2692 4815 6015 7603 9292
0924 3078 4909 6131 7672 9298
1217 3270 5088 6138 7794 9350
1320 3460 5101 6235 7905 9593
1645 3539 5314 6423 8052 9628
1920 3616 5401 6482 8151 9634
1974 3625 5419 6510 8266 9652
2082 3790 5513 6580 8601 9743
2262 3829 5668 6680 8784
2308 3995 5677 6882 8888

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 417737
2nd Prize Rs.7000/- 85170
3rd Prize Rs.3500/-
17147 28561 39389 41360 52205
63309 74319 74688 85874 96816
4th Prize Rs.200/-
0580 2001 2195 2329 3777
4908 6129 6337 9450 9549
5th Prize Rs.100/-
0121 0766 1136 4391 7215
7477 8823 9100 9707 9751
6th Prize Rs.50/-
0214 2343 3587 5312 7497 9131
0393 2514 3704 5625 7653 9232
0742 2539 3774 5691 7873 9263
0771 2714 3872 5753 8003 9304
0813 2749 3981 5865 8065 9597
0848 2969 4122 5917 8177 9628
0939 2980 4216 6061 8180 9711
1065 3009 4330 6070 8361 9779
1076 3041 4345 6140 8378 9793
1255 3044 4348 6462 8435 9797
1391 3071 4463 6486 8516 9815
1678 3162 4481 6838 8629 9827
1681 3214 4550 7093 8923 9870
1758 3220 4684 7156 8945 9898
2099 3276 4724 7292 8990 9978
2116 3341 4818 7387 9011
2120 3388 4882 7424 9109

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 638812
2nd Prize Rs.7000/- 51957
3rd Prize Rs.3500/-
16618 27515 38185 49292 49843
51324 62477 73379 84248 95558
4th Prize Rs.200/-
0503 0793 2157 3443 3560
5833 6860 7479 7497 7932
5th Prize Rs.100/-
0384 1094 3005 3572 6389
6480 6825 7776 8735 9859
6th Prize Rs.50/-
0160 1784 2974 4952 6476 7898
0274 1843 3077 5016 6597 8072
0377 1882 3166 5453 6631 8524
0675 1912 3210 5499 6874 8571
0679 2013 3342 5603 6882 8965
0697 2080 3615 5632 7019 8986
0764 2126 3800 5693 7027 9008
0864 2161 3867 5896 7057 9153
0909 2180 3870 5902 7175 9229
0996 2372 3896 5917 7269 9422
1070 2496 4205 5977 7345 9511
1252 2591 4267 5992 7377 9680
1264 2606 4344 6054 7420 9697
1268 2672 4476 6060 7538 9762
1326 2759 4528 6078 7600 9823
1407 2810 4584 6173 7652
1521 2895 4592 6319 7753

# విశ్వక్రీడా నగరంగాఅమరావతి

## విశాఖ, తిరుపతిలో స్పోర్ట్స్ హాబ్‌లు: సిఎం

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మానవ వనరుల సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు భారీ కల్పిస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.రాష్ట్రంలో వివిధ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే అంశాలు, క్రీడారంగంపై మౌలిక సదుపాయాల కల్పనతో క్రీడారంగానికి మళ్లీ ప్రోత్సహం అందిస్తామన్నారు. రానున్న అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న ఎన్నికల హామీని నెరవేర్చే విధంగా ప్రణాళికలతో పనిచేయాలని ఆయన సూచించారు. నైపుణ్య శిక్షణ శాఖ ఎంఎస్ఎంఇ డిపార్ట్‌మెంట్, ఇండస్ట్రీస్, సెర్ఫ్ శాఖ అధికారులతో సచివాలయంలో సీఎంసమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ నైపుణ్య శిక్షణ ద్వారా పరిశ్రమలకు అవసరమైనవిధంగా మానవ వనరులు సమకూర్చాలని సూచించారు. బహుళజాతి కంపెనీలతో ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు ప్రక్రియ చేపట్టాలని అన్నారు. విజయవాడలో వరదల్లో మునిగి సర్వం కోల్పోయిన బాధితులు తమకు ఉపాధి చూపించాలని కోరారని ఆ ప్రాంతంలో ఎటువంటి ఉపాధి కల్పన చేపట్టవచ్చనే అంశంపై పరిశీలన జరిపి కార్యాలచరణ అమలు చేయాలని సిఎం అన్నారు. క్రీడారంగంపై మాట్లాడుతూ క్రీడాకారులకు స్టేడియంలు, ఆట ప్రాంగణాలను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.అన్ని వర్గాల ప్రజలను క్రీడలు,వ్యాయామం వైపు మళ్ళించాలన్నారు. గ్రామాల్లో కబడ్డీ వంటి ఆటలకు క్రీడా మైదానాలు అందుబాటులోకి తీసుకుని వచ్చే విధంగా అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు.2017లో రూపొందించిన క్రీడా పాలసీ 2022తో ముగిసిందన్నారు.గత ప్రభుత్వం ఈ విషయంలో స్పందించలేదన్నారు.,నూతన క్రీడా పాలసీని రూపొందిస్తామన్నారు. తిరుపతి, అమరావతి, వైజాగ్‌లను క్రీడా హబ్‌లుగా మారుస్తామన్నారు. గత ప్రభుత్వం నిలిపివేసిన గాండీవ, పాంచజన్య,విజయ ప్రాజెక్ట్‌లను,డేబోర్డర్స్,స్పోర్ట్స్ నర్సరీస్ కార్యక్రమాలను తిరిగి పునరుద్ధరించాలన్నారు. 2019 క్రీడా అకాడమీలకు ఏర్పాటుకు స్థలాలు పొందిన వారితో సంప్రదింపులు జరపాలన్నారు.సమీక్షా కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఆయా శాఖల ఉన్నతాధికారులు, పలువురు పరిశ్రమ రంగ నిపుణులు పాల్గొన్నారు.

# 4న సిఎం చంద్రబాబు తిరుమల రాక

>> నెలకొన్న వివాదంలో వైఎస్సార్సీ చేసిన తప్పుడు పనులకు భక్తులు ఆందోళన చేస్తున్నారని ప్రాయశ్చిత్తదీక్ష ముగింపుకు తిరుమలకు వస్తున్నారు. అక్టోబర్ 1వతేదీ ఉదయం ఆయన తిరుమలేశుని దర్శనం చేసుకోనున్నారు. దీంతో పోలీసువర్గాలు భద్రతపరంగా మరింత అదనపు చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. కాగా అక్టోబర్ 4వతేదీనుండి 12వరకు జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు తొలిరోజు 4వతేదీ శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు,ఎమ్మెల్యేలు తిరుమలకు రానున్నారు. గత ఐదేళ్ల తరువాత చంద్రబాబునాయుడు రాష్ట్రసంక్షేమం, టిటిడి ప్రక్షాళన చేపట్టేదిశగా కార్యాచరణ అమలుచేస్తున్నారు. ఈ నేథ్యంలో ముగ్గురు ప్రముఖులు వారం రోజుల్లో తిరుమలకు వస్తుండటంతో పోలీసు యంత్రాంగంతోబాటు టిటిడి అధికారులు జిల్లా యంత్రాంగం హైరానాకు గురవుతున్నారు. ఒకసారి భద్రత అంటేనే హడలిపోయే పోలీసుఅధికారులు వారంలో ముగ్గురు మూడుసార్లు తిరుమలకు వస్తుండటంతో అధికారయంత్రాంగానికి తలనొప్పి వ్యవహారంగా మారింది.

# నాలుగు జిల్లాలకు పార్టీ అధ్యక్షులను ప్రకటించిన వైఎస్సార్సీ

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నాలుగు జిల్లాలకు పార్టీ అధ్యక్షులను ప్రకటించింది.ఆ మేరకు ఆ పార్టీ గురువారం ఒక సమాచార పత్రాన్ని విడుదల చేసింది.విశాఖ జిల్లా అధ్యక్షునిగా గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా మత్స్యరాస విశ్వేశ్వరరాజు,బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షునిగా మేరుగు నాగార్జున,బాపట్ల పార్లమెంటు పార్టీ పరిశీలకునిగా నందిగం సురేష్, పార్టీ పిఎసి మెంబర్‌గా ఆదిమూలపు సురేష్, విశాఖపట్టణం పశ్చిమ అసెంబ్లీ పార్టీ కోఆర్డినేటర్‌గా మళ్ళా విజయప్రసాద్, పార్టీ పిఎసి మెంబరుగా రాష్ట్ర ఎస్టీ విభాగం అధ్యక్షురాలిగా కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి నియమితులయ్యారు. గుంటూరు జిల్లా వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా అంబటి రాంబాబు, కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా పేర్ని వెంకట్రామయ్య(నాని),ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షునిగా దేవినేని అవినాష్ నియమితులయ్యారు.గుంటూరు,నరసరావుపేట పార్లమెంటు పరిశీలకులుగా మోదుగుల వేణుగోపాల్ రెడ్డిని నియమించారు.పిఎసి సభ్యుడిగా వెల్లంపల్లి శ్రీనివాస్‌ను,మంగళగిరి అసెంబ్లీ సమన్వయ కర్తగా దొంతిరెడ్డి శంకర్‌రెడ్డి (వేమారెడ్డి)ని నియమించారు.ఇక ఆయా జిల్లాల వైకాంగ్రెస్ నేతలతో మాజీ సీఎం జగన్మోహనరెడ్డి గురువారం వరుస సమావేశాలు నిర్వహించారు.

# బాలినేని, సామినేని, కిలారి

>> దశాబ్దాలకుపైగా రాజకీయాల్లో ఉన్నానన్నారు.రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరన్నారు.బాలినేని మాట్లాడుతూ తమ పార్టీనేత ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు.జనసేనానితో కలిసి కూటమి పక్షానికి అండగా ఉంటానని కిలారి రోశయ్య అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-09-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
దశమి మ.1.21,
పుష్యమి రా.1.20
వర్జ్యం : ఉ.8.09-9.52
దు.ఉ.8.30-9.18
(2) మ.12.31-1.19
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఏ పని తలపెట్టినా ఆటంకాలు ఎదురై చికాకు కలిగిస్తాయి. రుణ వత్తిడులు కొంతవరకు తీరుతాయి.

**వృషభం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. దీర్ఘ కాలిక సమస్యల నుండి బయట పడతారు.

**మిథునం:** కాంట్రాక్టులు శ్రమానంతరం దక్కుతాయి, వృత్తి-వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** మిత్రులతో అకారణంగా విభేదాలు ఏర్పడవచ్చు. వాహనాలు, స్థలాలు కొనుగోలు యత్నాలలో తొందరపాటు వద్దు.

**సింహం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కన్య :** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. దీర్ఘ కాలిక సమస్యలనుండి కొంతవరకు బయటపడతారు.

**తుల :** సన్నిహితుల నుండి వచ్చిన సమాచారం వల్ల ఆనందం కలుగు తుంది. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధికమిస్తారు.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలను చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**ధనుస్సు:** వాహనాలు, స్థలాల కొనుగోలు యత్నాలు నిదానంగా సాగుతాయి.

**మకరం:** బంధువులను కలుసుకొని ఉల్లాసంగా గడుపుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. రుణ బాధలు కొంతవరకు తీరుతాయి.

**మీనం :** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. అంతర్గత శత్రువులు అధికమవుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

27-9Pg3exHMNWJQERLP.qxd:27-9Pg3exHMNWJQERLP.qxd 1/1/02 7:04 AM Page 1



# ముఖ్యమంత్రి సహాయనిధికి భారీగా విరాళాలు

## దాతలను అభినందించిన సిఎం చంద్రబాబు



సీఎం చంద్రబాబుకు విరాళాలు అందిస్తున్న దాతలు

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** వదర బాధితు లకు సాయం అందించేందుకు దాతలు స్పందిస్తున్నారు. సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి పలువురు దాతలు తమ విరాళాలకు సంబంధించి చెక్కులు అందించారు. విరాళాలు ఇచ్చిన వారు ఎంవీసతీష్, ఎల్ అండ టీ బోర్డ్ డైరెక్టర్ రూ.3 కోట్ల 50 లక్షలు, పీ ఆర్ .వెంకటరామరాజు, రామ్ కో సిమెంట్స్ రూ.2 కోట్లు, చిట్టూరి రవీంద్ర ఏపీ కో ఆపరేటివ్ బ్యాంక్స్ ఫెడరేషన్ రూ.1 కోటి. జైది అప్జల్ ఖాదర్, ఎండీ ఖాదర్ ఎక్స్ పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1 కోటి, కే.ఎమ్.వీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ చైర్మన్ కే.ఎమ్ వీ ప్రసాదరావు, డైరెక్టర్ కె.పుధ్వీరామ్ రూ. 1 కోటి, కెఎన్ఆర్ కన్ స్ట్రక్షన్ రూ.1 కోటి, పళని అప్పన్ రూ.1 కోటి సీబీఆర్ ప్రసాద్ రూ.54 లక్షలు, పి.శ్యామ్ సుందర్. ది ఇండియన్ టొబాకో అసెసియేషన్ రూ.50 లక్షలు, అడ్వకేట్ సిద్దార్థ లూథ్రా రూ.40 లక్షలు, ఘట్టమనేని ఆదిశేషగిరిరావు ఫిల్మ్ నగర్ క్లబ్ రూ.25 లక్షలు, బొందాడ గ్రూప్స్ చైర్మన్ బొందాడ రాఘవేంద్రరావు రూ.25 లక్షలు, బోడె ప్రసాద్ పెనమలూరు నియోజకవర్గ నేతలు రూ.22 లక్షలు, పి.వ్యామ్ సుందర్ రూ.10 లక్షలు, విజయ్ కె.కొసరాజు, రూ. 9 లక్షలు సత్య ఏజన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.10 లక్షలు అసోసియేషన్ ఆప్ రిటెర్ పోలీస్ ఆఫీసర్స్ రూ.8 లక్షలు 11 వేలు సీతాపురం రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.3 లక్షలు పివీ సుబ్బారావు రూ.2 లక్షలు, మారేళ్ల రామకృష్ణ రూ.2 లక్షలు, కొడాలి సుధారాణి రూ.2 లక్షలు, బి.అంజిబాబు రూ. 2 లక్షలు, వెంకటాపురం పాంచాలి గ్రామ పాఠశాల 7వ తరగతి పిల్లలు 7 వేలు పాకెట్ మనీని అందించారు.

# పాఠకులకు సత్యనిష్ఠతో సమాచారం అందించాలి

32వ ఇండియన్ ప్రింటర్స్ సదస్సులో ఫంకి మీడియా గ్రూప్ చీఫ్ గుండుల ఉల్లా

ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రింట్ మీడియా మరింత బాధ్యతగా వ్యవహరించాలి: వక్తలు

పాల్గొన్న 280 మంది మీడియా అధిపతులు

వినూత్న విధానాలతో ప్రింట్ మీడియా కృషి చేయాలని సూచన




హైదరాబాద్‌లో జరిగిన భారతీయ ప్రింటర్స్ సమ్మిట్‌లో సీనియర్ ఎడిటర్ ప్రద్యుమన్ మహేశ్వరి, సౌభాగ్యలక్ష్మి, భారతి చెరుకూరి, జాన్హవీ పవార్, ఎజిఎ పబ్లికేషన్స్, 'వార్త' ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ గౌరవ్‌సంఘీ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** కృత్రిమ మేథో ప్రపంచంలో ప్రింట్‌మీడియా మరింత చురుకుగా వ్యవహరించి పాఠకునికి సత్యనిష్ఠతో కూడిన బాధ్యత కలిగిన సోర్స్ నుంచి సమాచారం అందిస్తేనే భవిష్యత్‌లో పోటీని తట్టుకొని మనగలగుతుందని ఫంకీ మీడియా గ్రూప్పె(జర్మనీ) ప్రొక్యూర్‌మెంట్ సస్టైనబులిటి చీఫ్ గుండుల ఉల్లా అన్నారు. గురువారం హైదరాబాద్ ఇంటర్‌నేషనల్ కన్వెషన్ సెంటర్‌లో 32వ ఇండియన్ ప్రింటర్స్ సమితి రెండురోజుల సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సుమారు 50 ప్రింట్‌మీడియా సంస్థలకు చెందిన 280 మీడియా అదిపతులు ఈసదస్సులో పాల్గొన్నారు. ఏజిఏ పబ్లికేషన్ ఇడి గౌరవ్‌సంఘీ, దిప్రింటర్ మైసూర్ లిమిటెడ్ డైరెక్టర్ సౌభాగ్యలక్ష్మీ తిలక్, ఈ టివి భారత్ చెరుకూరి బృహతి, సకల మీడియా డైరెక్టర్ జాహ్నవి పవార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుండాల ఉల్లా మాట్లాడుతూ ప్రింట్‌మీడియా భవిష్యత్‌లో మనగలడానికి కాలానుగుణంగా కొత్త విధానాలు ఆచరించాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. ప్రిటింగ్ ఇండస్ట్రీని సమగ్రంగా ఏకీకృతం చేయడం ద్వారా భవిష్యత్‌లో మరింత ప్రాముఖ్యత పొందేందుకు వీలుగా వ్యూహరచన చేసుకోవాని సలహా ఇచ్చారు. కృత్రిమ మేథోప్రపంచంలో భారతీయ మీడియా సమూహాలు నిర్వహించాల్సిన బాధ్యతా యుత పాత్రను ఆమె వివరించారు. ప్రింట్ మీడియా నూతన విధానాలు తాజా వైఖరుల్లో బలమైన సామాజిక ఉనికి కలిగి ఉండేందుకు వ్యూహాలు ఎప్పటికప్పుడు చేసుకోవాలని సూచించారు. సదస్సులో మరోవైపు ప్రిటింగ్, అడ్వర్‌టైజ్‌మెంట్‌పై రెండు ప్రధాన చర్చలు జరిగాయి. వరల్డ్ ప్రింటర్స్ ఫోరం చైర్మన్, బెన్నట్ కాలమ్ లిమిటెడ్ సంస్థనుంచి స్నేహసిస్ సి రాయ్ మాట్లాడుతూ వార్తపత్రికలపై వాతావర్ణ ప్రభావం కర్బన ఉద్గారాల నియంత్రణ అంశాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ఒమినికామ్ మీడియా గ్రూప్ ఇండియా మీడియా చీఫ్ ఆఫీసర్ రబీ అయ్యర్ డిజిటల్ వరల్డ్‌లో అడ్వర్టైజ్‌మెంట్‌లో కొత్త విధానాలు ఆచరణలోకి తీసుకొని రావాలని సూచించారు. ది వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ న్యూస్ పబ్లిషర్ డబ్ల్యు ఎ ఎన్ ఐ ఎఫ్ ఆర్ ఏ దక్షిణ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ ముగ్దం మహ్మద్ మాట్లాడుతూ సాంప్రదాయంగా వార్తపత్రికలకు వచ్చే 70శాతం ఆదాయంను నిలిపి ఉంచుకోవడానికి పాఠకులను డిజిటల్ ప్రింట్‌మీడియాలో చందాదారులుగా చేర్పించుకోవడంలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రపంచ న్యూస్‌పబ్లిషర్స్ అసోసియేషన్‌లో 120 దేశాలు సభ్యత్వ భాగస్వామ్యం కలిగి ఉన్నాయి. మొత్తం 18వేల పబ్లిషర్లు అందులో సభ్యత్వం కలిగి ఉన్నారు. దేశంలోని 3000 న్యూస్‌పేపర్లు 60న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్లు సభ్యత్వం కలిగి ఉన్నాయి. స్వతంత్ర ప్రసార మాధ్యమాల నిర్వహణ జర్నలిస్టులు, మీడియా పబ్లిషర్ స్వేచ్ఛకోసం వాక్‌స్వాతంత్ర్యం కోసం ఇది పనిచేస్తుందని ముగ్దంమహ్మద్ తెలిపారు. ఈ సదస్సులోనే అడ్వర్టయిజంగ్ సదస్సులో వాన్ ఇఫ్రా ఇంటర్నేషనల్ కలర్ క్వాలిటీ క్లబ్ 39 మంది కొత్తసభ్యులు వచ్చిచేరినట్లుప్రకటించింది. ప్రింటింగడ్ నాణ్యత పెంపొందించేవిధంగా ఈ విభాగం కృషిచేస్తుందని, ఇప్పటివరకూ ప్రచురణల్లో సాధించిన నాణ్యతను ఈ విభాగం పర్యవేక్షిస్తుందని వక్తలు తెలిపారు. ఒమ్నికామ్ మీడియాగ్రూప్ చీఫ్ మీడియా అధికారి రేబి అయ్యర్ మాట్లాడుతూ సదస్సులో చర్చకు వచ్చిన అంశాలు మీడియారంగ భవిష్యత్తు సుస్థిరతకు ఉపకరిస్తాయని పేర్కొన్నారు.

# మాజీ మంత్రి పేర్ని నాని ఇంటివద్ద ఉద్రిక్తత

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నానినివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. బుధవారం డిప్యూటీ సెఈం పవన్ కల్యాణ్ పై పేర్ని నాని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇందుక నిరసనగా గురువారం మచిలీపట్నంలోని ఆయన నివాసం వద్ద జనసేన నేతలు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. పవన్ కల్యాణ్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో వైకాపా కార్యకర్తలు అక్కడికిచేరుకున్నారు. ఇరువర్గాల ఆందోళనతో పోలీసులు భారీగా మోరించారు. జనసేన కార్యకర్తలను పోలీసులను అరెస్ట్ చేశారు. పేర్ని కిట్టు , వైకాపా కార్యకర్తలను వెనక్కి పంపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉడత ఊపులకు భయపడేది లేదని మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని హెచ్చరించారు. పవన్‌కు ఒక సిద్ధాంతం లేదని, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. పోలీసులు ఇలాగే ఊరుకుంటే బందరులో హింసా రాజకీయాలు మొదలవుతాయని హెచ్చరించారు.

# వన్యప్రాణులను సంరక్షిస్తూనే అభివృద్ధి ప్రాజెక్టులకు సహకరించాలి: ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** అడవులతో వన్య ప్రాణులను సంరక్షించుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఏ అభివృద్ధి ప్రాజెక్టను ఏర్పాటు చేసిన అరణ్యజీవులకు ఇబ్బంది రాకూడదన్నారు., రాష్ట్ర వన్యప్రాణి బోర్డు స్టాండింగ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ . రాష్ట్రంలో ఉన్న వన్యప్రాణి కారిడార్లు, అభయారణ్యాల్లోని వన్య ప్రాణుల జీవనానికి ఎలాంటి అవరోధాలు లేకుండా చర్యలు చేపట్టాలని వాటి సంరక్షణకు తగిన వాతావరణం కల్పించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అదేవిధంగా ఆ రికార్డును పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి ప్రాజెక్టులు ముందుకు వెళ్లేందుకు సహకరించాలన్నారు. బుధవారం రాత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వన్యప్రాణి బోర్డు స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వన్యప్రాణి సంరక్షనతోపాటు భారత మాట పరియోజన ద్వారా చేపట్టే నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం, షార్ సమీ పంలో తీరప్రాంత రక్షణ, జెట్టీ నిర్మాణం, కడప -రేణిగుంట మధ్య రైల్లే లైన్ లో రోడ్ల నిర్మాణాలకు శాఖాపరంగా ఇచ్చే అనుమతులపై చర్చించారు. వీటికి సంబంధదించి అనుమతులు ఇచ్చే సందర్భంలో అవసరమైన ఉపశమన ప్రణాళికలు కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఇతర రాష్ట్రాల్లోని టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ల్లో చేపట్టిన ప్రాజెక్టులకు ఎలాంటి విధానాలు అనుసరించారో అధికారులు వివరించారు. నేషనల్ టైగర్ కంజరేషన్ అథారటీ, జులాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలు ఈ ప్రాంతాల్లో అధ్యయనం చేసితగిన ఉపశమన ప్రణాళికలు సూచించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో అటవీశాఖ ప్రత్యేక కార్యదర్శి అనంతరాము, పీసీసీఎఫ్ ఎ.కె.నాయకులు స్టాడింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న పవన్ కల్యాణ్

# పాఠశాలల వాస్తవ పరిస్థితి తెలియాలి

## రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** పాఠశాలల వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గురువారం ఎచ్చెర్ల (సొరంగ) వీధిలోని మున్సిపల్ పాఠశాలను స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్‌తో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ విధంగానే ఆకస్మికంగా తనిఖీలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించి ఉపాధ్యాయులతో వాస్తవ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని, ఒక పద్ధతి ప్రకారం వ్యవస్థలను ముందుకు తీసుకు పోవాలని తనను విద్యాశాఖ మంత్రిగా ఏర్పాటు చేసిననాడే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో గత ఐదు సంవత్సరాల్లో దాదాపు 9 లక్షల మంది విద్యార్థులు మృతి చెందినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు పంపించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని చెప్పినట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలపై అధికారులతో విద్యా వ్యవస్థపై సమీక్షలు చేస్తూ మరోవైపు విద్యా వ్యవస్థకు సబంధించి సమాచారాన్ని సేకరించి, ఏ పాఠశాల ఎలా ఉంది, పిల్లల మార్కులు, హాజరు ఎలా ఉన్నాయి, పాఠశాలలో కంప్యూటర్ లేడ్ ఉందా లేదా, మౌలిక సదుపాయాలకు సంబంధించి సమాచారాన్ని తీసుకున్నట్లు చెప్పారు. ప్రక్క జిల్లాలకు వచ్చినప్పుడు ఏ ఒక్కరికి తెలియకుండా తాను అనుకున్న పాఠశాలకు మాత్రమే వెళ్లి ఆకస్మిక తనిఖీ చేపట్టడం జరుగుతుందన్నారు. గురువారం నాడు కూడా శ్రీకాకుళం నియోజకవర్గంలోకి వచ్చిన తర్వాత మాత్రమే స్థానిక శాసనసభ్యులకు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు. వాస్తవాలు తెలుసుకోవడానికి ఆకస్మికంగా పాఠశాలలు తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. పాలసీలు రూపొందిస్తున్నందు వల్ల పాఠశాలల్లో పాలసీలు అమలు జరుగుతుందా లేదా అని పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఉపాధ్యాయులు ఆలోచనలు, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను ఏ విధంగా అందించాలి అనే అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించడం జరిగిందన్నారు. మున్ముందు ఇలాంటి ఆకస్మిక తనిఖీలు ఉంటాయని స్పష్టం చేశారు.



# కొలిక్కివచ్చిన రైల్వే డీజిల్ షెడ్ కార్మిక సమస్యలు..

## మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయ్‌కుమార్



రైల్వే డిజిల్ షెడ్‌ను సందర్శించిన కార్మిక సమస్యలు తెలుసుకుంటున్న మజ్దూర్ యూనియన్ డిఎస్.విజయ్‌కుమార్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** రైలింజన్ల మరమ్మత్తులు చేసేందుకు సంబంధజంచిన యాంత్రిక, సాంకేతిక పరికరాలు లేక గత కొన్నేళ్లుగా గుంతకల్లు రైల్వే డీజిల్ షెడ్ కార్మికులు పడుతున్న ఇబ్బందులకు ఇక తెరపడనుంది. స్థానిక రైల్వే డీజిల్ షెడ్ కార్మికులు షెడ్‌లోకి వచ్చే రైలింజన్‌లను మరమ్మత్తులు చేసేందుకు సరైన యాంత్రిక సాంకేతిక పరికరాలు వస్తుసామాగ్రి టూల్స్ మెటీరియల్స్ తగినంతగా లేకపోవడం వల్ల పడుతున్న ఇబ్బందుల విషయమై వార్త పత్రిక ఈ నెల 19న గురువారం నల్ల బ్యాడీ జలతో విధులు నిర్వర్తిస్తున్న రైల్వే డీజిల్ షెడ్ కార్మికులు.. వీర్షిక వార్తాంశాన్ని ప్రచురించిన విషం తెలిసిందే. దీంతో కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖకు చెందిన లేబర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి (ఎల్ఇఓ) డీజిల్ షెడ్‌ను సందర్శించి కార్మికుల సమస్యలపై వార్త ప్రచురితమైన వార్తా విశేషంపై విచారణ చేపట్టారు. సీనియర్ డిఎంఇతో చర్చించి వెళ్లగా, తాజాగా రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి యస్.విజయ్‌కుమార్, కోశాధికారి శ్రీనివాసశర్మలు, డీజిల్ షెడ్‌లో ప్రతివిభాగాన్ని సందర్శించి కార్మికులు, మహిళా సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఇబ్బందులను ప్రత్యేకంగా చూసి నేరుగా కార్మికులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీజిల్ షెడ్ బ్రాంచి చైర్మన్ వై.సుధాకర్, శివ, రమణారెడ్డి, యల్లప్ప తదితరులతో కలిసి సీనియర్ డిఎంఇ మంగాచార్యులతో అన్ని అంశాలపై చర్చించారు. వీలైనంత త్వరగా పరిస్థితిని సాధారణ స్థితికి తెచ్చేందుకు యాజమాన్యం స్పందించిందన్నారు.

# మీరు మారరా.. పేదలపై దయలేదా?

## - ఆస్పత్రి వైద్యులపై బొజ్జలరిషితారెడ్డి రుస..రుస

**తొట్టంబేడు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె ఆస్పత్రిలో పేదలకు అందు తున్న వైద్యసదు పాయాల్లో నిర్లక్ష్యంపై అవాక్కయ్యారు. ఓదశలో రిషితారెడ్డి డయాలసిస్ కేంద్రం, ఆస్పత్రిల్లోని వార్డుల్లో పరిస్థితిని చూసి డాక్టర్లతో మీరు మారరా..పేదలంటే దయలేదా.. ఇంత నిర్లక్ష్యమా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ నిలదీశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టిన వందరోజుల్లో పదిసార్లు ఎంఎల్ఏ సతీమణి రిషితారెడ్డి ఆయన మాతృమూర్తి బొజ్జలబృందమ్మ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీచేసి డాక్టర్ల తీరు మార్చుకోమంటూ సూచించారు. ఆస్పత్రిలోని సమస్యలకు సంబందించి నివేదికలు తయారు చేసుకుని అభివృద్ధికి నిధులు ఇవ్వాలంటూ ప్రభుత్వాన్ని కోరారు. ఆస్పత్రి పరిపాలనపై వైద్యుల నిర్లక్ష్యంపై రిషితారెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రి అభివృద్ధి జరగడం నీకు ఇష్టం లేదా అంటూ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మిని ఎంఎల్ఏ బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జలరిషితారెడ్డి నిలదీశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దివంగత నేత, నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత స్వర్గీయ బొజ్జలగోపాకృష్ణారెడ్డి హాయంలో నిర్మించిన శ్రీకాళహస్తిలోని వంద పడకల ఏరియా ఆస్పత్రి నేడు 150పడకలు ఆస్పత్రిగా మారింది. మంగళవారం ఎంఎల్ఏ సతీమణి బొజ్జలరిషితారెడ్డి ఏరియా ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీచేశారు. ముందుగా ఆమె డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడ వైద్యసేవలు ఎలా ఉన్నాయంటూ అక్కడ ఉన్న రోగులను ప్రశ్నించగా వారు కొందరు మౌనం వహించగా సిబ్బంది తీరు బాగోలేదని చెప్పినట్లు సమాచారం. ఎంతో మహోన్నత ఆశయంలో బొజ్జలబృందమ్మ రోగులకు డయాలసిస్ కేంద్రాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేయించగా గత వైకాపా ప్రభుత్వ హాయాంలో నిర్వహణ అద్వాన్నంగా మారింది. దీన్ని తిరిగి పూర్వవైభవం తీసుకువస్తామని బొజ్జలరిషితారెడ్డి తెలిపారు.



ఆస్పత్రిలో చిలుముపట్టిన వీల్‌చైర్‌లును పరిశీలిస్తున్న రిషితారెడ్డి

# పోలవరంలో అక్టోబరు 20న కీలక వర్కుషాపు

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** విదేశీ నిపుణుల బృందం ప్రతిపాదించిన కీలక సాంకేతిక వర్కుషాపును అక్టోబరు 20 న నిర్వహించాలని పోలవరం అధికారులు నిర్ణయించారు. కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్టుఅథారిటీ, విదేశీ నిపుణుల బృందానికి ఈ విషయాన్ని తెలిపారు. వర్కుషాపును ఎన్నిరోజులు నిర్వహించేది ఎజెండాలోని అంశాలపై ఆధారపడి ఉంది. పోలవరం ప్రాజెక్టు డిజైనర్ ఆఫ్రి ఆకృతుల సంస్థప్రాజెక్టులో పని చేసే ఇంజీనీర్ల బృందం విదేశీ నిపుణుల బృందం పోలవరం అథారిటీ సభ్యులు, కేంద్ర జలసంఘం సభ్యులు, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొంటారు. పోలవరం ప్రాజెక్టులో సాంకేతిక ఇబ్బందులన్నింటికి ఒక దారికి తీసుకుని వస్తున్నారు. అమెరికా, కెనడాలకు చెందిన ఇంజీనీరింగ్ నిపుణులు జులై మొదటి వారంలో ప్రాజెక్టును సందర్శించారు. కాఫర్‌డ్యాంల సీపూజీ, డయాఫ్రం వాల్ ధ్వంసం, ప్రధాన డ్యాం ప్రాంతంలో అగాధాలు తదితరాల్ని పరిశీలించారు ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలను కొనసాగిస్తూ కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని ఆ బృందం సిఫారసు చేసింది. ఎగువ, దిగువ కాఫర్ డ్యాంల సీపేజీ నీటిని ఎత్తిపోస్తూ, వాటికి కొన్ని రక్షణ పనులు చేపట్టాలని ఫిల్టర్లను అమర్చాలని ప్రతిపాదించింది. ఆయా నిర్మాణాల డిజైన్లను , పనుల షెడ్యూలను కొలిక్కి తెచ్చేందుకు వర్కుషాపు వేదిక కానుంది. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని నవంబరులో ప్రారంభించాలని భావిస్తున్నారు. 2025 జూన్ నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన . ఈ వ్యవదిలో డయాఫ్రం వాల్ పూర్తికి మూడు సెట్ల యంత్ర సామగ్రి అవసరమని అధికారుల అంచనా మేఘా సంస్థ బావర్‌కంపెనీ సాయంతో ఈ పనులు చేపట్టబోతోంది. పోలవరంలో గతంలో డయాఫ్రం వాల్ నిర్మించిన అనుభవం బావర్ కంపెనీకి ఉంది. డయాఫ్రం వాల్‌ను రెండు సీజన్లలో నిర్మించాల్సి వచ్చినా అందుకు తగ్గట్టుగా డిజైన్లను రూపొందించవచ్చని విదేశీ నిపుణుల బృందం స్పష్టం చేసింది.

# ప్రతి జిల్లాకో సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్..

## హోం మంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** మానవ అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా కఠిన చట్టాలు తీసుకుని వస్తామని ఏపీ హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు. విజయవాడ నోవటెల్ హోటల్ వేదికగా మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు అరికట్టేందుకు మేధావులతో జరిగిన జాతీయ సదస్సులో వంగలపూడి అనిత ముఖ్య అతిధిగా పాల్గొనడమే కాకుండా కీలకోపన్యాసం చేస్తూ ఈ సదస్సులో న్యాయవాదులు, సామాజికవేత్తల విలువైన సలహాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు., చిన్నారుల మహిళల రక్షణే మొదటి ప్రాధాన్యత, టెక్నాలజీ శిక్షణ కలిగిన వారిని నియమించి హ్యూమన్ ట్రాఫికింగ్‌పై ఉక్కుపాదం, ఆకర్షించే సందేశాలతో వలేసి అమాయకుల డబ్బు కాజేస్తున్నారు. కాదంబరి జెత్వాని కేసులో వేగంగా దర్యాప్తు జరుగుతోంది. ముంబయి నటి కేసులో ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్‌లను సస్పెండ్ చేశాం. కేసులో కొంతమంది పోలీసులను విచారిస్తున్నాం. విచారణ తర్వాత కొంతమంది పోలీసులపై చర్యలు ఉంటాయి. కేసును సీఎం చంద్రబాబు చాలా సీరియస్‌గా తీసుకున్నారు.

కుక్కల విద్యాసాగర్‌ను అరెస్ట్ చేశాం. మహిళల ఫోటోలను మార్ఫింగ్ చేసి డబ్బులు వసూలు చేసే మాఫియాల పని పడతాం. ప్రజల మహిళల అవగాహన కోసం ప్రభుత్వం సదస్సులు .

సైబర్ హ్యూమస్ ట్రాఫికింగ్‌పై చర్చ జరగాలి. సైబర్ హ్యూమస్ ట్రాఫికింగ్‌ను అరికట్టేందుకు ఎన్జీవోలు , సామాజిక సంస్థలు ఏకమవ్వాలి.




జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రులు అనిత,గుమ్మడి సంధ్యారాణి

# కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుపై

## సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ సమీక్ష

**సచివాలయం,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అమలవుతున్న వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలపై గురువారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖాధికారులతో సమీక్షించారు. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, హోమ్, నైపుణ్యాభివృద్ధి, సాంఘీక,బిసి,గిరిజన మహిళా శిశు సంక్షేమం విభిన్న ప్రతిభావంతుల శాఖలతో పాటు, గృహనిర్మాణ,వ్యవసాయ,వైద్య ఆరోగ్య,మత్స్య శాఖలకు సంబంధించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలువుతున్న వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరును,ఆయా పథకాల ప్రగతిని సిఎస్ సమీక్షించారు. తొలుత పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలపై సీఎస్ సమీక్షించగా ఆశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ కుమార్ మాట్లాడుతూ పిఆర్ అండ్ ఆర్డి శాఖలో మొత్తం 22కేంద్ర ప్రాయోజిత పథకాలను అమలుచేయడం జరుగుతోందని వివరించారు.



# వంగవీటి రాధాకు అస్వస్థత, ఆసుపత్రికి తరలింపు

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా నేత వంగవీటి రాధా అస్వస్థతకు గురయ్యారు. ఛాతిలో నొప్పిగా ఉండటంతో ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. ఉదయం ఛాతీలో తీవ్రంగా నొప్పి రావడంతో రాధ ఎంతో ఇబ్బంది పడ్డారు. అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయన ఆస్పత్రికి తీసుకుని వెళ్ళారు. వైద్యులు ఆయనను అత్యవసర చికిత్స విభాగంలో ఉంచి వైద్యం అక్కడ వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రమాదమేమీ లేదని తెలిపారు. రాధా అస్వస్థతకు గురైనట్లు తెలియడంతో టీడీపీ,జనసేన, రాధారంగా మిత్ర మండలి కార్యకర్తలు ఆస్పత్రి దగ్గరకు చేరుకున్నారు.

ఆయన త్వరగా కొలుకోవాలని అభిమానులు ఆలయాల్లో ప్రార్ధనలు చేస్తున్నారు.

వార్త

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.

-సెయింట్ థెరిస్సా

# మాటలతో ధరలు తగ్గవు

ఏవరి గోల వారికి ఆనందం అంటారు. రాబోయే ఎన్నికలగూర్చి రాజకీయపార్టీలు వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో మునిగి తేలుతుంటే పెరిగినధరలతో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. ధరల నియంత్రణకు కొత్త చట్టాలు చేయమని అడగడం లేదు. ఉన్న చట్టాలను అమలు చేసేసత్తా పాలకులకు లేకపోవడం, అమలు చేయాల్సిన చిత్తశుద్ధిఅధికారగణానికి లోపించడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడానికి వెనుకాడమని పాలకులు పదేపదే చెప్తుంటారు. ఇప్పుడేకాదు ఏనాటినుంచో అటు కేంద్రంలో కానీ,ఇటు రాష్ట్రాల్లో కానీ ఏపార్టీ అధికారంలో ఉన్నా అక్రమనిల్వలు చేసే వారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని, ధరలను నియంత్రిస్తామని చెప్పడం రివాజుగా మారిపోయింది.కానీ రానురాను నల్లబజారు వ్యాపారులకు ఇష్టానుసారంగా ధరలు పెంచుతున్నా మరికొందరు దళారులకు భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. గతంలో ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గజగజలాడిన సందర్భాలు కోకొల్లలు. కానీ ఇప్పుడు నల్లబజారు వ్యాపారుల అక్రమాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడానికి కూడా అధికారులు సాహసం చేయలేకపోతున్నారు. అందుకే పాలకుల అరుపులు, హెచ్చరికలే తప్పచర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు ఈ అక్రమ వ్యాపారంలో మమేకం కావడమే. కొన్నిప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.ఇదేమీ కొత్తకాకపోయినా ఇప్పటికిప్పుడు పుట్టకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. వాస్తవంగా చూస్తే రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. మరొకమాటలో చెప్పాలంటే దుర్భిణి పెట్టి వెతికినా అలాంటి వారు దొరక్కపోవచ్చునేమో. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారిపోతున్నది. ఫలితంగా ఈ ప్రభావం సమాజంపై పడుతున్నది. ఇక ద్రవ్యోల్బణంతో పాటు మార్కెట్ మాయాజాలం, జిఎస్టీ విధానం అన్ని కలిపి నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాపంపిణీ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తే, చేయించగలిగితే కొంతవరకైనా వినియోగదారులకు కష్టాలు తగ్గే అవకాశం ఉండేది. కానీ ఆ వ్యవస్థ విఫలమంకావడంతోనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. తాజాగాబియ్యం రేట్లు గతవారం రోజులుగా విపరీతంగా పెరిగిపోయాయి. వాస్తవంగా చూస్తే తెలుగు రాష్ట్రాల్లో గత నాలుగైదు సీజన్‌లుగా వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా వచ్చాయి. సాగు పెరగడమేకాక, పంటలు అనుకూలించడంతో దిగుబడులు పెరిగాయి. నిల్వ చేసుకోలేని పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఉన్నాయి. వాటిని దృష్టిలో ఉంచుకుంటే బియ్యం ధరలు తగ్గాలి. కానీ పెరిగిపోతున్నాయి. అయితే రైతుల వద్ద ఉత్పత్తులు ఉన్నప్పుడు ధరలు పాతాళలోకానికి దిగజారుతున్నాయి. అవి దళారుల ద్వారా గోదాములు చేరుకున్న తర్వాత ఆకాశాన్ని అంటుతున్నాయి. అసలు ప్రజాపంపిణీ వ్యవస్థ మరింత పటిష్టం చేయాల్సిన పాలకులు దాన్ని ఒకవ్యూహం ప్రకారం నీరుగారుస్తున్నారేమోనని పిస్తున్నది. ఆ వ్యవస్థ ఆవిర్భావానికి సుదీర్ఘ చరిత్రఉంది. పేద, బడుగువర్గాలకు నిత్యావసర వస్తువులను సబ్సిడీపై అందిస్తూనే మరొకపక్క రైతులకు గిట్టుబాటు ధర అందించే లక్ష్యంతో దాదాపు శతాబ్దం క్రితమే ఒక వ్యవస్థను ఏర్పాటు చేశారు. కాలక్రమేణా అది ప్రజాపంపిణీ వ్యవస్థగా రూపాంతరం చెందింది. 1880లో మన దేశంలో తీవ్రక్షామం ఏర్పడి ఆకలితీర్చుకోవడానికి సరుకులు లభించక, లభించినా కొనే ఆర్థిక స్తోమతలేక ఆకలితో ఎందరో ప్రాణాలు వదలడంతో ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం అధికారికంగా ఒక కమిటీని ఏర్పాటుచేశారు. ఆ కమిటీ అధ్యయనం అనంతరం ఇచ్చిన నివేదికను అంతగా పట్టించుకోలేదు. 1943లో వచ్చిన భయంకర కరవు దేశాన్ని అతలాకుతలం చేసింది.ఆ క్షామంలో భారతదేశంలో అంతకుముందు ఎన్నడూలేని విధంగా లక్షలాది మంది అసువులు బాసారు. ఒక్క బెంగాల్‌లోనే ముప్పైలక్షల మందికిపైగా ఆకలి చావులకు గురయ్యారు. దీంతో ఆందోళన చెందిన ఆనాటి బ్రిటిష్ పాలకులు గతంలో కమిటీ చేసిన ప్రతిపాదనలు బయటకు తీసి అప్పటినుంచి ఒక నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం వాటిని అమలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా వాటిని కొనసాగించారు. ధరలను నియంత్రించేందుకు, దళారుల వ్యవస్థకు అడ్డుకట్ట వేసేందుకు, అలాగే రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించేందుకు భారత ఆహార సంస్థను ఏర్పాటు చేశారు. ఇదంతా ఒక చరిత్ర. అయినా ధరలను నియంత్రించలేకపోతున్నారు. చట్టాల్లో కొన్ని లొసుగులు ఉండవచ్చు. వాటికి మించి రాజకీయ జోక్యం, అవినీతి, అధికారుల అసమర్థత వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నది. మొత్తం మీద అన్ని రకాల నిత్యావసర వస్తువులు,కూరగాయలతోపాటు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.లాభాల కోసమే దళారులు, వ్యాపారులుఇందుకు పాల్పడుతున్నారనేది వాస్తవం.అలా వ్యవహరిస్తేవారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పి ఇప్పుడు ప్రజల ఓట్లతో పదవులకెక్కి ప్రజలు కట్టే పన్నులతో సర్వసౌఖ్యాలు అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్న నేతలే ఆత్మపరిశీలన చేసుకుంటే వారికే అర్థమవుతుంది.అలాగే ప్రజల సొమ్మును నెలనెలా జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న అధికారగణం కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ధరలను నియంత్రించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి.

జీవించడం వల్ల గొప్పగా ఏదీ గణనలోకి రాదు. కాని మన అల్పకాలపు జీవితంలో మనం ఏం చేశాం అన్నదే గణనలోకి వస్తుంది.



నెహ్రూ

కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మ గౌరవాన్ని కోల్పోడు.



జార్జి బెర్నార్డ్ షా

# ప్రజావాక్కు



### తప్పులెన్నువారు..

ఎనభైఎనిమిది మంది సభ్యులతో శాసనసభలో బిఆర్ఎస్‌కి బంపర్ మెజారిటీ ఉన్నా కూడా కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలకి చెందిన వారిని కెసిఆర్ తనపార్టీలో చేర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీని కనుమరుగు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన సభ్యులలోంచి సగానికి సగం మందిని లాగేసుకుని ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు.ఇవన్నీ మరిచిపోయిఇప్పుడు ఫిరాయింపులగురించి మాట్లాడుతున్నారు. ఆ అర్హత వారికెక్కడిది?

-మిథునం, హైదరాబాద్

### జమిలి ఎన్నికలు సాధ్యమేనా?

ఒక దేశం ఒకే ఎన్నిక నినాదాన్ని బలంగా వినిపిస్తున్న మోడీ ప్రభుత్వం దానిని అమలు చేసేందుకు సిద్ధమైంది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రతిపాదనను కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దేశవ్యాప్తంగా ఏక కాలంలో ఎన్నికల నిర్వహణపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన సిఫార్సులను ఆమోదించింది. ప్రస్తుతం లోక్‌సభకు ఐదేళ్ల కాల వ్యవధిలో ఎన్నికలు జరుగుతున్నాయి. కానీ వివిధరాష్ట్రాల్లో అర్థాంతరంగా శాసనసభల రద్దు, ఇతరేతర కారణాల వల్ల పదేపదే ఎన్నికలు జరపాల్సి వస్తున్నది.ఏకకాల ఎన్నికల విషయంలో దేశంలోఏకాభిప్రాయం లేదు.దీన్ని సమర్థించేవారు ఉన్నట్టుగానే వ్యతిరేకించేవారు కూడా బహుళ సంఖ్యలో ఉన్నారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### పొరుగుసేవల సిబ్బందికి న్యాయం చేయాలి

ప్రభుత్వయంత్రాంగంలో కీలకంగా వ్యవహరిస్తున్న పొరుగు సేవల సిబ్బందికి ఏళ్లతరబడి వేతనాల విషయంలో అన్యాయం జరుగుతుంది. అతి తక్కువ జీతాలతో ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఈ సిబ్బందిపై ప్రభుత్వం దయ చూపాలని కోరుతున్నారు. కనీస వేతన ఫార్ములాని అమలుపరిచి సిబ్బందికి న్యాయం చేయవలసిన అవసరం ఉంది. ప్రస్తుత కాలంలో ఒక సాధారణ కుటుంబం బతకడానికి కావలసిన కనీస అవసరాలను, ఆర్థిక సూచీని ఆధారం చేసుకొని వేతనాలను కనీసం 28వేల నుంచి 35వేల వరకు పెంచవలసిన అవసరం ఉంది. ఎపిలో దాదాపు అన్నిశాఖల్లో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారు.

-బి. సురేష్, శ్రీకాకుళంజిల్లా

### మండుతున్న ధరలు

రాష్ట్రంలో నిత్యావసర ధరలు పెరిగాయి. ఉల్లిగడ్డ అల్లం వెల్లులి,వంట నూనెధరలు భగ్గుమంటున్నాయి. ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టాలి. పండుగల ఆగమన నేపథ్యంలో ఇలా నిత్య అవసరాల ధరలు పెంచడం దారుణం. పేదలు మధ్యతరగతి ప్రజలపై ఇది ఎంతో భారం పడుతుంది. రేషన్ షాపుల్లో కిరాణా సరుకులు సబ్సిడీ మీద అందించడం ద్వారా పెరిగిన ధరలను పేదలు తట్టుకోగలరు. అయితే అందరికీ ఈ అవకాశం లేనందున వెంటనే పెరిగిన ధరలను నియంత్రించాలి. ప్రతిపక్షాలు వీటిపై పోరాడాలి. ప్రజలకు ఉపయోగం లేని విషయాలపై అనవసర చర్చలు రాద్ధాంతం చేయడం వల్ల ప్రజలకు ఉపయోగం ఉండదు అని ప్రతిపక్షాలు గ్రహించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### అనుకున్నదొకటి...

అధికారంలో ఉన్న పార్టీ వారు ప్రజల కోసం ఏవో పనులు చేస్తుంటారు. సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుంటారు. వీటిని ఎన్నికల సమయంలో ప్రచారం కోసం ఉపయోగించుకుంటారు. గెలుపుమాదే అధికారం మాదే అని సంబరపడుతుంటారు. వాటిపై ఎన్నో ఆశలు పెట్టుకుంటుంటారు. అయితే ఒక్కొక్కసారి వారిఆశలు అడియాశలు అవుతుంటాయి. ఒకరు గెలుస్తారనుకుంటే మరొకరు గెలుస్తుంటారు. అధికార మార్పిడి జరిగి పదవులను కోల్పోతుంటారు.తెలంగాణ, ఎపిలో అదే జరిగింది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### ధర్మకర్తల మండలిని ప్రక్షాళన చేయాలి

ప్రపంచ ప్రసిద్ధ హిందూ ధార్మిక క్షేత్రం తిరుమల శ్రీవారికి సంబంధించిన విధాన నిర్ణయాల్లో రాజకీయ జోక్యాన్ని నిరోధించాలి.ఇటీవలకాలంలో తిరుమల దేవస్థానంలో జరుగుతున్న వివిధ పరిణామాలు కోట్లాది మంది భక్తులకు తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాయి. తాజాగా స్వామి వారికి సమర్పణ చేసే నైవేద్యాలలో అలాగే భక్తులకు ప్రసాదంగా ఇచ్చే లడ్డు తయారీలో జంతు అవశేషాలతో కూడిన కల్తీ నెయ్యి వాడుతున్నారన్నవిషయం ఇప్పుడు తీవ్రచర్చనీయాంశమైంది. ప్రస్తుతం అంచనాల ప్రకారం స్వామివారి వార్షికాదాయం ఏడువందల యాభై కోట్ల రూపాయల పైమాటే. శ్రీవారికి భక్తుల ద్వారా లభించే ఆదాయాన్ని కేవలం తిరుపతి క్షేత్ర అభివృద్ధికి, సౌకర్యాల కల్పనకు మాత్రమే వినియోగించేలా చట్టం చేయాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# కులగణనతోనే బిసిల భవిష్యత్తు!

***బిసిల రిజర్వేషన్లు పెరిగితే స్థానిక సంస్థలఎన్నికల్లో గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, మండల పరిషత్ చైర్మన్, జెడ్పి టిసి, జిల్లా పరిషత్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్, నగర కార్పొరేటర్, నగర మేయర్ లాంటి ఉన్నత పదవుల్లో బిసిల రిజర్వేషన్లు ఎంతగానో ఉపకరిస్తాయి. ఇలా బిసిల రాజకీయ ప్రాధాన్యం, ప్రాతినిధ్యం కూడా పెరుగుతుంది. కాబట్టి బిసి నాయకులు ఏపార్టీలో ఉన్నా కూడా రాజకీయ విభేదాలు పక్కన పెట్టి ఐక్యతగా ఉండి ముందుకు నడిచినప్పుడే రాజ్యాధికారం చేపట్టగలుగుతారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పినట్టు బోధించు, సమీకరించు, పోరాడు అనేటువంటి మాటలను బిసిలు ఆదర్శంగా తీసుకొని ఒక ఉద్యమాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. అలా చేసినప్పుడే బిసిల లక్ష్యాలు, సామూహిక డిమాండ్లు నెరవేరుతాయి. అప్పుడే బిసిలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడం సాధ్యమవుతుంది. అలా అయితేనే బిసిలకు భవిష్యత్తు ఉంటుంది.***



మోటె చిరంజీవి

విద్యా, సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాల్లో బిసిలు ముందు నుండి అనేక వివక్షతకు గురవుతున్నారు. వీరి ఎదుగుదలకు కులగణన ఒక గొప్ప అవకాశం. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా అధికారంలోకి రాగానే 100 రోజుల్లో 23 నుంచి 42 శాతానికి ఓబిసి రిజర్వేషన్లను పెంచుతామని హామీ ఇచ్చారు. దాన్ని పరిగణనలోకి తీసుకొని తెలంగాణలో కులగణన చేయాలని మంత్రివర్గం ఆమోదం కూడా తెలిపింది. 2018లో బిసి కులగణనను చేస్తామని కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించింది. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నటు వంటి కులగణనను ప్రభుత్వము మార్చి 15వ తేదీన జీవో నెంబర్ 26ను 2024 ద్వారా మొత్తం తెలంగాణ ప్రజల జీవన స్థితిగతులు, వృత్తి, విద్యా,ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, కుటుంబ పరిస్థితులు, ఆర్థిక స్థితిగతులు ఇలా మొదలైనటువంటి వివరాలను సేకరించాలని అటువంటి ఉద్దేశంతో ఈ కులగణన చేయాలని నిశ్చయించుకున్నారు. 1931 తర్వాత కులగణన జరగకపోవడం వల్ల చాలా కులాలకు సంక్షేమ ఫలాలు అందక అభివృద్ధిలో కూడా వెనుకబడిపోయారు. ఈ సంపూర్ణ కులగణన ద్వారా వారి స్థితిగతులు ఎలా ఉన్నాయో తెలవడంతోపాటు, వారికి ఏం చేయాలో అనేటువంటి విషయం కూడా తెలుస్తుందని ప్రభుత్వం యోచిస్తుంది. సంపూర్ణ కుటుంబ సర్వే వల్ల జనాభా ప్రాతిపదికన బడ్జెట్, నిధులు, రిజర్వేషన్లకు ఆధారమైంది. 2016లో కర్ణాటకలో ఇలాంటి సంపూర్ణ సర్వే నిర్వహించడం జరిగింది. నిజానికి కులగణన డిమాండ్ 1950 నుండి ఉన్నది. బ్రిటిష్ పాలనలో 1881 నుంచి 1931 వరకు ప్రతి పదేండ్లకు ఒకసారి జరిగే జనాభా గణనలో కులాల వారీగా జనాభా లెక్కలు సేకరించారు. నిజాం రాష్ట్రంలో కూడా సెన్సస్‌తో పాటు కులగణన జరిగింది. కానీ 1951 సెన్సెస్‌లో అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఓబిసిల కులగణనను సమ్మతించకపోవడం వల్ల అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ డిమాండ్ కొనసాగుతూ ఉంది. ఈ మధ్య జాతీయ ప్రాధాన్యత అంశంగా మారింది. లెక్కల ప్రకారం విద్య, ఉద్యోగ రంగాల్లో ఎస్టీలకు 1947 నుంచి, ఎస్సీలకు 1950 నుండి రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. ఓబిసిలకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు బాలాజీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మైసూర్ తీర్పు 1962 ప్రకారం రిజర్వేషన్లు 50శాతం మించకుండా మండల కమిషన్ నివేదిక ప్రకారం ఉద్యోగాలలో 27శాతం 1993 నుంచి, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో 93వ రాజ్యాంగ సవరణ ద్వారా 2006 నుంచి కల్పిస్తున్నారు. బిసిలను రాజకీయ పార్టీలు ఎప్పటికీ కార్యకర్తల్లాగానే చూస్తున్నాయి. వారికి ఉన్నత పదవులను కట్టబెట్టడం లేదు. అందుకే బిసి నాయకులు ఉన్నతమైన రాజకీయ పదవులలో కనిపించడంలేదు. అందుకోసం బిసిలంతా ఐక్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైంది. స్థానిక సంస్థల ఎన్నికలతో ఈ కులగణనకు ప్రత్యక్ష సంబంధం ఉంది. దీని ద్వారా రాజకీయ ముఖచిత్రమే మారిపోయే అవకాశం ఉంది. పార్లమెంటు,అసెంబ్లీ,



స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీలకు రిజర్వేషన్లు ఉన్నాయి. వాటిని ఎవరూ కూడా మార్చలేరు. కానీ బిసిలకు స్థానిక సంస్థల్లోనే తప్ప, పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో రిజర్వేషన్లు లేవు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు రిజర్వేషన్లను ప్రభుత్వాలు మార్చడం, చాలామంది కోర్టుకువెళ్లడం, రిజర్వేషన్లు ఇవ్వడానికి ఆధారమైనటువంటి కుల జనాభా లెక్కలు అడగడం గత ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నటువంటి విషయం. గతంలో 1986లో ఎన్టీ రామారావు ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్లు ప్రారంభమయ్యాయని చెప్పవచ్చు. అప్పుడు 20 శాతంగా ఉండేది. తర్వాత కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలో 34శాతానికి పెరగగా, 2019లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా కేసిఆర్ ప్రభుత్వం దాన్ని 22 శాతానికి తగ్గించింది. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో బిసి కులాల జనాభా వివరాలు సేకరిస్తే ఆ తర్వాత చట్టసభల్లో కూడా తమ సీట్ల సంఖ్య పెరగాలని, రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ వస్తుందనేటువంటి నేపథ్యంలో పాలకవర్గాలకు చెందినటువంటి అగ్రనేతలు కొంత అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు బిసి కులాల జనాభా వివరాలను శాస్త్రీయంగా సేకరించాలి. ఈ చేపట్టబోయే సర్వే కేంద్ర ప్రభుత్వంతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం కూడా వీటిని గుర్తించేలా ఉండాలి. ఈ కులాల జనాభా వివరాలను సేకరించే ముందు వారికి ఒక అవగాహన అనేటువంటిది అవసరం. దేశ జనాభాలో 56శాతంగా ఉన్నటువంటి బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడంవల్ల ఇటు అసెంబ్లీలోను, అటు పార్లమెంట్‌లోను ఎక్కువ సంఖ్యలో బిసిలు నష్టపోతున్నారు. బిసి నాయకులు ఉన్నత పదవుల్లో కనిపించడం లేదు. పార్లమెంట్‌లో 15 శాతం కూడా బిసిల బలంలేదు. దేశంలో 16రాష్ట్రాల నుంచి ఒక్కబిసి ఎంపీ కూడా లేరు. రిజర్వేషన్‌లు లేకపోవడంవల్ల ఆర్థికంగా ఉన్నటువంటి వారు మాత్రమే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తరతరాలుగా బిసిలకు అన్యాయం జరుగుతుంది. వారిని ఇప్పటికే ఎన్నో పార్టీలు మోసం చేశాయి. దేశంలో అధిక సంఖ్యలో ఉన్నటువంటి బిసిలకు 23 శాతం రిజర్వేషన్లు కూడా లేవు. బిసి బిల్లు కోసం ఉద్యమిస్తున్నటువంటి వారిని ఎన్డీఏ ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణనలోనైనా బిసి జనగణన చేపట్టాలి. తెలంగాణలో వేగంగా కులగణన కార్యక్రమాన్ని చేపట్టాలి.ఇటీవల కాలంలో బీహార్‌లో ఐదు వారాల్లోనే కులగణన చేశారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. బిసిల రిజర్వేషన్లు పెరిగితే స్థానిక సంస్థలఎన్నికల్లో గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, మండల పరిషత్ చైర్మన్, జెడ్పి టిసి, జిల్లా పరిషత్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్, నగర కార్పొరేటర్, నగర మేయర్ లాంటి ఉన్నత పదవుల్లో బిసిల రిజర్వేషన్లు ఎంతగానో ఉపకరిస్తాయి. ఇలా బిసిల రాజకీయ ప్రాధాన్యం, ప్రాతినిధ్యం కూడా పెరుగు తుంది. కాబట్టి బిసి నాయకులు ఏపార్టీలో ఉన్నా కూడా రాజకీయ విభేదాలు పక్కన పెట్టి ఐక్యతగా ఉండి ముందుకు నడిచినప్పుడే రాజ్యాధికారం చేపట్టగలుగుతారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పినట్టు బోధించు, సమీకరించు, పోరాడు అనేటువంటి మాటలను బిసిలు ఆదర్శంగా తీసు కొని ఒక ఉద్యమాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. అలా చేసినప్పుడే బిసిల లక్ష్యాలు, సామూహిక డిమాండ్లు నెరవేరుతాయి. అప్పుడే బిసిలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడం సాధ్యమవుతుంది. అలా అయితేనే బిసిలకు భవిష్యత్తు ఉంటుంది. ●

# మత్తు విపత్తులో ప్రపంచం యావత్తు

సి. రవీందర్

మాదకద్రవ్యాల విపత్తు అనేది ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు ఒక ప్రధాన సవాలుగా మారింది. మాదకద్రవ్యాల దుర్వినియోగం, మాదకద్రవ్యాల వ్యాపారం కారణంగా సామాజిక,ఆర్థిక, ఆరోగ్యపరమైన ప్రభావాలు తీవ్రంగా ఉంటాయి. 2023లో ప్రపంచంలోని అన్ని ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వినియోగం తీవ్రంగా పెరిగింది. యుఎన్‌ఒడిసి (యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్) నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 275 మిలియన్ మందికిపైగా ప్రజలు మాదకద్రవ్యాలను ఉపయోగిస్తున్నారు. ఈ సంఖ్య సంవత్సరానికి 20శాతం చొప్పున పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అమెరికా, యూరోప్, ఆసియా వంటి అన్ని ఖండాల్లో మాదకద్రవ్యాల దుర్వినియోగం తీవ్రత ఎక్కువగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆఫ్రికా, దక్షిణ అమెరికాలో మాదకద్రవ్యాల దుర్వినియోగం గణనీయంగా పెరుగుతోంది. ఆపియాయిడ్స్,కేనాబిస్, కోకైన్, సింథటిక్ డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వినియోగం అత్యంత ప్రమాదకరంగా ఉంది. ఇవి శారీరక,మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. ఆపియాయిడ్స్ కారణంగా 2023లో 550,000పైగా మరణాలు నమోదయ్యాయి. ఈ సంఖ్యలో అమెరికా, యూరోప్ దేశాల వాటా గణనీయంగా ఉంది. మాదకద్రవ్యాల వినియోగం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కడుపు సంబంధిత రుగ్మతలు, గుండెపోటు వంటి అనేక వ్యాధులు సృష్టిస్తుంది. భారతదేశం కూడా మాదకద్రవ్యాల విపత్తుకు బాధపడుతోంది. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మాదకద్రవ్యాల వినియోగం గణనీయంగా పెరిగింది. తెలంగాణలో హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, విశాఖపట్నం



వంటి నగరాల్లో మాదకద్రవ్య సంబంధిత కేసులు అధికంగా నమోదవుతున్నాయి. 2023 గణాంకాల ప్రకారం తెలంగాణలో 3,200పైగా, ఆంధ్రప్రదేశ్‌లో 2,800పైగా మాదకద్రవ్య సంబంధిత కేసులు నమోదు అయ్యాయి. భారత ప్రభుత్వం ఎన్‌డిపిఎస్ చట్టంకింద కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, మాదకద్రవ్యాల వ్యాపారం కొనసాగుతూనే ఉంది. మాదకద్రవ్యాల విపత్తు అరికట్టడంలో అమెరికా, యూరోప్, ఆఫ్రికా దేశాలు కఠినచర్యలు తీసుకుంటున్నాయి. డిఇఎ (డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్), యూరోపియన్ డ్రగ్ అండ్ డ్రగ్ అడిక్షన్ సెంటర్ వంటిసంస్థలు ఈ వ్యాపారాన్ని అరికట్టడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. అమెరికాలో 11వేలపైగా మాదకద్రవ్యాల వ్యాపారులను 2023లోఅరెస్టు చేశారు. యూరోప్‌లో 320మిలియన్ యూరోలతో నిర్వహించిన ఆపరేషన్‌లో 600టన్నుల కేనాబిస్, 24 టన్నుల కోకైన్ స్వాధీనం చేసుకున్నారు. మత్తు విపత్తు అరికట్టడంలో సామాజిక కృషి ప్రతివ్యక్తి, ప్రతి కుటుంబం, సమాజం దీన్ని అరికట్టడంలో కీలకపాత్ర పోషించాలి.అవగాహన కార్యక్రమాలు, పునరావాస కేంద్రాలు, విద్యాకార్యక్రమాల ద్వారా మత్తు వినియోగం తగ్గించవచ్చు.విద్యార్థులకు వీటి దుర్వినియోగంపై అవగాహన కల్పించడం ముఖ్యమైనదేకాదు, అనివార్యమైనది కూడా. మత్తు విపత్తు ప్రపంచ యావత్తుకు తీవ్ర సవాలుగా మారింది. 2023గణాంకాలు చూసినప్పుడు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ప్రపంచ దృష్టిసారించడం, కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరం.ఈ విపత్తును అరికట్టడంలో కేవలం ప్రభుత్వాలు మాత్రమేకాకుండా ప్రతిఒక్కరు కూడా తమవంతు కృషి చేయాల్సిన అవసరం ఉంది. సమాజం మరింత ఆరోగ్యంగా, సురక్షితంగా మారాలంటే మాదకద్రవ్యాల వినియోగ నియంత్రణపై అందరూ ఒక తాటిపై రావాల్సిన అవసరం ఉంది. ●

# చైనా గుప్పిట్లోకి ఆఫ్రికా ఖండం

బి.లలితానంద ప్రసాద్

ప్రపంచీకరణతో ప్రపంచం ఒక కుగ్రామం అయిందంటారు. కొన్ని సందర్భాల్లో ఇది నిజమే అనిపిస్తుంది. గ్రామాల్లో సహజంగానే సంపన్న, మధ్య, అల్పాదాయ అట్టడుగు వర్గాలుంటాయి. అన్ని చోట్ల ఉన్నట్లే. అదే రీతిలో వారి దైనందిన జీవితంలో ఒడిదుడుకులు, దీనావస్థలు ఉంటాయి. ఈ నెల మొదటి వారంలో చైనాలోని బీజింగ్లో ఆ దేశం, ఆఫ్రికా ఖండం దేశాల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఇందులో చైనాతోపాటు ఆఫ్రికా ఖండంలోని పలు దేశాల నేతలు, దౌత్యవేత్తలు, అధికారులు పాల్గొన్నారు. ఆఫ్రికాలోని 54 దేశాల్లో 53 దేశాలు తిరిగి సమావేశానికి హాజరైనవి. ఇందులో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి కూడా ముఖ్య అతిథిగా పాల్గొనటంతో దీనికి ఒక స్థాయి, గుర్తింపు వచ్చింది. ఇతర సంపన్న దేశాలకు ఆదర్శంగా నిలిచింది. అనుసరణీయంగా మిగిలింది. దీని పరస్పరం విస్తృత, శాశ్విత ప్రయోజనాల దృష్ట్యా దీన్ని చైనా అధ్యక్షుడు 'భవిష్యత్తు భాగస్వామ్యంగా అభివర్ణించడం గమనార్హం. ఇదే సందర్భంగా ఆయన 'ఆధునికత అనేది ప్రపంచంలో అన్ని దేశాల హక్కుఅంటూ, పనిలో పనిగా పశ్చిమ దేశాల ధోరణి వర్ధమాన, బలహీన దేశాలను తీవ్ర బాధలకు గురి చేసింది అని స్పష్టం చేశారు. ఇవి జరిగిన మూడు రోజులలో దాదాపు రెండు డజన్ల దేశాల నేతలు ద్వైపాక్షిక సమావేశాలు కూడా జరిపారు. వీటిలో కటిక పేదరికంలో ఉన్న చాడ్ నుండి ఆ ఖండం ఆర్థికశక్తిగా పేరొందిన నైజీరియా వరకు ఉన్నాయి. ఈ సమావేశాలు దాదాపు 280 కోట్ల ప్రపంచ ప్రజలకు ప్రాతినిధ్యం వహించాయి. అదే దామాషాలో వీటి నిర్ణయాలు అమలు అక్కడ పౌర సమాజంపై తప్పక ప్రభావం చూపుతాయి అనడంలో సందేహం లేదు. ఆఫ్రికా ఖండం అనగానే ప్రపంచానికి అంతటికీ సుపరిచితం అయింది. అది శతాబ్దాల తరబడి ఎంతగా వలస రాజకీయాలు, దోపిడీకి గురైంది అనేది. అలాగే అక్కడ ఎంతగా సహజ వనరులున్నప్పటికీ అక్కడి ప్రజలు అనేక విధాల అధ్వాన్నంగా, దయనీయంగా, కడగండ్ల పాలవుతూ బతుకులు ఈడ్చుకువస్తుంది.ఎంతగా పలురూపాల్లో వివక్షతలను ఎదుర్కొంటున్నదో మన కళ్ల ముందు కదలాడుతుంది. నిత్యం సహాయం పేరుతో ఎంతగా దగాలకు, మోసాలకు కుట్రలకు వివిధ దేశాలు ఆయా కాలాలలో వారిని అణచివేసింది, వేస్తున్నది. సునిశిత మేధకు మానవత్వాన్ని కారుణ్యాన్ని జోడించి అర్థం చేసుకునే స్పందించే హృదయం ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసు. అలాంటి చీకటి ఖండంగా పరిగణించే అక్కడి దేశాలకు చైనా స్నేహహస్తం ఇవ్వడం ఒ వెలుగు రేఖలా కనిపించడం సహజం. అందువల్లనే అంత సమిష్టిగా ఎన్నో ఆశలతో ఈ సమావేశాలకు హాజరయ్యారు. వారి ఆశలు అడియాశలు చేయకుండా చైనా కూడా ఉదారంగా గతంలో మూడు సంవత్సరాల క్రితం కన్నా ఇప్పుడు మూడు రెట్లు 51బిలియన్ డాలర్ల సహాయం ప్రకటించింది. ఈ ఉమ్మడి సమావేశాలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి. ఇవి ఎనిమిదో సమావేశాలు, ఈ సహా



యం ద్వారా ఆయా దేశాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, వ్యవసాయ వృద్ధికి, భద్రత రక్షణకు ఉపయోగిస్తారు. బడుగు దేశాలకు ఇవన్నీ ఉన్న ఒడిదుడుకులను అధిగమించి దారిన పడటానికి, భవిష్యత్తు మెరుగుదలకు తప్పనిసరిగా ఉపకరిస్తాయి. వీటితోపాటు కావాల్సిన సాంకేతిక సహకారం అనుసంధానం ఎలాగూఉంటుంది. లేకుంటే అంతా నిరర్థకం అవుతాయి. చైనా ఇదంతా తాను ఏదో సర్వత్ర పటిష్టంగా, సమర్థవంతంగా ఉండి చేయడం కాదు. వారి సమస్యలు వారికి లేకపోలేదు. అందులో అక్కడ అతిముఖ్యమైన ఆర్థిక మాంద్యం ఉంది.నిర్మాణరంగం సంక్షోభంలోఉంది. తయారీ రంగం సామర్థ్యం వినియోగం తక్కువగా ఉంది. అందుకు అమెరికా ఆకాంక్షలు, ఐరోపా షరతులతో వాణిజ్యం కుదింపు లాంటివి అనేకం. వారి ఎగుమతులను కృంగతీశాయి. ఎంతకు ముగియని ఉక్రెయిన్, గాజా యుద్ధాల కారణంగా అంతటా నెలకొన్నకోల్పోయిన మార్కెట్లు, సరఫరాగొలుసుల ఇక్కట్ల ప్రతిబంధకాలున్నాయి. పైగా ఆఫ్రికా ఖండంతోవారి ఎగుమతులు 16శాతం కాగా అక్కడి నుండి దిగుమతులు 25శాతం. ఆఫ్రికా ఖండానికి వారు పంపే దానికన్నా దిగుమతులు చేసుకునేది ఎక్కువ అని దీన్ని బట్టి తెలుస్తుంది. ఈ పరస్పర విదేశీ వాణిజ్యం ఆఫ్రికాకు ఉపయోగకారిఅనేది దీని వలన స్పష్టం. సమావేశాల సందర్భం, వీటిలో జరిగిన ఒప్పందాలద్వారా ఆఫ్రికాలో తన కార్యకలాపాలను సమర్థించుకునేందుకు ఒక చక్కటి అవకాశం చైనాకు లభించింది. ఆఫ్రికాకి ఈ ఒప్పందం ద్వారా అందించే ఆర్థిక సహకారం విమర్శలకు అతీతం ఏమీ కాదు. అవి ఇతర అంతర్జాతీయ ఆర్థిక సంస్థల విధించే పర్యావరణ, ద్రవ్య, పౌరహక్కుల లాంటి వాటికిసంబంధించిన షరతులు ఒత్తిడిలుండవు.పైగా వాటి కారణంగా పెరిగే అవినీతి, కాలుష్యం, కార్మిక చట్టాల అతిక్రమణలకు అవకాశాలు ఎక్కువ అని విమర్శకులు సమర్థించుకుంటారు. వాస్తవానికి ఆయా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు ప్రపంచవ్యాప్తంగా చేసిన నిర్వాహకాలతో ఆయా దేశాలు, అక్కడి ప్రజలు ఏమైంది ప్రపంచానికంతా తెలుసు. పైగా దీనిలో పలు అతి పెద్ద ప్రాజెక్టులకు సంబంధించిన ఒప్పందాలున్నాయి. మచ్చుకి కెన్యా అధ్యక్షుడు ప్రకారం వారి పశ్చిమ ఉగాండా సరిహద్దుల్లోని రిఫ్ట్ వ్యాలీ నుండి మలబా టౌన్ రైల్వే ప్రాజెక్టు ఒకటి. అలాగే అక్కడ రోడ్లు, డ్యాములు, ఇండస్ట్రియల్ పార్కులు,ఫార్మా కంపెనీలు వస్తాయని ఆశిస్తున్నారు. అయితే చైనా గతంలో లాగా కాకుండా ఇప్పుడు పెద్దపెద్ద రైల్వే ప్రాజెక్టులు, ఎక్కువ సదుపాయాల కన్నా తక్కువ ఖర్చుతోఅయ్యే వాటికి ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలియవస్తుంది. యువతకు డిజిటల్ స్కిల్ శిక్షణ లాంటివి. చైనా అధ్యక్షుడు ప్రకారం 60వేల మందికి ఇందులో శిక్షణ ఇవ్వాలని సంకల్పించారు. మొత్తం మీద ఒక మిలియన్ మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. లాభం లేనిది వ్యాపారం వరదన పోదుఅంటారు. వ్యవహారప్రపంచమంతా వ్యాపార ప్రపంచమైన ప్రస్తుత తరుణంలో ఇది కటికనిజం. ఎంత ఆఫ్రికా ఖండానికి సహాయంచేసిన వారి స్వప్రయోజనాలుండవు అనుకోనవసరం లేదు. అవి అనేక విధాల తప్పనిసరిగా ఉంటాయి. అవి అక్కడి వారిపైన పేర్కొన్న అవసరాలను తీర్చడంతోపాటు దీర్ఘకాల ప్రాతిపదికపై అక్కడ గల అపారం సహజ వనరులను వినియోగించుకోవచ్చు. అక్కడి ప్రజలు అవసరాలు వారిమార్కెట్లుక్కు, ఆశాదీపాలు కాగలవు. అమెరికా తనని ఏకాకిని చేయాలనుకునే ప్రయత్నంలో తన అంతర్జాతీయ ప్రతిష్టనుఏకంగా ఓ ఖండంతో పటిష్టం చేసుకుంటుంది. ఇప్పటికే ఆ ఖండం 2022 చివరి నాటికి 80 మిలియన్ల డాలర్లరుణం ఆదేశం నుండి పొందిఉంది.ఇప్పుడు లభించేది దీనికి అదనం అవుతుంది. వీటి పరిణామాలు ఎలా ఉండబోయేది రాబోవు కాలం తెలుపుతుంది. ●

27-9Pg5.qxd:27-9Pg5.qxd 1/1/02 6:09 AM Page 1



# పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు నివేదికలు తయారీ



## ఆర్జీకర్ కేసులో కోర్టుకు సిబిఐ నివేదిక

**కోల్‌కత్తా, సెప్టెంబరు 26:** ఆర్జీకర్ ఆసుపత్రి ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో పోలీస్ స్టేషన్‌లోనే బోగస్ రికార్డులు సృష్టించారని సిబిఐ కోర్టుకు నివేదిక ఇచ్చింది. ఇందుకు సంబంధించి పోలీస్ స్టేషన్‌కు ఉన్న సిసిటివిలు కూడా ప్రశ్నార్థకం అయ్యాయని నివేదికలో పొందుపరిచింది. తాలా పోలీస్టు స్టేషన్‌లోనే రికార్డులు అవాస్తవాలతో నివేదికలు రూపొందించినట్లు సిబిఐ తన నివేదికలో అనుమానాలు వ్యక్తంచేసింది. ఈ వివరాలన్నింటినీ కూడా ఫోరెన్సిన్ ల్యాబ్‌లకు పంపించామని కోల్‌కత్తా పోలీసులు ఇప్పటికీ స్పందించలేదని అన్నారు. తాలా ఎస్‌హెచ్‌ఒ అభిజిత్‌మోండల్‌ను ప్రశ్నించామని, సాక్ష్యాలను తారుమారుచేసారన్న అభియోగాలపైనే అరెస్టుచేసారు. ఆసుపత్రి మాజీ చీఫ్ సందీప్‌ఘోష్‌ను ఆసుపత్రిలో ఆర్థికపరమైన అవకతవకలకు పాల్పడినందుకుగాను అరెస్టుచేసినట్లు వెల్లడించింది. వీరిద్దరూ కూడా ఇపుడు సిబిఐ కస్టడీలోనే ఉన్నారు.

ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పోలీసులకు సివిక్ వలంటీర్‌గాపనిచేస్తు న్నాడు. ట్రైనీడాక్టర్ ఉన్న గదిలోకి వెళ్లడాన్ని సిసిటివి ఫుటేజిలో కనిపించిందని సిబిఐ వెల్లడించింది. సంఘటనకు కొన్ని గంటలముందే ఆతడు వెళ్లాడని అందువల్లనే ఆతడిని కూడా అరెస్టుచేసినట్లు వెల్లడించారు. కోర్టు వారిని కూడా ఈనెల 30వ తేదీవరకూ జ్యుడిషియల్ కస్టడీలో ఉంచింది. గత వారంలోనే సిబిఐ మండల, ఘోష్ ఇద్దరిప్రమేయం ఉందని వాదించింది. మోండల్ లాయర్ మాట్లాడుతూ ఆసుపత్రినుంచి ఫిర్యాదు వచ్చినతర్వాతనే సీరియస్ నేరంగా నమోద యిందని, ఇద్దరికీ అనేక పర్యాయాలు చెప్పిందే చెప్పించడం జరుగుతోందని వాదించారు.

ఇప్పటివరకూ సిబిఐ కూడా సంక్లిష్టమైన ఆధారాలు చూపించలేదని, తన వాదనలకు అనువైన సాక్ష్యాలు కూడా సాధించలేకపోయిందని అన్నారు. 31 ఏళ్ల జూనియర్ డైక్టర్ హత్యానేరంపై సిబిఐ సాక్ష్యాలు ధ్వంసంచేసారన్న కోణంలోను దర్యాప్తు చేసింది. హత్యాచారంకు సంబంధించి మోండల్ నిందితుడు కాదని, బెంగాల్‌ప్రభుత్వం, పోలీసులు ఇందుకు సంబంధించి తీవ్రస్థాయిలో దర్యాప్తును ఎదుర్కొంటున్నట్లు స్థానిక పోలీసులు వాదిస్తు న్నారు. రాష్ట్రప్రభుత్వం నిందితులను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నదన్న వాదనలను కూడా టిఎంసి కొట్టిపారేసింది. సంజయ్‌రాయ్, అభిజిత్‌మోండల్, సందీప్‌ఘోష్‌ల మధ్య ఉన్న సంబంధాలపైనా సిబిఐ దర్యాప్తుచేస్తున్నట్లు ప్రకటించింది. అయితే హైకోర్టు, సుప్రీంకోర్టులు రెండూ కూడా పోలీసు కేసు నమోదు చేయడానికి 14 గంటలు జాప్యం ఎందుకు జరిగిందని ప్రశ్నించాయి. సందీప్‌ఘోష్ వెంటనే స్పందించకపోవడంవల్లనే పోలీసులు కేసునమోదుచేయడంలో జాప్యం జరిగిందని కోర్టులు సైతంప్రశ్నించాయి.

ఇదిలా ఉంటే ఎస్‌హెచ్‌ఒ మోండల్‌ను జైలు ఆసుపత్రిలో చేర్పించారు. మోండల్ ఒక్కసారిగా కుప్పకూలిపడిపోయాడని, కోర్టునుంచి వెనక్కి తీసుకెళ్లేసమయంలో జరగడంతో వెంటనే జైలు ఆసుపత్రికి తరలించినట్లు సిబిఐ వెల్లడించింది. ఈకేసులో సిబిఐ మరో డాక్టర్ బిరూపక్ష బిస్వాస్‌ను కూడా ప్రశ్నించింది. ఘోష్‌కు అత్యంత సన్నిహితంగా ఉండే ఈ డాక్టర్‌ను కూడా సిబిఐ పలు పర్యాయాలుప్రశ్నించింది. ఇదిలా ఉంటే శనివారంనుంచి జూనియర్ డాక్టర్లు పాక్షికంగా విధులకు హాజరయ్యారు. 40 రోజులపాటు నిరవధిక ఆందోళన అనంతరం వారు విధుల్లోకి వచ్చారు. ఇదేమీ ముగిసినట్లు కాదని, అవసరమైతే మళ్లీ నిరవధిక ఆందోళన తప్పదని కూడా జూడాలు హెచ్చరించారు. ఒకదశలో మమతా బెనర్జీ తాను రాజీనామాకు అయినా సిద్ధమేనని, రాష్ట్రప్రజల కంటే తనకు సీఎంపదవి ముఖ్యం కాదని ఉద్వేగంగా ప్రకటించారు.



## చైనాలో రహస్య డ్రోన్ ప్రాజెక్టు మొదలుపెట్టిన రష్యా

**బీజింగ్, సెప్టెంబర్ 26:** యుద్ధంలో మునిగితేలు తున్న రష్యా తన ఆయుధ తయారీని చైనాకు మళ్లిస్తున్నట్లు ఉన్న అనుమానాలు బలపడుతు న్నాయి. తాజాగా ఓ అత్యాధునిక డ్రోన్ తయారీ ప్రాజెక్టును ఉక్రెయిన్‌లో ఏర్పాటుచేసినట్లు ఐరోపా ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. ఈ విషయాన్ని ఒక వార్తాసంస్థ వెల్లడించింది. రష్యా ప్రభుత్వ రంగానికి చెందిన అల్మాజ్ యాంటే అనుబంధ సంస్థ ఐఇఎంజెడ్ కూపోల్ సంస్థ ఇటీవల సరికొత్త మోడల్ గర్పియా 3 డ్రోన్‌ను చైనాలో పరీక్షించింది. దీనికి స్థానిక నిపుణులు కూడా సహకరించారు. అనంతరం చైనాలోని ఓ ఫ్యాక్టరీలో ఈ సరికొత్త ఆయుధాన్ని తాజాగా ఉక్రెయిన్‌పై ఆపరేషన్‌లో వినియోగించను న్నారు. చైనా విదేశాంగ శాఖ మాత్రం తమకు ఇటువంటి ప్రాజెక్టు గురించి ఏమీ తెలియదని వెల్లడించింది. డ్రోన్లు, మానవరహిత విమానాల విక్రయంలో బీజింగ్‌కు కఠినమైన ఎగుమతి విధానాలను అనుసరిస్తుందని వెల్లడించింది. శ్వేతసౌధం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ దీనిపై స్పందిస్తూ డ్రోన్ల ప్రోగ్రామ్‌పై వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది.

ఆంక్షలను ఎదుర్కొంటున్న రష్యా సంస్థలకు చైనా సహకరిస్తోందని ఆరోపించింది. జి3 డ్రోన్లు 2,000 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలవు. ఇవి 50 కిలోల వార్‌హెడ్‌తో ప్రత్యర్థిపై దాడి చేయగలవు. ఈ డ్రోన్ నమూనాలు ఇప్పటికే చైనా నుంచి రష్యాలకు చేరినట్లు తెలుస్తోంది. ఇందుకు ఆధారాలుగా భావిస్తున్న అయిదు పత్రాలు కూడా రష్యాకు చేరుకొన్నాయి. జి1 డ్రోన్ల బ్లూప్రింట్ల ఆధారంగా చైనా నిపుణులు మార్పులు చేసి జి3 మోడల్‌ను తయారు చేసినట్లు భావిస్తున్నారు. అంతేకాదు కూపోల్, టిఎస్‌కె వెక్టారో, రెడ్‌లెపస్ సంస్థలు సంయుక్తంగా రష్యా, చైనా డ్రోన్ రీసెర్చి సెంటర్‌ను కాష్గర్ స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇది షింజి యాంగ్ ప్రావిన్స్‌లో ఉంది.



## 92వ యేట అడుగిడిన మాజీ ప్రధాని మన్మోహన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** మాజీ ప్రధాని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మన్మోహన్ 92వ సంవత్స రంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ప్రధానిమోడీ ఆయనకు జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరింత సుదీర్ఘ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నట్లు మోడీ పేర్కొన్నారు. 2004 నుంచి 2014 మధ్య కాలంలో మన్మోహన్‌సింగ్ భారత ప్రధాన మంత్రిగా యుపిఎ హయాంలో కొనసాగారు. పివినరసింహారావు ప్రభుత్వంలో అంటే 1991-96 మధ్యకాలంలో ఆయన ఆర్థికమంత్రిగా పనిచేసారు. సరళీకృత ఆర్థిక సంస్కరణలు పివి హయాంలోనే ఆర్థికమంత్రి మన్మోహన్‌సింగ్ అమలుచేసిన సంగతి తెలిసిందే. అలాగే మాజీ ప్రధానికి కాంగ్రెస్ శ్రేణులు కూడా శుభాకాంక్షలు తెలిపాయి. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్‌గాంధీ, సోనియా గాంధీ, వేణుగోపాల్ ఇతర నాయకులు కూడా పీవీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కంగనా ధోరణి పార్టీకి ఇబ్బందికరమే!

## ఎంపి వైఖరిని తప్పపడుతున్న బిజెపి నేతలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** హిమాచల్ ప్రదేశ్ మండి ఎంపి కంగనా రనౌత్ వ్యవహారశైలిని ఆమె పార్టీ నాయకులే విమర్శిస్తున్నారు. మూడు రైతు చట్టాలపై ఆమెచేసిన వ్యాఖ్యలు పార్టీకి కూడా ఇబ్బందికరంగా మారాయి. భారీ ఎత్తున రైతుల నిరసనలు కూడా ఎదురయ్యాయి. మండి ఎంపికి ప్రభుత్వంనుంచి కూడా కొంత మందలింపులు వచ్చాయి. అయినా కూడా ఆమె తన వైఖరి మార్చుకోలేదని పార్టీ నాయకులు చెపుతున్నారు. పంజాబ్‌లో ఆమె వ్యాఖ్యల వల్ల బిజెపి ప్రతిష్ఠకు మచ్చ ఏర్పడిందని చెప్పారు. ఆమె చేసున్న వ్యాఖ్యలు పార్టీ వైఖరిని స్పష్టంచేస్తున్నట్లుగా ఉన్నాయని, ఆమెచేస్తున్న ప్రకటనలు అశాస్త్రీయంగా ఉన్నాయని, అసంబద్ధంగా ఉన్నాయని, స్థిరత్వం లేదని బిజెపి నేతలు విమర్శలు కురిపిస్తున్నారు. అయితే కొంతమేర క్షమాపణలుచెప్పినప్పటికీ పంజాబ్‌లో పార్టీకి జరగాల్సిన నష్టం జరుగుతుందన్న ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

పార్టీప్రతినిధి జైవీర్ షెర్గిల్ మాట్లాడుతూ రనౌత్ నిరాధారమైన, అశాస్త్రీయ వ్యాఖ్యలవల్ల ప్రధాని మోడీకి పంజాబ్‌తో ఉన్న బంధాన్ని వేరు చేయలేదని వ్యాఖ్యానించారు. కంగనా రనౌత్ వ్యాఖ్యలపట్ల పార్టీ దూరంగా ఉండటం కొంతమేలు చేసిందని, ఒక పంజాబీగా కంగనా నిరాధారమైన అశాస్త్రీయ ప్రకటనలుచేయడాన్ని వ్యతిరేకిస్తానని, సిక్కు మతస్తులపైనా ఆమె ఇదేరకమైన వ్యాఖ్యలు చేసారని, వీటివల్ల పంజాబ్‌లో పార్టీపరంగాచేసిన మంచిపనులకు రైతులనుంచి ఇప్పటికే నష్టం కలిగిందని, సంక్షేమాధారిత, అభివృద్ధికారక పనులు చేసామని అయితే ఇలాంటి అసంబద్ధ వ్యాఖ్యలవల్ల ఇపుడు పంజా బ్‌లోను, హర్యానా ఎన్నికల పరంగా కూడా నష్టం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పంజాబీ వ్యక్తిగా పంజాబ్‌పై ఆమె చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. పంజాబ్‌తో మోడీకి విడదీయ లేని బంధం ఉందని, అది ఎవ్వరూ కాదనలేని వాస్తవమని అన్నారు. అయితే కొందరుచేస్తున్న బాధ్యతా రాహిత్య ప్రకటనల వల్ల నష్టంజరుగుతోందని షెర్గిల్‌చెప్పారు. మరో బిజెపి ప్రతినిధి గౌరవ్ భాటియా మాట్లాడుతూ రనౌత్ వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని రైతు బిల్లులపై ఆమె వ్యాఖ్యలు ఎంతమాత్రం ప్రభావం చూపించబోవని అన్నారు. కేంద్రం ఉపసంహరించిన రైతు బిల్లులపై బిజెపి ఎంపి కంగనా రనౌత్ వ్యాఖ్యలు ఇపుడు వైరల్ అవుతున్నాయి.

అయితే ఇవి కేవలం ఆమె వ్యక్తిగత ప్రకటనలని పార్టీకి నరేంద్రమోడీ ఎన్డీయే ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదని అన్నారు. వ్యాఖ్యలపై కంగనాకూడా స్పందించింది. తాను కేవలం నటి మాత్రమే కాదని, బిజెపి కార్యకర్తనని, అందులోను ఎంపినని చెపుతూ ఇకపై బాధ్యతాయుతంగా వ్యవహరిస్తానని సమర్థించుకుంది. ఇప్పటికే ఒకపర్యాయం బిజెపి రనౌత్‌ను మందలించింది. కేంద్రం పటిష్టమైన చర్యలు తీసుకోనట్లయితే బంగ్లాదేశ్ పరిస్థితుల్లాగే భారత్‌లో ఉండేవని ఆమె వ్యాఖ్యలుచేసారు.

అలాగే ఇపుడు ఆమె నిర్మించి దర్శకత్వం వహించి తీసిన ఎమర్జెన్సీ చిత్రం కూడా ఇబ్బందుల్లోపడింది. ఇప్పటికీ సెన్సార్ అనుమతి పత్రం రాలేదు. సిక్కుల ప్రతిష్ఠను దెబ్బతీసారని, సిక్కు మతస్తులపైనా, ఆ మతంపైనా తప్పుడు ఆరోపణలుచేసిన సంఘటనలు చిత్రంలో ఉన్నాయంటూ ఫిర్యాదులు రావడంతో సెన్సారు బోర్డునుంచి ఇప్పటికీ ఆ చిత్రానికి విముక్తి అభించలేదు.

## భద్రతా మండలిలో భారత్‌కు స్థానం ఉండాలి : ఫ్రాన్స్

**ప్యారిస్, సెప్టెంబరు 26:** ఐక్యరాజ్యసమతి భద్రతా మండలిలో (యుఎన్‌ఎస్‌సి) శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు అంతర్జాతీయంగా మరింత మద్దతు లభిస్తోంది. ఈ క్రమంలో ఫ్రాన్స్ కూడా ఇదే విషయాన్ని వెల్లడించింది. పరిస్థితులకు తగిన విధంగా కాలానుగుణంగా భద్రతా మండలి మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని.. భారత్ వంటి దేశాలకు తప్పనిసరిగా చోటు కల్పించాలని సూచించింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్షోభాలను, ఘర్షణలను పరిష్కరించడం ఐరాసకు పెను సవాలుగా మారిందని వార్తలు వినిపిస్తున్న వేళ ఫ్రాన్స్ ఈ విధంగా వ్యాఖ్యానించింది. 'భద్రతా మండలి విస్తరణకు ఫ్రాన్స్ అనుకూలం. భారత్, జర్మనీ, జపాన్, బ్రెజిల్‌లకూ శాశ్వత సభ్యత్వం ఉండాలి. ఆఫ్రికా నుంచి రెండు దేశాలకు ప్రాతినిధ్యం కల్పించాలి' అని ఫ్రాన్స్ ప్రెసిడెంట్ ఇమాన్యుయేల్ మెక్రాన్ పేర్కొన్నారు. ఐరాస సర్వసభ్య సమావేశాల్లో ప్రసంగించి ఆయన.. యుఎన్‌ఎస్‌సి సమర్థతను పునరుద్ధరించడానికి కేవలం ఈ మార్పులు సరిపోవన్నారు. యుఎన్‌ఎస్‌సి అవలంభిస్తున్న విధానాల్లో మార్పులు రావాల్సిన అవసరం ఫ్రాన్స్ అధ్యక్షుడు అభిప్రాయపడ్డారు. సామూహిక నేరాల కేసులో వీటో అధికారాలకు పరిమితులు. శాంతిని నెలకొల్పేందుకు అవసరమైన వ్యూహాలపై దృష్టి పెట్టడంవంటి మార్పులు అనివార్యమన్నారు. క్షేత్రస్థాయిలో కార్యాచరణ చేపట్టేందుకు తగి సమయం ఆసన్నమైందని మెక్రాన్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్‌దేశాలు భద్రతా మండలిలో శాశ్వతసభ్యత్వం కలిగిఉన్న విషయం తెలిసిందే.

## ఒకే ఒక్క పరిష్కారం.. హెజ్బుల్లా అంతం -ఇజ్రాయెల్

**జెరూసలెం, సెప్టెంబరు 26:** పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు ఏ మాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. హెజబొల్లాను అంతం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ గగతల దాడులు చేస్తోంది. క్షిపణులు, రాకెట్లతో విరుచుకుపడుతోంది. లెబనాన్ సరిహద్దుల్లో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటి వరకు 600 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. సుమారు 5 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. పరిస్థితి తారస్థాయికి చేరిన నేపథ్యంలో అగ్రరాజ్యం అమెరికాతో పాటు, ఫ్రాన్స్ జోక్యం చేసుకున్నా ఫలితం కనిపించడంలేదు. అమెరికా, ఫ్రాన్స్ 21 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనను ఇజ్రాయెల్ తిరస్కరించింది. హెచ్‌బొల్లాను అంతం చేయడం ద్వారా మాత్రమే ఉత్తర సరిహద్దుల్లో చోటు చేసుకున్న సమస్యకు ఒకే ఒక్క పరిష్కారం ఉంది. అదే హెచ్‌బొల్లాను అంతం చేయడం అని ఇజ్రాయెల్ రెవెన్యూశాఖ మంత్రి స్మోట్రిచ్ వెల్లడించారు.

# షేక్ హాసీనాను దించేయడం వెనుక కుట్ర

## బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి యూనస్ వ్యాఖ్య



**వాషింగ్టన్, సెప్టెంబరు 26 :** బంగ్లాదేశ్‌ను రిజర్వేషన్ల వ్యవహారం అగ్నిగుండంలా మార్చడంతో షేక్ హాసీనా ప్రధానమంత్రి పదవి నుంచి తప్పనిసరి పరిస్థితిలో దిగిపోయి పొరుగున్న భారత దేశంలో ఆశ్రయం పొందుతున్నారు. అయితే ఆమెను గద్దె దించేయడం ఓ ప్రణాళిక ప్రకారం జరిగిన కుట్రే అని ఆ దేశ తాత్కాలిక సారథి, నోబెల్ గ్రహీత మహ్మద్ యూనస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అగ్రరాజ్యం అమెరికా పర్యటనలో ఆయన పైవిధంగా స్పందించారు. బిల్ క్లింటన్ గ్లోబర్ ఇనిషియేటివ్ వార్షిక సమావేశంలో యూనస్‌ప్రసంగించారు. ఆ సమయంలో అక్కడ యుఎస్ ప్రెసిడెంట్ జో బైడెన్, మాజీ అధ్యక్షుడు బిల్‌క్లింటన్ ఉన్నారు.

మహ్మద్ యూనస్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. విద్యార్థి నేతలు బంగ్లాదేశ్‌కు నూతన రూపం తీసుకువచ్చారని ప్రశ్నించారు. షేక్ హాసీనాను పదవినుంచి దింపే కుట్ర వెనక ఎవరున్నారో వెల్లడి కాలేదు కానీ.. మహఫుజ్ అబ్దుల్లా పాత్ర ఉండొచ్చంటూ పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారమంతా అనుకోకుండా జరిగింది కాదని, ఓ ప్రణాళిక ప్రకారం జరిగిందని అన్నారు. ఇదిలా ఉండగా.. హాసీనాను గద్దె దించే కుట్రలో విదేశీ హస్తం ఉందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అందులో అమెరికా పేరు కూడా వినిపించింది. ప్రధాని పదవి నుంచి దిగిపోవడానికి ముందు మేలో హాసీనా చేసిన ప్రకటన కూడా అందుకు కారణమైంది. బంగ్లాదేశ్‌కు చెందిన సెయింట్ మార్టిన్ దీవిలో వైమానిక స్థావరం ఏర్పాటు చేసుకోవడానికి ఒక దేశానికి ఆమోదం తెలిపితే.. తన ఎన్నిక సజావుగా జరిగేటట్లు చేస్తానని ఆఫర్ వచ్చిం దన్నది దాని సారాంశం. ఒక్కసారిగా ఆ ప్రకటన ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అయితే అమెరికానే ఆ దేశం అయి ఉంటుందనే ప్రచారం జరిగింది. మరోపక్క.. అలాగే ఈ సంవత్సరం జనవరిలో జరిగిన బంగ్లాదేశ్ ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా సాగలేదని గతంలో అమెరికా విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది. ఇదిలా ఉంటే.. ప్రస్తుత తాత్కాలిక సారథి మహ్మద్ యూనస్‌కు తొలి నుంచి అగ్రదేశంతో సత్సంబంధాలు ఉన్నాయి.

# విస్తృత మార్పులతో పట్టాలెక్కనున్న కొత్త డబుల్‌డెక్కర్ రైళ్లు!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** రైలు ప్రయాణికులకు సురక్షిత, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు భారతీయ రైల్వే ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తున్నది. ఇప్పటికే పలు కొత్త రైళ్లను ప్రవేశపట్టింది. అందులో భాగంగానే తాజాగా డబుల్ డెక్కర్ రైళ్లలోనే భారీగా మార్పులు తీసుకురాబోతున్నది. త్వరలోనే ఈ రైళ్లను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నది. ప్రస్తుతం డబుల్ డెక్కర్ రైళ్లలో ప్రయాణికులు మాత్రమే వెళ్లే వీలుంది. ఇకపై ప్యాసింజర్లతో పాటు వస్తువులను కూడా చేరవేసేందుకు వీలు కల్పిస్తున్నది. ఈ రైళ్లను టూ ఇన్ వన్ రైళ్లుగా పిలుస్తున్నారు. నిజానికి, భారత్‌లో డబుల్ డెక్కర్ రైళ్లు నడుస్తున్నా.. వీటి సంఖ్య చాలా తక్కువ. వీటిలో ప్రస్తుతం ప్రయాణికులు మాత్రమే ప్రయాణిస్తున్నారు. సరకు రవాణాకు అవకాశం లేదు. అయితే, వీటిని రైల్వే ఆధునీకరిస్తున్నది. ఈ రైళ్లలో 20 బోగీలు ఉంటాయి. ఈ కొత్త డబుల్ డెక్కర్ రైలును కపుర్తలోని కోచ్ ఫ్యాక్టరీలో తయారుచేస్తున్నారు. రైలు ఎగువ కోచ్‌లో 46 మంది ప్రయాణికులు కూర్చునేలా సీటింగ్ ఏర్పాటు చేస్తారు. దిగువ బోగీలో ఆరుటన్నుల వరకు వస్తువులను రవాణా చేసేలా ఏర్పాట్లు చేస్తారు. అయితే, మూడు రైళ్ల డిజైన్లను రైల్వే బోర్డుకు నివేదించగా.. ఇందులో ఓ డిజైన్‌కు ఆమోదం లభించింది. ఒక్కో కోచ్ తయారీకి రూ. 2.70 కోట్ల నుంచి రూ. 3 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా. రైల్ కోచ్ ఫ్యాక్ట రీలో మొదటి కార్గో లైనర్ రైలును నిర్మిస్తు న్నారు.

ఈ డిజైన్ చాలా ప్రత్యేకంగా ఉంటుం దని అధికార వర్గాలు తెలిపాయి. ఈ రైలు పూర్తిగా ఎయిర్‌కండీషన్ ఉంటుందని, అన్ని రకాల వస్తువులను రవాణా చేసేలా రూపొం దించినట్లు పేర్కొనారు. త్వరలో ఈ విధమైన రైళ్లను రైల్వే శాఖ ప్రవేశపెట్టబోతున్నది.

## కేసుల విచారణపై సిబిఐకి అనుమతి రద్దు: సిద్ధరామయ్య

**బెంగళూరు, సెప్టెంబరు 26:** మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ (ముడా) కుంభకోణం ఇప్పుడు కర్ణాటక రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ నేపథ్యంలో కర్నాటక ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకుంది. సిబిఐకు కేసుల విచారణపై అనుమతిని రద్దు చేసుకుంది. కర్ణాటక న్యాయశాఖామంత్రి హెచ్ కె పాటిల్ మీడియాతో మాట్లాడుతూ- "సిబిఐను తప్పు దోవ పట్టిసారనే ఆందోళనతోనే సిబిఐను నియం త్రించటానికై ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని" పేర్కొన్నారు. గవర్నర్ అడిగినాసరే, తన అనుమతి లేకుండా, ఎటువంటి సమాచారాన్ని ఇవ్వకూడదని రాష్ట్ర ముఖ్య కార్యదర్శిని ఆదేశించింది. కానీ మంత్రివర్గం ఆదేశాల రద్దును తీర్మానించగా, గవర్నర్ ఆ తీర్మానాన్ని తోసిపుచ్చారు. ఈ విషయంగా సిఎం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినా ఎటువంటి ఫలితం పొందలేకపోయారు. సిద్ధ రామయ్యను ఈవిషయంగా విచారించేందుకు గవర్నర్ అనుమతించటం చట్టబద్ధమైన విషయమేనని ప్రత్యేక న్యాయస్థానం ఇంతకుముందు తీర్పునిచ్చింది. సిద్ధరామయ్య రోజురోజుకీ సమస్యల్లో కూరుకుపోతున్న సందర్భంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

# రూ.7 కోట్ల ప్రశ్నకు సమాధానం తెలిసినా గేమ్ నుంచి తప్పుకుని కోటి గెలుచుకున్న యువకుడు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:** 'కౌన్ బనేగా కరోడ్‌పతి' పరిచయం అక్కర్లేని టివి షో. ఎన్నో సీజన్ల నుంచి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కించుకుంటున్న ఈ షో తాజాగా 16వ సీజన్ నడుస్తోంది. ఇందులో 22 ఏళ్ల కుర్రాడు చందర్ ప్రకాశ్ సంచలనంసృష్టించాడు. ఏకంగా రూ.కోటి గెలుచుకున్నాడు. ఈ సీజన్‌లో రూ.కోటి గెలిచిన తొలి కంటెస్టెంట్ ఇతడే కావడం విశేషం. అయితే రూ. 7 కోట్ల ప్రశ్నకు సమాధానం తెలిసినప్పటికీ రిస్క్ తీసుకోకుండా గేమ్ నుంచి క్విట్ అయ్యాడు. బాలీవుడ్ నటుడు అమితాబ్‌బచన్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ షోలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన కంటెస్టెంట్ చందర్ ప్రకాశ్ రూ.కోటి ప్రశ్నకు చేరుకున్నాడు. ఏ దేశంలో అతి పెద్ద నగరం దాని రాజధాని కాదు కానీ.. శాంతి నివాసం అనే అరబిక్ పేరుతో ఆ నగరం ఓ పోర్టును కలిగి ఉంది అని వ్యాఖ్యాత అమితాబ్ ప్రశ్న అడిగారు. ఇందులో చందర్‌ప్రకాశ్ డబుల్ డిప్ లైఫ్‌లైన్‌ను ఉపయోగించుకుని ఆప్షన్ సి టాంజానియాను ఎంచుకున్నాడు. అది సరైన సమాధానం కావడంతో రూ.కోటి గెలుచుకున్నట్లు బిగ్ బి ప్రకటించాడు. వెంటనే షోలో ఉన్నవారంతా చప్పట్లతో అతడిని అభినందించారు. అమితాబ్ సీట్లో నుంచి లేచి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నాడు. రూ.కోటితో పాటు అతడు ఓ కారును కూడా బహుమతిగా అందుకున్నాడు. ఆతర్వాత చందర్ ప్రకాశ్ రూ.7 కోట్ల ప్రశ్నకు చేరుకున్నాడు.



1587లో ఉత్తర అమెరికాలో ఇంగ్లీష్ దంపతులకు జన్మించిన మొట్టమొదటి బిడ్డ ఎవరు? అని అమితాబ్ ప్రశ్నించారు. దీనికి ప్రకాశ్‌కు జవాబు తెలియకపోవడంతో పాటు అప్పటికే లైఫ్‌లైన్‌నుఅన్ని వినియోగించుకోవడంతో తప్పనిపరిస్థితుల్లో షో నుంచి క్విట్ అయ్యాడు. ఆ తర్వాత అమితాబ్ సరదాగా ఆ ప్రశ్నకు సమాధానం ఊహించమని అడిగారు. అతడు ఆప్షన్ ఎ వర్జీనియాడేర్ అని చెప్పగా అదే సరైన జవాబు అని బిగ్‌బి తెలిపారు. 22 ఏళ్ల ప్రకాశ్ స్వస్థలం జమ్ముకశ్మీర్.

## 21మంది విద్యార్థినులపై లైంగిక వేధింపులు

### వార్డెన్‌కు మరణశిక్ష, హెడ్మాస్టర్, టీచర్‌లకు 20 యేళ్ల జైలుశిక్ష

**గువాహతి, సెప్టెంబరు 26:** అరుణాచల్‌ప్రదేశ్‌లో కొంతకాలం క్రితం వెలుగుచూసిన అత్యాచారం కేసులో పోక్సో ప్రత్యేక న్యాయస్థానం కీలక తీర్పు చెప్పింది. సుమారు 21 మంది విద్యార్థులపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో హాస్టల్ వార్డెన్‌కు మరణశిక్ష విధించింది. ఇదే కేసులో మాజీ ప్రధానోపాధ్యాయుడితోపాటు మరో టీచర్‌కు 20 ఏళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఒక ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో లైంగిక దాడుల సంఘటన 2022లో వెలుగులోకి వచ్చింది. తన 12 ఏళ్ల కవల కుమార్తెలను హాస్టల్ వార్డెన్ లైంగికంగా వేధిస్తున్నాడని ఒక తండ్రి ఫిర్యాదు చేసాడు. మరికొందరు బాధుతులు కూడా ఇలాంటి ఆరోపణలు చేయడంతో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసింది. దాంతో వార్డెన్ అరాచకాలు బయటపడ్డాయి. 2014-22 మధ్యకాలంలో 21 మంది మైనర్లపై ఆతడు లైంగిక దాడులు వేధింపులకు పాల్పడినట్లు వెల్లడయింది. బాధితుల్లో ఆరుగురు బాలురు కూడా ఉన్నారు. వీరు ఆరేళ్లనుంచి 14 ఏళ్లలోపువారే. ఈ కేసుకు సంబంధించి గత ఏడాది జులైలో దాఖలుచేసిన అభియోగపత్రంలో అనేక విషయాలు బయటపడ్డాయి. లైంగిక దాడికి పాల్పడేముందు బాధితులకు వార్డెన్ మత్తుమందు ఇచ్చేవాడు.

ఈ విషయాలు బయటకు చెప్పకూడదని బెదిరించేవాడు. ఈ క్రమంలో ఆరుగురు బాధజతులు ఆత్మహత్యకుకూడా ప్రయత్నించారు. వార్డెన్ ఆగడాలగురించి ఒక మహిళా టీచర్‌కు బాధిత చిన్నారులు చెప్పినప్పటికీ పైఅధికారుల దృష్టికి ఆమె తీసుకెళ్లలేదని దర్యాప్తులో వెల్లడిఅయింది. విచారణ జరిపిన పోక్సో న్యాయస్థానం వార్డెన్‌కు మరణశిక్ష విధించగా మాజీ ప్రధానోపాధ్యాయుడితోపాటు మరో మహిళా టీచర్‌కు 20 ఏళ్లచొప్పున జైలు శిక్ష విధించింది.

## డిక్లరేషన్ సాంప్రదాయాన్ని జగన్ పాటిస్తే బాగుంటుంది!

విశాఖపట్నం, సెప్టెంబర్ 25(ప్రభాతవార్త

మాజీముఖ్యమంత్రి జగన్ దేవుడి జోలికి వెళ్తే ఏమైందో గత ఎన్నికల్లో మీరంతా చూశారు. మనం ఏమతానికి చెందిన వారమైనా అన్నిమతాలను గౌరవించాలి. మేం చర్చి, మసీదులకు వెళ్లినపుడు వారి మత విశ్వాసాలకు అనుగుణంగా నడుచుకుంటాం. తిరుమల వెళ్తానంటున్న జగన్ డిక్లరేషన్ ఇచ్చే సాంప్రదాయాన్ని పాటిస్తే బాగుంటుందని రాష్ట్ర విద్య, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శ్రీకాకుళంలో స్కూలు పరిశీలన అనంతరం లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ... తిరుమల లడ్డూ నాణ్యతాలోపంతోపాటు అనేక సమస్యలను భక్తులు యువగళం పాదయాత్రలో నా దృష్టికి తెచ్చారు. అధికారంలోకి వచ్చాక టిటిడిని ప్రక్షాళన చేయాలని ఈఓకు చెప్పాం. నెయ్యి సరఫరా చేసే కంపెనీ టర్నోవర్ 250 కోట్లు ఉండాలన్న నిబంధనను వైవి సుబ్బారెడ్డి రూ.150కోట్లకు తగ్గిస్తూ ఎందుకు సవరించారు? తిరుమలలో జరిగిన అవకతవకలపై నిగ్గు తేల్చేందుకు కమిటీ వేశాం. ఆ కమిటీ విచారణలో వాస్తవాలు బయటకు వస్తాయి. ఇప్పుడు తిరుమల లడ్డూ క్వాలిటీ బాగుందని వైసిపి ప్రజాప్రతినిధులు కూడా చెబుతున్నారు.

**జగన్ మాదిరి మేం పారిపోయే వ్యక్తులం కాదు!**

సూపర్ సిక్స్ పథకాల అమలుపై విలేకరుల ప్రశ్నలకు లోకేష్ సమాధానమిస్తూ జగన్ లా మేం పారిపోయే వ్యక్తులం, కాదు. ఇప్పటికే పెన్షన్లు, మెగా డిఎస్సీ హామీలను అమలు చేశాం. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామని ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రకటించారు. పథకాల అమలుపై మాకు చిత్తశుద్ధి ఉంది. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. జగన్ లా పరదాలు కట్టుకుని మేం తిరగడంలేదు. తప్పు చేయకపోతే వారు ఎందుకు భయపడ్డారు? ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలమధ్య ప్రజావేదిక నిర్వహిస్తున్నారు.

**సాక్షి చదివినా,చూసినా ఆరోగ్యానికి హానికరం**

సాక్షి చదివినా, చూసినా ఆరోగ్యానికి హానికరం. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ చేయబోమని కేంద్రమంత్రి కుమారస్వామి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టంగా చెప్పారు. ప్రైవేటీకరణ లేదని నేను, మా ఎమ్మెల్యేలందరం నిన్న స్పష్టంచేశాం. విశాఖ ఉక్కును బతికించడం కోసం నిధులు మంజూరు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. వైసిపి నాయకులు ఎందుకు కంగారు పడుతున్నారో అర్థం కావడం లేదు. ఇటీవల వరదలు సంభవించిన సమయంలో కష్టకాలంలో ఉన్న ప్రజలకు మేం అండగా నిలబడ్డాం. జగన్ ప్రజాధనంతో 2 బుల్లెట్ ప్రూఫ్ కార్లు కొనుక్కున్నారు కానీ ఏ నాడు జనం ముందుకు వెళ్లలేదు. ఎవరు అసలైన ప్రజానాయకులో రాష్ట్రప్రజలకు అర్థమైందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**రెడ్ బుక్ పని ఇప్పటికే ప్రారంభమైంది**

గత ప్రభుత్వ హయాంలో యూనివర్సిటీలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చారు. వారి హయాంలో ఆయా వర్సిటీల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ చెప్పారు. రెడ్ బుక్ పై వస్తున్న విమర్శలకు మంత్రి సమాధానమిస్తూ... ఎవరైతే చట్టాన్ని ఉల్లంఘించారో వారికి శిక్ష తప్పదని నేను చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నా. ఆ ప్రకారం ఇప్పటికే రెడ్ బుక్ అమలు ప్రారంభమైంది. చట్టాన్ని అతిక్రమించి తప్పు చేసిన వారిని వదిలేది లేదు. ఇందులో భాగంగా ఐపిఎస్ లు కూడా సస్పెండ్ అయ్యారు. రైట్ ప్లేస్ లో రైట్ పర్సన్ ఉండాలన్నదే మా ప్రభుత్వ అభిమతమని లోకేష్ స్పష్టం చేశారు.

**విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిన వైసిపి ప్రభుత్వం**

గత అయిదేళ్లలో వైసిపి ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టుపట్టించింది. ఫలితంగా ప్రభుత్వపాఠశాలల్లో 9లక్షలమంది విద్యార్థులు తగ్గిపోయారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రస్తుతం మా ముందున్న లక్ష్యం. ఇందుకోసం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నాం. ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలు రూ.2500 కోట్లు, గుడ్లు, చిక్కీలకు 200 కోట్లు బకాయిలు పెట్టి వెళ్లారు. అన్నింటినీ తీర్చుకుంటూ వస్తున్నాం. జగన్ ధ్వంసం చేసిన విద్యావ్యవస్థను ఒక పద్ధతి ప్రకారం బాగుచేస్తాం. అందులో భాగంగానే తాను జిల్లాల పర్యటనకు వెళ్లినపుడు ఒకరోజు పూర్తిగా స్కూళ్ల పరిశీలనకు కేటాయిస్తున్నాను. వాస్తవాలను తెలుసుకోవడానికి స్కూళ్లను తనిఖీ చేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాల మెరుగుదలకు మౌలిక సదుపాయాల కల్పనతోపాటు తల్లిదండ్రులు, టీచర్లు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం వహించాలి. ఇందుకోసం పేరెంట్ %-%టీచర్స్ సమావేశాలు నిర్వహిస్తాం. ముఖ్యమంత్రి నుంచి వార్డు మెంబరు వరకు అందరం ఈ సమావేశాలకు హాజరై పాఠశాలల మెరుగుదలకు వారి సలహాలు తీసుకుంటాం. పాతర్లపల్లిలో నిర్మాణంలో ఉన్న నాడు-నేడు స్కూలు గోడకూలి విద్యార్థి మృతిచెందిన ఘటనపై అధికారుల నుంచి నివేదిక కోరాం. నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని లోకేష్ చెప్పారు.

## వచ్చే ఏడాది నుంచి ప్రతి క్లాసుకు ఒక టీచర్ విధానం

విశాఖపట్నం, సెప్టెంబర్ 25(ప్రభాతవార్త

వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వ స్కూళ్లలో ప్రతి క్లాసుకు ఒక టీచర్ విధానాన్ని అమలు చేస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. శ్రీకాకుళం ఎచ్చెర్ల వీధిలోని మున్సిపల్ కార్పొరేషన్ ఎలిమెంటరీ స్కూలులో మంత్రి నారా లోకేష్ గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. 1నుంచి 5వ తరగతి విద్యార్థుల తరగతి గదులను మంత్రి పరిశీలించారు. పలు ప్రశ్నలు అడిగి విద్యార్థుల చదువు కొనసాగుతున్న తీరుపై వాకబు చేశారు. మీకు ఇష్టమన సబ్జెక్ట్ ఏమిటని ప్రశ్నించినపుడు ఇంగ్లీషు, ఈవిఎస్ సబ్జెక్టులని విద్యార్థులు చెప్పారు. స్కూలులో మధ్యాహ్న భోజనం ఎలా ఉంది? అమ్మ,నాన్నలు ఏం చేస్తున్నారు? యూనిఫాం, బ్యాగ్స్ బాగున్నాయా? తదితర ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల వర్క్ బుక్‌ను పరిశీలించిన మంత్రి చిన్నారుల హ్యాండ్ రైటింగ్ బాగుందని కితాబిచ్చారు. హ్యాండ్ రైటింగ్ మెరుగుదల కోసం కాపీ రైట్ బుక్స్ రాయిస్తున్నామని టీచర్లు చెప్పగా, వారిని అభినందించారు. రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో ఇదే విధానాన్ని అమలుచేసే అంశాన్ని పరిశీలిస్తామని లోకేష్ చెప్పారు. మధ్యాహ్న భోజనంపై స్థానిక ఆహారంపై విద్యార్థులు మక్కువ చూపుతున్నందున, వాటిని మెనూలో చేర్చే అంశాన్ని పరిశీలించాల్సిందిగా అధికారులకు సూచించారు.

**టీచర్‌గా మారిన మంత్రి లోకేష్**

స్కూలు తనిఖీ సందర్భంగా మంత్రి లోకేష్ టీచర్‌గా మారి విద్యార్థుల ఐక్యూ టెస్ట్ చేశారు. పలు వస్తువుల పేర్లను ఇంగ్లీషులో అడిగి తెలుగులో సమాధానాలు రాబట్టారు. చిన్నారులు హుషారుగా సమాధానాలివ్వడం, అల్లరి చేస్తూ కేరింతలు కొట్టడంపై మంత్రి లోకేష్ ఆనందం వ్యక్తంచేశారు. అబ్బాయిలు క్లాస్ రూమ్ తలుపు విరగ్గొట్టారని ఒక బాలిక చెప్పడంతో... మీరు రౌడీల మాదిరి ఉన్నారురా అంటూ సరదాగా వారితో చమత్కరించారు. చిన్నప్పుడు తాను కూడా అల్లరి చేసేవాడినని చెప్పారు. విద్యార్థులకు ఏంకావాలని అడిగినపుడు బెంచీలు కావాలని చెప్పడంతో త్వరలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి, ముఖ్యంగా అమ్మను బాగా చూసుకోవాలని చెప్పారు. అలాగే చేస్తామంటూ విద్యార్థులు మూకుమ్మడిగా సమాధానమిచ్చారు. విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిట్స్ బాగున్నాయని అన్నారు.

**టీచర్లు, ఎంఇఓతో మంత్రి సమావేశం**

తరగతి గదుల పరిశీలన అనంతరం టీచర్లు, ఎంఇఓ, స్కూలు సిబ్బందితో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. ప్రభుత్వ స్కూళ్లపై అవగాహన కోసమే తాను ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ స్కూలు నిర్మాణం జరిగి వంద సంవత్సరాలు అయిందని టీచర్లు చెప్పగా, మంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కొన్ని తరగతి గదులు శిథిలావస్థకు చేరుకున్నాయని, తామే స్వంతగా రూ.50వేలు ఖర్చుచేసి చిన్నచిన్న మరమ్మతులు చేయించినట్లు చెప్పారు. నాడు-నేడు ఫేజ్ -1, ఫేజ్ -2 లో తమ స్కూలుకు ఎటువంటి నిధులు విడుదల కాలేదన్నారు. వర్షం వచ్చినపుడు తరగతి గదుల్లోకి నీరు వస్తోందని, మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని కోరారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ స్కూళ్లలో తొలుత కనీస మౌలిక సదుపాయాలు కల్పించి, తర్వాత అన్నింటినీ ఒకేలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ స్కూలులో అటెండెన్స్, ఫలితాలు బాగున్నాయని మంత్రి సంతృప్తి వ్యక్తంచేశారు. జీతంసరిగా అందడంలేదని ఆయా చెప్పగా, అటువంటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంఇఓను ఆదేశించారు.

**ప్రమాణాలను మెరుగుదలకు భాగస్వామ్యం వహించండి**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాల మెరుగుదలకు కలెక్టర్ నుంచి టీచర్ వరకు అందరూ భాగస్వామ్యం వహించాలని కోరారు. రాబోయే అయిదేళ్లలో దేశంలోనే ఆదర్శంగా ఎపి స్కూళ్లను తీర్చిదిద్దుతామని తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత చర్యలకారణంగా పలు తప్పులు జరిగాయని, ఈసారి అలాంటివి చోటుచేసుకోకుండా ప్రణాళికాబద్ధంగా సంస్కరణలు అమలు చేస్తామని అన్నారు. ప్రభుత్వపాఠశాలల్లో పరిస్థితులన్నింటినీ ఒకేసారి మార్చడం సాధ్యం కాదని చెప్పారు. స్కూళ్లలోని మౌలిక సదుపాయాల వాస్తవ చిత్రాలను ఎప్పటికప్పుడు డ్యాష్ బోర్డులో అప్ లోడ్ చేయాలని ఎంఇఓను ఆదేశించారు. ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేసి నాణ్యత పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా స్కూళ్లలో నాణ్యత పెంచేందుకు టీచర్ల సలహాలు తీసుకున్నారు. సబ్జెక్టులవారీగా బోధనకు స్కూల్ అసిస్టెంట్లు తక్కువగా ఉన్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. ఇటీవల వర్క్ అడ్జస్ట్ మెంట్ ద్వారా కొన్నింటిని సరిచేశామని, వచ్చే ఏడాది మరింత పకడ్బందీగా అమలుచేస్తామని చెప్పారు. మంత్రి లోకేష్ వెంట ఎమ్మెల్యే గొండు శంకర్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ఉన్నారు.

## వైట్ కాలర్ నేరస్తుడికి రిమాండ్

### రూ.75కోట్ల కుంభకోణం కేసులో అరెస్టు

విశాఖక్రైమ్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

గొలుసు కట్టు వ్యాపారం పేరుతో ఏజెంట్లను నియమించి ప్రజల వద్ద నుంచి రూ.75కోట్ల వసూలు చేసి కుచ్చుటోపి పెట్టిన గాజువాక కు చెందిన నాదెండ్ల శ్రీనివాస్ (52) ను గురువారం రిమాండ్ కు తరలించారు దీనికి సంబందించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. గాజువాకకు చెందిన శ్రీనివాసరావు ఎస్ఎస్ఆర్ ట్రేడర్స్ డీల్ శేఖర్ పేరుతో వాట్సాప్ బృందం ఏర్పాటు చేసి గొలుసుకట్టు నేరానికి తెరలేపాడు వివిధ పథకాలు అంటూ 360మంది ప్రజలను నమ్మించి వారానికి పేమెంట్ల చొప్పున నెలకు 10శాతం వడ్డి ఇచ్చే విధంగతా ప్రజలను నమ్మబలికాడు. మొదట్లో పేమేంట్ల చొప్పున నెలకు 10శాతం వడ్డీ ఇచ్చే విధంగా ప్రజలను నమ్మబిలికాడు.మొదట్లో పేమేంట్లు బాగానే ఇస్తూ సరిగ్గా కొన్ని కోట్లు వచ్చేసరికి రేపు ఎల్లుండి అంటూ బోర్డ తిప్పేయడం తో బాదితులు లబోధిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు 420సెక్షన్‌తో పాటు వివిధ సెక్షన్ ల కింద కేసు నమోదు చేసి నిందితుడ్ని సోమవారం అరెస్ట్ చేసి విచారించగా పథఖం ప్రకారం ఈ నేరం చేసినట్లు ఒప్పుకోవడంతో విశాఖపట్నం జిల్లా కోర్టు 14రోజులు రిమాండ్ విధిస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది. ఇటువంటి వైట్ కాలర్ నేరాలకు బలవ్వవద్దూ అంటూ పోలీసులు ప్రజలకు అవగాహన కలి ప్తిస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి భయభ్రాంతులకు గురికాకుండా ఇటువంటి వైట్ కాలర్‌నేరగాళ్ళు ఎదురైతే 7995095799కి నేరుగా ఫిర్యాదు చెయ్యవచ్చని నగర సిపి శంఖాబ్రత బాగ్చి తెలిపారు.

## అచ్చంనాయుడికి విజయసాయిరెడ్డి కౌంటర్

7వ పేజీ తరువాయి..

లంకె పెడుతుంటావు నా విధేయత, కమిట్మెంట్ నిబద్ధతలపై జోకులు పేలుస్తున్నావు అది మంచి పద్ధతి కాదు తీరు మార్చుకోమని హితవు పలికారు. విజయసాయిరెడ్డి అనే నేను టీడీపీ అనే కులపార్టీ లో చేరేందుకు ప్రయత్నించానా...? అచ్చెన్నా.. నువ్వు ఎంత గట్టిగా అనుకున్నా... ఈజన్మకి నీ కోరిక తీరదయ్యా...! భ్రమల లోకంలో గెంతులేయాలనుకుంటే గో..ఆన్.. నిన్ను ఆపేదెవరు. జత ఎద్దులకంటే బలం ఉంది నీ ఒక్కడికి మేధో శక్తిని అడ్డం నిలువుకు మధ్య ఉండే తేడా తెలియక పోవడం వల్లే మీతో ఈ సమస్యంతా ..అంటూ చురకలంటించారు.

## విశాఖలో మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్

విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

విశాఖలో పర్యటిస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రెండో రోజు ఉదయం టీడీపీ పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి లోకేష్‌ను స్వయంగా కలిసి ప్రజలు తమ సమస్యలు విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తి ని పరిశీలించి సమస్యల పరిస్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

**వైసీపీ ప్రభుత్వంలో దళితుల హత్యలు దాడులపై సమగ్ర విచారణ జరపాలి..**

కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుల సమస్యలు పరిష్కారిం చాలని ఏపీ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ ప్రతినిధులు మంత్రి లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కాంట్రెక్టు విధానంలో డీఎంఈ, ఏపీవీవీపీ, డీపీహెచ, ఎన్‌హెచ్ఎం విభాగాలలో పనిచేస్తున్న నర్సులను రెగ్యులర్ చేయాలని వంద శాతం గ్రాస్ జీతం అమలు చేయాలని పరస్పర అంగీకార బదిలీలు అమలు చేయాలని బీమా అందించాలని కోరారు. జర్నలిస్టులకు 4సెంట్లు చొప్పున ఉచితంగా ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు రూ.10వేల పెన్షన్ సదుపాయం కరోనాతో మృతి చెందిన వారికి పరిహారం తదితర సమస్యలు పరిష్కరించాలని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. కోడూరు లో ఎక్స్‌సర్వీస్ మెన్ కోటాలో తమ తండ్రికి కేటాయించిన 5.22 ఎకరాల భూమిని వైకాపా అండతో ఆక్రమించారని విచారించి తగిన న్యాయం చేయాలని ఎస్ నాగమణి, జయలక్ష్మీ కోరారు. డీఎస్సీ 2008 నోటిఫికేషన్‌లో ఎంపికై నష్టపోయిన అభ్యర్థులకు తగిన న్యాయం చేయాలని ఏపీ వెలుగు టీచర్స్ ఫెడరేషన్ ప్రతినిధుకు విజ్ఞప్తి చేశారు. తమ పిల్లలకు ఎన్టీఆర్ విదేశీ విద్యా దీవెన బీసీ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ మంజూరు చేయాలని విద్యుత్ బిల్లు 300యూనిట్లు దాటిందనే నెపంతో గత వైసీపీ ప్రభుత్వంనిలిపివేసిన ఇంజనీరింగ్ డిగ్రీ విద్యార్థుల ఫీజు రీయింబెర్‌స మెంట్ బకాయిలు విడుదల చేయాలని విస్తృత దళిత సంఘాల ఐక్యవేదిక ప్రతినిదులుకోరారు ఎయిడెడ్ పాఠశాలలు కళా శాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని గత వైసీపీ ప్రభుత్వంలో దళితుల హత్యలు దాడులపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. డా.సుధాకర్ అంశం వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన డ్రైవర్ సుబ్రహ్మణ్యం కోడికత్తి శ్రీను, కిరణ్‌కుమార్ హత్య వంటి కేసులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమగ్ర దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. భర్త చనిపోయిన తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయడంతో పాటు జీవనో పాధి కల్పించాలని విశాఖకు చెందిన గంటిపిల్లి నూకరత్నం విజ్ఞప్తి చేశారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ కార్యాల యానికి పెద్దఎత్తున చేరుకున్న నేతలు, కార్యకర్తలును కలిసారు. వారితో కలిసి ఫోటోలు దిగారు.

## వరద బాధితులకు మంత్రి లోకేష్‌కి చెక్ అందజేసిన విద్యార్థులు

విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

వరద బాదితులకు మంత్రి లోకేష్‌కి చెక్ అందజేసిన విద్యార్థులు. విజయవాడ వరద బాధితులకు తమవంతు సహాయంగా కంచరపాలెం జాతీయ రహదారిలో ఉన్న గిరి పాస్ శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడి యం పాఠశాల విద్యార్థులు కిడ్డీ బ్యాంక్ నుంచి వసూలు చేసిన 25వేల రూపాయలు చెక్‌ను రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్‌కి జిల్లా టీడీపీ పార్టీ కార్యాలయంలో గురువారం పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు జె.అనురాధ ఉపాధ్యాయురాలు కవితా మహంతి మానస విద్యార్థులు అందజేశారు.

## జీఓ ఆసుపత్రులు తెలంగాణలో తొలి ఏ1 సహాయత వేరికోస్ వెయిన్ చికిత్స ప్రారంభం

విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



తెలంగాణలో ఆరోగ్య పరిరక్షణ రంగంలో కీలకమైన అభివృద్ధిగా జీఓ ఆసుపత్రులు తమ ప్రత్యేక కేంద్రం జీఓ వాస్కులర్ ఆసుపత్రిలో రాష్ట్రంలోనే తొలిసారి ఏ1-సహాయిత వేరికోస్ వెయిన్ చికిత్సను ప్రవేశపెట్టాయి. ఈ ఆధునిక చికిత్స ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శక్తిని ఉపయోగించి వేరికోస్‌వెయన్ సమస్యల నిర్వహణను మార్చుతుంది రోగులకు వేగంగా, సురక్షితంగా సమర్థవంతమైన చికిత్సను జీవో ఆసుపత్రులు తమ ప్రత్యేక కేంద్రం జీవో వాస్కులర్ ఆసుపత్రిలో రాష్ట్రంలోనే తొలిసారి ఏ1 సహాయిత వేరికస్ వెయిన్ సమస్యల నిర్వహణను మార్చుతుంది రోగులకు వేగంగా సురక్షితంగా సమర్థవంతమైన చికిత్సను అందిస్తుంది. జీవో వాస్కులర్ యొక్క ఏ 1 ఆధారిత వ్యవస్థ నిర్ధారణ ఖచ్చితత్వాన్ని పెంచుతుంది దీని ద్వారా వాస్కులర్ సమస్యలను ప్రారంభ దశలోగుర్తించడంలో సహాయపడుతుంది. శాస్త్రచికిత్స సమయంలో శాస్త్రచికిత్స వైద్యులకు రియల్ టైమ్ మార్గదర్శకత్వాన్ని అందించి ప్రమాదాలను తగ్గించి రోగుల వ్యాధి నొప్పిని తగ్గిస్తుంది ఇది వాస్కులర్ వైద్యంలో గణనీయమైన పురోగతిగా నిలుస్తుంది. జీఓ వాస్కులర్ ఆసుపత్రులో జరిగిన ప్రారంభ కార్యక్రమానికి ప్రముఖ వైద్య నిపుణులు ప్రముఖులు పారిశ్రామిక ప్రముఖులు హాజరయ్యారు. మాజీ మంత్రి జానా రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ సిహెచ అయ్యన్నపాత్రుడు కూడా హాజరై జీఓ ఆసుపత్రులు రాష్ట్రంలో వైద్య పరిశ్రమలో కొత్త ఆవిష్కరణలలో ముందుండి పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఈ ప్రారంభంతో జీవో ఆసుపత్రులు తెలంగాణ భారతదేశంలో వైద్య పరిష్కారాలను అందించడంలో తమ శక్తిని మరింత బలపరుస్తున్నాయి. జీవో వాస్కులర్ ఆసుపత్రి జీవో ఆసుపత్రలుల సమూహంలో భాగంగా రోగుల అభివృద్ధి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వాస్కులర్ చికిత్సలను అందించడంలో కట్టుబడి ఉంది ఏ1 అనుసంధానం సాంకేతిక ఆవిష్కరణలు దయతో కూడిన వైద్యం ద్వారా రోగుల అనుభవాన్ని , ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడంలో ఆసుపత్రి లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రపంచ స్థాయి వైద్య సేవలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం , రోగి ప్రథమ విధానంతో అందించడంలో కట్టుబడి ఉన్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ జీఓ వాస్కులర్ వంటి సౌకర్యాలతో జీఓ ఆసుపత్రులు వైద్య ఆవిష్కరణలలో కొత్త శిఖరాలను చేరుకుంటున్నాయి.

## వీఎంఆర్టిఏ అన్ని పార్కుల్లో నేడు ఉచిత ప్రవేశం

### పర్యాటక దినోత్సవం సందర్భంగా వీఎంఆర్టిఏ ప్రకటన

విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

విశాఖ మహానగర ప్రాంతం అభివృద్ధి సంస్థ విఎంఆర్‌డిఏ ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా శుక్రవారం వీఎంఆర్డిఏ ఆదీనంలో వున్న డావై యస్ ఆర్ సెం ట్రల్ పార్కు కైలాసగిరి తెలుగు మ్యూజియం పాత వుడా పార్క్ సబ్ మెరైన్ మ్యూజియం టియు 142,సీ హరియర్ మ్యూజియం మొదలగుసందర్శన స్థలాల్లో సందర్శకులకు ఉచిత ప్రవేశము ఉంటుందని వీఎంఆర్టిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్ తెలిపారు.

## 86వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం

గాజువాక, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

జీవీఎంసీ 86వ వార్డు రాసాలమ్మ కాలనీలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిసు ంతన్న ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి గురువారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిదిగా గాజువాక ఎమ్మెల్యే రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ గడిచిన వంద రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. కూటమి ప్రభుత్వం మీద రాష్ట్ర ప్రజలకు పూర్తి నమ్మకం ఏర్పడిందని అన్నారు గత ప్రభుత్వం తో పోల్చుకుంటే రాష్ట్రంలో ప్రజలకు పూర్తి స్వేచ్ఛ వాక్కు స్వాతంత్రము వచ్చిందన్నారు. ఈ కార్యక్ర మంలో వార్డు కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు, వార్డు తెలుగుదేశం నాయకులు నల్లూరి సూర్య నారాయణ మాడిశ కనకరాజు జనసేన నాయకులు గంధం వెంకట్రావు కాదా శ్రీను కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిల్డర్స్‌పై భారం మోపొద్దు...!.. మంత్రి లోకేష్‌కు బిల్డర్ల విజ్ఞప్తి

విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా బిల్డర్లకు భారం పడేలా మెమో ఉందని గత నెల 20న ప్రభుత్వం జారీ చేసిన ఈ మెమోపై ఏపీ ప్రభుత్వం దృష్టి సారించాలని పలువురు బిల్డర్లు కోరారు తణుకులో ఇటీవల వెలుగు చూసిన టీడీఆర్ కంభకోణాన్ని కూడా వారంతా గుర్తు చేశారు. అక్కడి మున్సిపాలిటీ అధికారులు కూడా బిల్డర్లకు ఇబ్బంది పెట్టేలా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు విశాఖలో పర్యటించిన ఏపీ మంత్రిలోకేష్ ను పలువురు బిల్డర్లు మంగళవారం నాడు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే తాము అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం జారీ చసిన మెమో వల్ల మరింత ఆర్థికంగా నష్టపోతామని బిల్డర్లు ఈ సందర్భంగా లోకేష్ దృష్టికి తెచ్చారు. ఇదే విషయమై తాము ఎమ్మెల్యేలు ఎంపీలతో పాటు మున్సిపల్ మంత్రి నారాయణ దృష్టికి కుడా తీసుకువెళ్తామన్నారు. అందుకు స్పందించిన మంత్రి లోకేష ఈ విషయమై ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయని బిల్డర్ల సమస్యల్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు వారిలో పీవీ ఆదినారాయణ, పి వెంకటమణి, పృధ్వీ, చాందీ, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మన్యం ధీరుడు సినిమా సక్సెస్ మీట్

### సందడి చేసిన చిత్ర బృందం



విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

ఈనెల 20వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన మన్యం వీరుడు సినిమా విజయవంతంగా అన్ని ధియేటర్లలో ప్రదర్శించడం దీనికి ప్రేక్షకులు ఆధర అభిమానాలు ఉండడం చిన్న సినిమాలకు ఇది ఊపిరి పోసి నట్లు అయ్యింది అని హీరో, నిర్మాత ఆర్ వివిఆర్ సత్యనారాయణ అన్నారు. సక్సెస్ వేడుకల్లో భాగంగా చిత్ర యూనిట్ మద్దిలపాలెం లోని సిఎంఆర్ ఐనాక్స్ లో సందడి చేశారు దర్శకుడు డెక్కల నరేష్ మాట్లాడుతూ సినిమా తీస్తున్నప్పుడు మేము పడ్డా కష్టమంతా ప్రేక్ష కులు చూపిస్తున్న ఈ ఆదరణతో మాకు నూట ఉత్తేజాన్ని నింపిందని అన్నారు. చక్కని పాటలతో దేశభక్తి రంజికంగా పాటలు చిత్రీకరిం చడంతో స్వయంగా సత్యనారాయణ గాత్రంలో ఆ పాటలు నేచురల్ గా వచ్చాయని ఇవి సినిమా విజయవంతం అవ్వడానికి దోహదప డ్డాయన్నారు. సెంచూరియన్ యూనిరవర్సిటీ వీసీ రాజు మాట్లాడుతూ చాలా ఏళ్లక్రితం ఒక గొప్ప హీరో నటించి ప్రజలను మెప్పించిన చిత్రం లేదా పాత్ర సత్యనారాయణ పోషించడానికి తగిన న్యాయం చేశారని అన్నారు. జబర్దస్త్ సత్తిపండు రంగారావు పాల్గొన్నారు.

## సీఎంఆర్ సెంట్రల్ లో శ్రీరామ్ టూవీలర్ ఎక్స్ఛేంజ్ మేళా

విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ శ్రీరామ్ గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ సెప్టెంబర్ 28, 29 తేదీలలో నగరంలోని గాజువాక లో సీఎంఆర్ సెంట్రల్ మాల్ లో ఆన్ గ్రౌండ్ టూ వీలర్ ఎక్స్ఛేంజ్ లోన్ మేళాను నిర్వహించనున్నది హీరో సుజుకి టీవీఎస్ యమహా రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి ఓయి ఎంలు ఈ ఎక్స్ఛేంజ్‌లోన్ మేళా కోసం శ్రీరామ్ ఫైనాన్స్‌తో భాగస్వామ్యం చేసుకున్నాయి. ద్విచక్ర వాహన రుణాలను వినియోగదారులకు సౌకర్యవంతంగా సమర్థవంతంగా సులభంగా అందుబాటులో కి తీసుకురావడానికి ఈపండుగ సీజన్ లో వారి కలల ద్విచక్ర వాహన కొనుగోలు ప్రక్రియను సులభతరం చేయడానికి ఈ మేళా నిర్వహించబడుతుంది. ఇది రుణ ఆమోద ప్రక్రియను వేగవంతం చేస్తుంది. అర్హత ఉన్న లోన్ మొత్తానికి శీఘ్ర ప్రాప్యతను అందిస్తుంది. విశాఖ పరిసర ప్రాంతాల నివాసితులకు లోన్ మేళాలో అందుబాటులో ఉంటుంది. వినియోగదారులు ఆన్‌లైన్‌లో లేదా శ్రీరామ్ వన్ యాప్‌లో ప్రాథమిక సమాచారాన్ని అందించడం ద్వారా కస్టమర్ లు పూర్తి లోన్ బ్రేక్‌డౌన్‌తో కూడిన వోచర్‌ను ఆదుకుంటారు.

## వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కలిసిన పేట నేతలు

నక్కపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం ఇన్చార్జ్ కంబాల జోగులు ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి నాయకుల సమావేశంలో విజయివాడ తాడేపల్లిలో జరిగిన సందర్భంలో జోగులతోపాటు పార్టీ జిల్లా నాయకులు చిక్కాల రామారావు, మండలపార్టీ అధ్యక్షులు శీరం నరసింహామూర్తిలు కలిశారు. ఈసందర్భంగా జగన్మోహన్‌రెడ్డి నరసింహమూర్తి జగన్మోహన్‌రెడ్డితో అన్నప్పుడు పార్టీ కోసం కష్టపడమని రానున్న కాలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయమని ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోమని చెబుతూ పార్టీ అండగా ఉంటుందని అన్నారని మూర్తి స్థానిక విలేకరులకు తెలిపారు.

## మైనర్ బాలికపై అత్యాచారం

### 7 నెలల గర్భం దాల్చిన బాలిక -చోటా నేతలు-కుల పెద్దల పంచాయితీ -బాలిక కుటుంబీకులకు బెదిరింపులు -పోలీసు గడప తొక్కినా దక్కని న్యాయం!

గోపాలపట్నం, సెప్టెంబరు 26, ప్రభాతవార్త

పలుమార్లు మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన సంఘటన ఇక్కడి చంద్రనగర్‌లో చోటు చేసుకుంది. దీంతో సదరు మైనరు బాలిక ప్రస్తుతం ఏడు నెలల గర్భంతో రోడ్డున పడింది. విషయం కాస్తా వీధికెక్కడంతో చోటా మోటా రాజకీయ నేతలు రంగ ప్రవేశం చేసారు. కులపెద్దలుగా చెప్పుకుంటూ కొందరు వ్యక్తులతో కలిసి రాజీ ప్రయత్నాలు చేస్తూ బాలికకు అన్యాయం చేసే రీతిలో వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారం కాస్తా పోలీసుల గడప తొక్కినా వారు చర్యలు చేపట్టేందుకు ఆసక్తి కనబరచలేదన్న వాదనలు వినవస్తున్నాయి. వివరాలిలా వున్నాయి. స్థానిక చంద్రనగర్‌కు వ్యక్తి లైటింగు కాంట్రాక్టర్ల వద్ద హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కుటుంబంతో వుంటున్న సదరు వ్యక్తికి 16 సంవత్సరాల బాలక వుంది. కాగా ఇక్కడి నాగేంద్రకాలనీకి చెందిన ఒక యువకుడు సదరు బాలికపై కన్నేసాడు. మాయమాటలతో వంచించి పలు మార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో బాలిక కాస్తా గర్భం దాల్చింది. జులాయిగా తిరిగే యువకుడు బాలిక మీద లైంగిక దాడిని కొనసాగిస్తూనే వున్నాడు. బాలిక 7 నెలల గర్భం దాల్చడంతో విషయం కాస్తా బయటపడింది. బాలిక తల్లిదండ్రులు యువకుడిని నిలదీసారు. ఇదే సమయంలో 89 వార్డుకు చెందిన కొందరు ద్వితీయ శ్రేణి రాజకీయ నేతలు, అలాగే కుల సంఘ ప్రతినిధులమంటూ కొందరు స్థానికులు రంగప్రవేశం చేసి మంతనాలు మొదలు పెట్టారు. తప్పుకు ఎంతో కొంత పరిహారం ఇప్పిస్తామంటూ మధ్యవర్తిత్వం చేయనారంభించారు. పలుమార్లు పంచాయితీలు చేపట్టిన మధ్యవర్తులు నష్టపరిహారం కింద ఎంతో కొంత తీసుకుని విషయాన్ని వదిలేయాలని బాలిక తల్లిదండ్రుల మీద వత్తిడి తీసుకు వస్తున్నట్టు ఆరోపణలు వినవస్తున్నాయి. తప్పు చేసిన యువకుడికి మద్దతుగా మాట్లాడుతూ బాలికకు అన్యాయం చేయాలని చూడడం ఎంత వరకు న్యాయమన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బలవంతంగా వారిద్దరికి వివాహం చేసినా ఆనక యువకుడు ఏదైనా అఘాయిత్యానికి పాల్పడే ప్రమాదముందన్న కోణంలో సర్ది చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారన్నది సమాచారం. ఈ నేపథ్యంలో ఏడు నెలల గర్భిణీ అయిన బాలికకు ఎటువంటి బలవంతంగా గర్భస్రావం చేయించినా ప్రాణాలకే ప్రమాదమేర్పడే అవకాశముంది.

**పోలీసులనాశ్రయించినా!**

ఈ వ్యవహారం గోపాలపట్నం పోలీసు స్టేషన్ గడప తొక్కినప్పటికి వారంతగా ఆసక్తి చూపలేదన్న విమర్శలు వినవస్తున్నాయి. మైనర్ బాలిక గర్భం దాల్చడం చాలా పెద్ద అంశమని, మనకెందుకు తలనొప్పన్న రీతిన వ్యవహరించారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పెద్దల దగ్గర చక్కదిద్దుకోవాలని బాదితులకు ఉచిత సలహా ఇచ్చి చేతులు దులిపేసుకున్నారన్నది సమాచారం.

## జీవీఎంసీ సర్వసభ్య సమావేశంలో 81 అంశాలు ఆమోదం

7వ పేజీ తరువాయి..

తెలియపరిచిన సమస్యలకు సంబందించి అంశాలను పరిగణను లోనికి తీసుకొని పరిష్కార దిశగా కార్యాచరణను చేపట్టాలని అలాగే సభ్యులు అజెండాలలో పలు అంశాలను ఆమోదిస్తూ వాటిలో కొన్నిటిపై కోరిన వివరాలపై కూడా సభ్యులకు సమాచారాన్ని అందించే ఏర్పాట్లను చేయాలని కమిషనర్ కు ఆదేశించడమైనదని మేయర్ తెలిపారు.

## వంశీరెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎం..

గాజువాక, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

గాజువాక శ్రీనగర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ అధ్వర్యంలో 89అడుగుల వినా యకుని పెట్టి పండుగ ఉత్సవాలు అన్నసంతర్పణ కుంకుమ పూజలు దీపారా ధనలు జరిగాయి. వేల సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అందులో భాగంగా 20కేజీల లడ్డు ప్రసాదంగా వినాయకునికి పెట్టి పూజా కార్యక్రమాలు చేసి అది తిప్పల వంశీరెడ్డి 74వ వార్డు కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆధ్వర్యంలో విజయవాడ వైఎస్ఆర్‌సిపి జాతీయ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి 20రేజీల లడ్డు ప్రసాదం అందజేయడం జరిగినది. ఈ కార్య క్రమంలో జిలకర్ర నాగేంధ్ర ఓసిరెడ్డి గణష్ పాల్గొన్నారు.

## సింహాద్రినాధుని సేవలో మంత్రి నారా లోకేష్

సింహాచలం ప్రభాతవార్త

శ్రీవరాహాలక్ష్మినృసింహస్వామివారిని రాష్ట్ర విద్యా,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దర్శించుకున్నారు. సాంప్రదాయ వస్త్రాలతో ఆలయానికి వచ్చిన మంత్రి వెంట విశాఖ పార్లమెంటు సభ్యులు భరత్ శాసనసభ్యులు బండారు సత్య నారాయణ, గణబాబు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఉన్నారు. ఈవో త్రినాద్‌రావు అర్చకస్వాములుతో మంత్రికి పూర్ణకుంభంతో సంప్రదాయంగా స్వాగతం పలికారు. ముందుగా కప్పస్థంబం ఆలింగనం చేసుకున్నారు. అంతరాలయంలో అర్చకులు లోకేష్ పరివారం పేరున అష్టోత్తరవతనామార్చన చేశారు. అనంతరం బేడామండపంతో నాదస్వర వాయిద్యాలు వేద పండితుల మంత్రోచ్చారణతో ఆశీర్వదం చేశారు. స్వామివారి చిత్రపటము స్వామివారి ప్రసాదాలు ఈవో మంత్రికి అందజేశారు. అనంతరం టిడిపి వార్డు కార్పోరేటర్ పి.వి.నరసింహం టిడిపి నాయకలు మంత్రిని సత్కరించారు.

## దుర్గ నవరాత్రుల ఆహ్వాన పత్రిక

### విడుదల చేసిన మంత్రి నారా లోకేష్

సింహాచలం ప్రభాతవార్త



శ్రీవరాహాలక్ష్మినృసింహస్వామి ఫ్రెండ్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరగనున్న శ్రీ దుర్గానవరాత్రులు మహోత్సవాలు ఆహ్వాన పత్రికను రాష్ట్ర విద్య,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గురువారం ఆవిష్కరించారు. సింహాద్రి నాదుని దర్శించుకోచ్చిన మంత్రిని కమిటి ప్రతినిదులు కలిసి పత్రికను విడుదల చేయించారు. అక్టోబర్ 3వతేది నుండి 11 వ తేది వరకు ఉత్సవాలు జరుగు తాయని కమీటీ ప్రతినిధులు తెలిపారు. రోజుకో అలంకారంతో అమ్మవారు పూజలు స్వీకరించునట్లు తెలిపారు. 11న మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదే రోజున సాయంత్రం అమ్మవారి ఊరేగింపు అనుపు మహోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పోరేటర్ ,కమిటి ప్రతినిధులు ,ఫణిమనోహర్,మజ్జి. శ్రీనివాసు ,రాజనాల సత్యారావు సిరిపురపు,సురేష్ ,పితాని మధు ,తదితరలు పాల్గన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, PYLA NAGARATNAM W/o PAILA AMMAJI RAO, R/o 39-4-19/2, AYYAPPA NAGAR, MURALINAGAR, VIZAG changing my name from PYLA NAGARATNAM to PAILA NAGARATNAM W/o PAILA AMMAJI RAO henceforth being called as PAILA NAGARATNAM for all purposes.
(Ro.No.25333)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం, 27 సెప్టెంబర్ 2024


## వరద బాధితులకు మంత్రి లోకేష్‌కి చెక్ అందజేసిన విద్యార్థులు


6లో


తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన విశాఖ జిల్లా నాయకులు వైసీపీ నూతన అధ్యక్షులు వైజాగ్‌కి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లికి వైసీపీ అధ్యక్షులు బూడి ముత్యాలనాయుడు, అల్లూరి వైసీపీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజులు ఎన్నికయ్యారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

### డిక్లరేషన్ సాంప్రదాయాన్ని
## జగన్ పాటిస్తే బాగుంటుంది..!


దేవుడి జోలికెళ్తే ఏమవుతుందో జగన్ ఎన్నికల్లో చూశారు.. -రెడ్ బుక్ పని ప్రారంభమైంది.. తప్పు చేసిన వారిని వదలం -విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి -విలేకరుల సమావేశంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్




6లో

# విశాఖలో మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్

### స్థానిక ప్రజల నుంచి వినతుల స్వీకరణ


6లో





## వచ్చే ఏడాది నుంచి ప్రతి క్లాసుకు ఒక టీచర్ విధానం


6లో

తొలుత ప్రభుత్వ స్కూళ్లలో కనీస మౌళిక సదుపాయాలు కల్పిస్తాం -సంస్కరణల అమలు, ప్రమాణాల మెరుగుదలలో టీచర్లకు భాగస్వామ్యం -అయిదేళ్లలో దేశంలోనే ఆదర్శంగా ఏపి స్కూళ్లను తయారు చేస్తాం -టీచర్‌గా మారి విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టిన లోకేష్

## 86వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం

కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలకు పూర్తి నమ్మకం : ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్


6లో

## వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కలిసిన పేట నేతలు


6లో

# జీవీఎంసీ సర్వసభ్య సమావేశంలో 81 అంశాలు ఆమోదం



### నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో 81అంశాలు ఆమోదం పొందాయని 1 అంశాలు ఆమోదం పొందాయని అంశం వాయిదా వేయగా 1 అంశాన్ని తిరస్కరించడమైనదని నగర మేయర్ గొలగాని వెంకటకుమారి పేర్కొన్నారు. గురువారం జీవీఎంసీ సర్వసభ్య సమావేశం కొనసాగింపు చర్యల్లో భాగంగా జీవీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ సమావేశంలో అజెండాలో 48అంశాలను అనుబంద అజెండాలో 8అంశాలు కలిపి మొత్తంగా 83అంశాలను పొందుపరచగా అందు సభ్యులు చర్చించి 81 అంశాలను ఆమోదించడమైదనని 1 అశాంన్ని వాయిదా వేయగా అ అంశాన్ని వాయిదా వేయగా 1అంశాన్ని తిరస్కరించడం అయినదని మేయర్ తెలిపారు. ఈనెల 25న జరిగిన జీవీఎంసీ సర్వసభ్య సమావేశంలో జీరో అవర్‌లో అందరు కౌన్సిల్ సభ్యులు వారి వారి వార్డుల్లో సమస్యలను కౌన్సిలకు తెలియపరిచారన్నారు. కౌన్సిల్ సభ్యులు వారి వార్డుల్లో మిగతా 6లో

## అచ్చంనాయుడికి విజయసాయిరెడ్డి కౌంటర్

### మోకాలికి బోడి గుండుకు లంకె పెట్టద్దు..



విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

టీడీపీ నాయకుడు మంత్రి అచ్చంనాయుడుకి దిమ్మ తిరిగే కౌంటర్‌ను ఎంపీ విజయసాయిరెడ్డి ఇచ్చారు. దేముడు అచ్చంనాయుడ్ని పుట్టించేటప్పుడు మెదడు, బుద్ధి, జ్ఞానం 0.1శాతం మాత్రమే ఇచ్చాడామో...! అని అన్నారు ఈనేపథ ్యంలో ఆయన మాట్లాడుతూ చిన్నప్పుడు మీ ఫ్రెండ్స్ అచ్చి...బుచ్చి...కచ్చి... అని ఆట పట్టించేవారట కదా...! దేహం పెరిగినట్టుగా మెదడు వృద్ధి చెందక పోవడం వల్ల మీ చేష్టలు మాటలు అన్నీ వింతగా ఉంటాయి అని అన్నారు. మోకాలికి బోడి గుండుకు మిగతా 6లో

## సింహాద్రినాథుని సేవలో మంత్రి నారా లోకేష్


6లో

## చంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన నేతలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అనకాపల్లి తెలుగుదేశం పార్టీ నియోజవర్గం ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, టీడీపీ బీసీ సాధికార సమితి రాష్ట్ర గవర కన్వీనర్ మళ్ళ సురేంద్ర మర్యాదపూర్వకంగా కలిసారు. గురువారం వారు సీఎం ఛాంబర్‌లో చంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిశారు. అనతరం ఆయన సీఎంతో అనకాపల్లి నియోజకవర్గంలో చేపడుతున్న కార్యక్రమాలు గురించి వివరించారు. పీలా గోవింద సత్యనారాయణకు ఆంధ్రప్రదేశ్ అర్బన్ డెవలప్మెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

### వంశీరెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎం
## వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి లాడు ప్రసాదం


6లో

## అనకాపల్లి జిల్లాలో పిడుగుపడి వ్యక్తి మృతి



విశాఖపట్నం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

పిడుగుపాటుకు దేవరాపల్లి మండలం కొత్త పెంటకు చెందిన సూరెడ్డి అప్పలనాయుడు (36) అనే రైతు మృతి చెందాడు. ఉదయాన్నే పొలంలోకి గడ్డి కోసం వెళ్ళిన ఆయన గడ్డిమోపు మోసుకుని వస్తుండగా అతనిపై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు, మృతుడికి భార్యతోపాటు కుమారుడు ఉన్నారు. పశువుల మేత కోసం వెళ్ళిన తన భర్త ఆకస్మిక మరణంతో మృతిడి భార్య కుమారి బోరున విలపించారు.

## జీబీ ఆసుపత్రులు తెలంగాణలో తొలి ఏ1 సహాయత వేరికోస్ వెయిన్ చికిత్స ప్రారంభం




6లో

## న్యూ లైఫ్ స్కూల్ యాజమాన్యం, విద్యార్థుల ఔదార్యం



ఆనందపురం, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

ఆనందపురం మండలం, గొట్టిపల్లిలో ఉన్న న్యూ లైఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు, న్యూ లైఫ్ విద్యాసంస్థల వెల్ఫేర్ అసోసియేషన్ లు తుఫాను బాధితులు కోసం విరాళాలు సేకరించారు. అలా సేకరించిన రూ. 1,12,000 లను విజయవాడ, వయనాడ్ (కేరళ) వరద బాధితుల సహాయార్థం అందజేయనున్నట్లు పాఠశాల డైరెక్టర్ కే. శ్యామ్ మాథ్యూస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయా శ్యామ్, ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెసా చట్టంపై జాతీయ సమావేశం సంతృప్తి కరం

### పెదలబుడు సర్పంచ్ - దాసుబాబు




అరకులోయ, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర పంచాయతీరాజ్ నిర్వహించిన పెసా చట్టం పై నేషనల్ కాన్ఫరెన్స్ (జాతీయ సమావేశం) సంతృప్తినిచ్చిందని మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు తెలిపారు. గురువారం ఫోన్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ లో 5 వ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న సర్పంచులు, ఎంపీపీలకు కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు .1996 లో 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా తీసుకొచ్చిన పెసా చట్టం నిబంధనలు 5 వ షెడ్యూల్ ప్రాంతంలో అమలు తీరు పై పూర్తిస్థాయిలో అవగాహన కోసం ఏర్పాటు చేసిన ఈ సమావేశం ఎంతగానో ఉపయోగపడిందన్నారు. గిరిజన సాంప్రదాయాలు, ఆచారాలు, – కట్టుబాట్లు ఏ మాదిరిగా కాపాడాలన్న విషయంపై మరింత లోతైన పరిశీలన చేసే ఈ కాన్ఫరెన్స్ ఒక వేదిక అయిందని చెప్పారు. పాలకులు ఏ మాదిరిగా గిరిజన ప్రాంత ఆచార, సాంప్రదాయాలను, కొన్ని కార్పొరేట్ శక్తుల కోసం నిబంధనలు ఉల్లంఘిస్తారన్న విషయాన్ని ఈ సమావేశం స్పష్టం చేసిందన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఒక పరిశ్రమల స్థాపన, ఉపాధి కల్పన తదితర అంశాలకు సంబంధించిన నిబంధనలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించినట్లు చెప్పారు. దేశంలో 5వ షెడ్యూల్ పరిధిలో ఉన్న పది రాష్ట్రాలకు జరిగిన ఇటువంటి సదస్సులు భవిష్యత్తులో మరిన్ని జరగాలని ఆయన ఆకాంక్షించారు.

### 28న ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో

## వైయస్సార్సీపి ప్రత్యేక పూజలు "సీరం"

నక్కపల్లి, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త



గత ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు తయారీలో జంతువ కొవ్వు కలిసిందని కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ తిరుమల ఆలయ పవిత్రతను కాపాడాలంటూ వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 28న మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ కంబాల జోగులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని మండల పార్టీ అధ్యక్షులు తీరం నరసింహమూర్తి స్థానిక విలేకరులకు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి నాయకులు, ఎంపీపీ, జడ్పిటిసి ,సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం..

### తెలుగుదేశం పార్టీ ముంచంగిపుట్టు మండల క్లస్టర్ ఇంచార్జ్ మజ్జి. చిన్ని బాబు......







ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలుగుదేశం పార్టీ ముంచంగిపుట్టు మండల క్లస్టర్ ఇంచార్జ్ మజ్జి చిన్ని బాబు అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ముంచగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయతీ లో గల జగంసరియా, మజ్జిగూడ,బొండాపుట్ గ్రామములో క్లస్టర్ ఇన్చార్జి మజ్జి చిన్నిబాబు ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. క్లస్టర్ ఇన్చార్జ్ మజ్జి చిన్నిబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినా మొదటి నెలలోనే పెంచిన 4000 రూ"పింఛన్ ఇచ్చే కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేస్తుందని అదేవిధంగా నిరుద్యోగులకు డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుందని, ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని,రైతులకు ధాన్యం బకాయిలు విడుదల చేయడం జరిగిందని, సూపర్ సిక్స్ పథకం నవంబర్ ఒకటవ తేదీ నుండి దీపావళి పండుగను పురస్కరించుకుని దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ ఇవ్వడం జరుగుతుందాని, పేదల ఆకలి తీర్చాలని లక్ష్యంతో అన్న క్యాంటిన్ ద్వారా ఐదు రూపాయలకే ఉచిత భోజనం పెట్టే కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేస్తుందని, భవిష్యత్తులో సూపర్ సిక్స్ లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడం జరుగుతుందని చిన్ని బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో,కోడా అర్జున్, కోడా కృష్ణ, కోడా బుద్దు, ప్రసాద్, అర్జున్, అనిల్, జగంసరియా గ్రామస్తులు బీజేపీ నాయకుడు ఎం సాధురం ఎం సోన్ను, బుల్లి, కె.గోపాల్, ఎం ఓరి, కె.చిన్నిబాబు, కె.ధనుర్జయ్, ఎం.లక్ష్మణ్ పాల్గొన్నారు.

## పాయకరావుపేట ఎండిఓగా "జయ ప్రకాష్ రావు"

నక్కపల్లి, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త



పాయకరావుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఏ. జయ ప్రకాష్ రావు గురువారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన జయప్రకాష్ రావును సూపర్డెంట్ వర్మ ఆధ్వర్యంలో మండల పరిషత్ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. పాయకరావుపేట పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ఉన్నారు.

## 'ఇంగ్లీష్ 'వైద్యం కోసం అధికారుల పట్టు..

## నాటు వైద్యానికి తల్లిదండ్రుల బెట్టు...!

### ఐటిడిఏపిఓ చొరవతో ఆశ్రమ విద్యార్థిని ఆసుపత్రికి తరలింపు

### ఆస్పత్రి నుండి ఇంటికి వెళ్లి పోకుండా పోలీస్ భద్రత

కొయ్యూరు, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త



అనారోగ్యంతో ఉన్న విద్యార్థికి ఉన్నత వైద్యం అందించేందుకు ఒకవైపు ఉన్నతాధికారులు పట్టుబట్టగా, మరోవైపు తమ కుమారుడికి నాటు వైద్యం చేయిస్తామంటూ తల్లిదండ్రులు బెట్టు చేసిన అరుదైన సంఘటన వివరాలిలా ఉన్నాయి. చింతపల్లి మండలం, కొడిసింగి గ్రామానికి చెందిన కొర్ర సురేష్ మండలంలోని డౌనూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదోతరగతి చదువుతున్నాడు. వినాయక చవితికి స్వగ్రామానికి వెళ్లిన సురేష్ ఈనెల 25న అస్వస్థతకు గురయ్యాడు. పాఠశాలకు రావడంలేదని హెచ్ డబ్ల్యుఓ ఫోన్ చేయగా ఆరోగ్యం బాగాలేదని కుటుంబీకులు తెలియజేశారు. సమాచారం తెలుసుకున్న కొయ్యూరు సహాయ గిరిజన సంక్షేమ అధికారి క్రాంతికుమార్, ప్రధానోపాధ్యాయులు ప్రభుదాస్లు బుధవారం రాత్రి ఐటిడిఏ పి. ఓ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే విద్యార్థిని ఆసుపత్రికి తరలించాలని పిఓ ఆదేశించగా రాత్రి పదిన్నర గంటలకు తాజంగి పిహెచ్సికి తరలించారు. అక్కడినుండి వైద్యాధికారులు నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి రిఫర్ చేశారు. నర్సీపట్నం వెళ్లడానికి విద్యార్థి తల్లిదండ్రులు నిరాకరించారు. అంతేకాకుండా మేము గ్రామానికి తీసుకెళ్లి నాటు వైద్యం చేయిస్తామంటూ విద్యార్థిని గ్రామానికి తరలించడానికి ప్రయత్నాలు చేశారు. ఒక దశలో అధికారులతో గొడవకు దిగారు. సహాయ గిరిజన సంక్షేమ అధికారి క్రాంతికుమార్, ప్రధానోపాధ్యాయులు ప్రభుదాస్ కలిసి పట్టువదలని విక్రమార్కుల్లా విద్యార్థి తల్లిదండ్రులను ఒప్పించి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. నర్సీపట్నం నుండి వెనక్కి తీసుకెళ్ళిపోతామని విద్యార్థి తండ్రి గొడవకు దిగారు. ఆస్పత్రిలో పోలీసుల సహకారం తీసుకుని వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉందని సహాయ గిరిజన సంక్షేమ అధికారి క్రాంతికుమార్ తెలియజేశారు. నాటు వైద్యం మూఢనమ్మకాలను నమ్మకూడదని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

## 7 క్వాటర్ సిసాలతో ఒక వ్యక్తి అరెస్టు

గొలుగొండ సెప్టెంబర్, 26 ప్రభాతవార్త

ఏఎల్ పురం కొంగసింగి కుదలి లో అక్రమంగా బెల్టు షాపుకు తరలిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని కృష్ణాదేవిపేట ఎస్ ఐ టి దివ్య తెలిపారు. 7 మద్యం క్వాటర్ సీసాలతో చోద్యం గ్రామానికి చెందిన చింతల రమణ (65) పట్టుపండగా కేసు నమోదు చేశామని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో బెల్టు, సారా, తయారి, విక్రయాలు, గంజాయి రవాణా,నిల్వలు ఉన్నట్లలైతే కేడీపేట పోలీసులకు సమాచారం ఇవ్వాల ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

## సమగ్ర శిక్షణలో వేతనాలు అందక ఆందోళన

గొలుగొండ సెప్టెంబర్, 26 ప్రభాతవార్త



సమగ్ర శిక్షణ అభియాన్ సొసైటీలో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తున్నారని జేఏసీ మండల యూనియన్ నాయకులు రాయపురెడ్డి రామకృష్ణ, సెక్రటరీ చుక్కల సత్యనారాయణ మరియు మండల గౌరవ అధ్యక్షులు పెదపూడి నూకరాజు అన్నారు. మండల ఎంఈఓ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్షణ లో పనిచేస్తున్న సిబ్బందితో కలిసి ఆందోళనకు దిగారు. శాశ్వత ఉద్యోగులు లాగే తమకు కూడా ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సందర్భంగా కోరారు. తమ వేతనాలు రెండు మూడు నెలలు గడిస్తే కానీ తమకు అందడం లేదని ఈ విషయాన్ని సమగ్రంగా పరిశీలించి అందుకు తగిన విధివిధానాల్లో మార్పు తీసుకురావాలన్నారు. ఆగస్టు నెల జీతం ఇప్పటికీ లేదని, సెప్టెంబర్ నెల జీతం ఎప్పటికి అందుతుందో తెలియని పరిస్థితి లో సిబ్బంది అంతా ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నెలరోజులు ధర్నాకు సంబంధించిన బకాయిలు కూడా ఇంతవరకు విడుదల కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో సమగ్ర శిక్షణ లో పనిచేస్తున్న మండల సిబ్బంది పాల్గొన్నారు.

## మన ఇల్లు మన గౌరవం కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

నక్కపల్లి, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన ఇల్లు మన గౌరవం కార్యక్రమాన్ని ఈనెల 28వ తేదీన అన్ని గ్రామాల్లో పూర్తి చేసే విషయంలో ప్రతి ఒక్క ఉద్యోగి చర్యలు తీసుకోవాలని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం అయిన తర్వాత సమీక్ష నిర్వహించారు ఈ సమావేశంలో నరేష్ ,వేమగిరి నూకరాజు ఏపిఎం ఏపీవోలు శ్రీవిద్య భాగ్యవతి, ఐ సి డి ఎస్ పి ఓ హౌసింగ్ అధికారి జగన్ తదితరులు ఉన్నారు.

## ముంజాపుట్టు గ్రామంలో పొలంబడి కార్యక్రమం

ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త









ముంచంగిపుట్టు మండలం జోలా పుట్టు గ్రామపంచాయతీ మొంజా పుట్టు గ్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస బాబు ఆధ్వర్యంలో గురువారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి నాణ్యమైన అధిక దిగుబడులను పొందే విధానాలు రైతులకు వివరించారు. పురుగుల కదలికను, ఉధృతిని ఎప్పటికప్పుడు తెలుసుకొనుటకు పసుపు రంగు జిగురు అత్తలను రైతులతో వారి వారి చోడి పంట లో ఏర్పాటు చేసారు. ఒక చదరపు మీటరు విస్తీర్ణములో ఉండవలసిన మొక్కల సాంద్రత గురించి వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస బాబు, తోపాటు ప్రకృతి వ్యవసాయ కోఆర్డినేటర్ ఆనంద్, మరియు సిబ్బంది వ్యవసాయ/ఉద్యాన సహాయకులు మోహన్, తరుణ్, కిరణ్, గోపాల్ ముంచంగిపుట్టు మహిళ రైతు ఉత్పత్తిదారుల సమైక్య సీఈవో శివ కుమార్, పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గమాంబ పండుగ మహోత్సవం





కసింకోట సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోట లో వెలసిన దుర్గ మాంబ అమ్మవారి పండుగ మహోత్సవము గురువారం భారీ ఘటాలతో అత్యంత వైభవంగా ఆలయ నిర్మాణ వ్యవస్థాపకులు మళ్ళ బుల్లి బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కశింకోట గ్రామం మధ్యవీది పెద్ద గుమ్మం వద్ద వెలసిన శ్రీ శ్రీశ్రీ దుర్గ మాంబ అమ్మవారి పండుగ మహోత్సవం నిర్వహణకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించారు. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమాభిషేకాలు జరిగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు కానుకలు సమర్పించుకున్నారు. ఘటాలతో పురవీధుల్లో తిరిగి అమ్మవారి స్మరణతో మారుమ్రోగింది. ఆలయ నిర్మాణ వ్యవస్థాపకులు ఆధ్వర్యంలో ప్రసాద వితరణ జరిపారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన మెనూ అమలు

### లి విద్య, వైద్యం, మెనూ అమలుపై సమీక్ష:

### విద్యార్థులకు దీర్ఘకాల వ్యాదులుంటే మెరుగైన వైద్యం ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్

పాడేరు, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త





గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన మెనూ అమలు చేయాలని ఐటిడి ఏ పి.ఓ. వి. అభిషేక్ ఆదేశించారు. ఐటిడి సమావేశ మందిరంలో 11 మండలాల ఎటిడబ్ల్యూ ఓ లు, ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లతో గురువారం విద్య, వైద్యం, మెనూ అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలకు నాణ్యమైన నిత్యావసర సరుకులు సరఫరాకు టెండరు ఖరారు చేసామని చెప్పారు. సరుకులు సరఫరా లో నాణ్యతలు లేకపోతే తిరస్కరించాలని సూచించారు. పామాయిల్ కి బదులు సన్ ఫ్లవర్ ఆయిల్ సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన మెనూ అందిస్తే ఆరోగ్య సమస్యలు ఉండవన్నారు. ప్రధానోపాధ్యాయులే డిప్యూటీ వార్డెన్గా విధులు నిర్వహిస్తే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలుంటే వెంటనే ఆసుపత్రి తరలించి వైద్యం అందించాలని సూచించారు. అన్నారు. పాఠశాలల్లో బేస్లైన్ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాలను బట్టి ఎబిసిడి కేటగిరీలుగా విభజించి సిడి కేటగిరీ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. చదువుతున్న విద్యార్థులతో వెనుకబడిన విద్యార్థులను చదివించాలని చెప్పారు. మూడవ తరగతి పాఠ్యాంశాలను పది విద్యార్థులు చదవ లేక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. అక్టోబరు 1 తేదీ నుండి 31 వ తేదీవరకు వెనుకబడిన విద్యార్థులతో బాగా చదివించి నవంబరు 15న విద్యార్థుల పఠనా సామర్థ్యాలు పరిశీలించారు. ఆశ్రమ పాఠశాలల్లో ప్రత్యేకంగా సిక్ రూం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ఆనారోగ్య సమస్యలుంటే సిక్రూంలో ఉంచి ఒక పూట గమనించి వెంటనే ఆసుపత్రికి తరలించాలని చెప్పారు. దీర్ఘకాల ఆరోగ్య సమస్యలుంటే తన దృష్టికి తీసుకుని వస్తే విశాఖపట్నం తరలించి వైద్యం అందిస్తామన్నారు. ప్రతీ నెలా మూడవ శనివారం శ్రమదానంతో మనబడి పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించి పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బాలికల ఆశ్రమ పాఠశాలల నుండి తలిదండ్రులతో మాత్రమే బయటకు పంపించాలని చెప్పారు. డి. ఎం. అండ్ హెచ్ ఓ కార్యాలంలో నిరంతరం వైద్య సమస్య పరిష్కారాని, అంబులెన్సులను సమకూర్చడానికి కాల్ సెంటర్ ఏర్పాటు చేసామన్నారు. ఐదుగురు సిబ్బంది నిత్యం ఫోన్ కాల్స్ స్వీరిస్తారని 08935 51 737 0 63039 21374 ?? 5 చేసి వైద్య సౌకర్యాలు పొందాలని అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల హాజరు పర్యవేక్షించాలని చెప్పారు. కెరీర్ గైడెన్స్ పై ఉపాధ్యాయులుకు శిక్షణ అందిస్తామన్నారు. ప్రకాశం జిల్లా నుండి మార్గదర్శి అనే కెరీర్ గైడెన్స్ సంస్థ ఆధ్వర్యం రంపచోడవరంలో శిక్షణ అందించడానికి చర్యలు చేపట్టామన్నారు. ప్రతీ మండలం నుండి ఇద్దరు ఉపాధ్యాయులకు శిక్షణ అందించి అనంతరం వారితో మిగిలిన ఉపాధ్యాయులకు కెరీర్ గైడెన్స్ శిక్షణ ఇస్తామని చెప్పారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఇంన్చార్జి ఉప సంచాలకులు రజని, సహాయ గిరిజన సంక్షేమాధికారులు, 11 మండలాల ఎల్ ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2న ఏకలవ్య పాఠశాలలు ప్రారంభం

### లి వర్చువల్ గా ప్రారంభించనున్న భారత ప్రధాని: ఐటిడిఏ పి. ఓ. వి. అభిషేక్

పాడేరు, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త



గిరిపుత్రులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను అక్టోబరు 2 వ తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభిస్తారని ఐటిడి ఏ పి. ఓ. వి. అభిషేక్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. జార?ండ్ నుండి పర్చువల్ గా పెదబయలు, అరకువ్యాలీ మండలాల్లో రూ. 40 కోట్లతో వ్యయంతో నిర్మించిన పాఠశాలలను ప్రారంభిస్తారని అన్నారు. అదేవిధం చింతపల్లి, హుకుంపేట మండలాల్లో మరో రూ. 40 కోట్లతో నిర్మించనున్న ఏకలవ్య పాఠశాల భవనాల నిర్మాణాలకు ప్రధాన మంత్రి భూమి పూజ చేస్తారని చెప్పారు. అనంతరం అరకు వ్యాలీ మండలం పకనకుడి గ్రామంలో రెండవ విడత జన్ మన్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అక్కడ ఆదివాసీ గిరిజనులతో ప్రధాని వర్చువల్ గా సంభాషిస్తారని తెలియ జేసారు. జన్ మన్ కార్యక్రమంలో పి.వి.టి.జి గిరిజన గ్రామాలకు జరుగుతోందన్నారు.

## "బోడపాటి"ని సత్కరించిన టిడిపి నాయకులు

నక్కపల్లి, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త



రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు లను ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టిబుజ్జి ఘనంగా సత్కరించారు కష్టపడినందుకు శివ దత్తుకు మంచి అవకాశాన్ని కూటమి నాయకులు కల్పించాలని కొప్పిశెట్టి బుజ్జి అన్నారు మీలాంటి నాయకుడు ఉండడం పాయక రూప నియోజకవర్గం బుజ్జి అన్నారు. ఆయనతో పాటు సత్కరించిన వారిలో టిడిపి నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ, తోలేటి శ్రీను, వాసు సర్పంచ్ ప్రగడ వీరబాబు, ఎలమంచిలి చందర్రావు ,పాము గణేశ్వరరావు, బీసీ నాయకులు కోసూరి శ్రీను తదితరులు ఉన్నారు.

## లాభాల బాటలో కసింకోట పిఎసిఎస్



కసింకోట సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

:రైతులు సకాలంలో రుణాలు తిరిగి చెల్లించి, సంస్థ అభివృద్ధికి సహకరించాలని కశింకోట సహకార బ్యాంకు పర్సన్ ఇన్చార్జి బి రాజేష్ కుమార్ అన్నారు.మండలంలో కశింకోట సహకార బ్యాంకు సర్వసభ్య సమావేశం సంఘ అవరణలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘము ద్వారా పంటసాగుకు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో 2023u 24 జమా ఖర్చులు ఆమోదం, 2024u 25 అంచనా బడ్జెట్, గురించి చర్చించమన్నారు. ప్రస్తుతం మన సంఘంలో 6,856 మంది సభ్యులను కలిగి 15 కోట్ల 82 లక్షల 18,979 రూపాయలు టర్నవర్తో నడుస్తుందని తెలిపారు. మన సంఘం నందు షేర్ దనం 56 లక్షల 74 వేల 711 రూపాయలు కలిగి మూడు కోట్ల 36 లక్షల అరవై రెండువేల 556 డిపాజిట్లు పున్నాయన్నారు. సంఘం సెంట్రల్ బ్యాంకుకు చెల్లించవలసిన అప్పులు ఆరు కోట్ల 23 లక్షల 91,000 కాగా సంఘ సభ్యులు నుండి రావాల్సిన అప్పులు 12 కోట్ల 45 లక్షల 56వేల 422 ఉన్నాయని తెలిపారు. అయితే ఆడిట్ నివేదిక ప్రకారం 2023.. 24 కు 14 కోట్ల 2 లక్షల 6 రూపాయల 55 పైసలు నికర లాభం ఆర్జించినదని తెలిపారు. అడిట్ నివేదిక సమావేశంలో సిసి రాజు, అగ్గాల పైడిరాజు, దాసరి శ్రీనివాసరావు, అల్లూరి పార్థసారధి రాజు రైతులు పాల్గొన్నారు..

## 28న మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం పై లబ్ధిదారులకు అవగాహన : సమీక్షించిన ఎండిఓ దెందుకూరి



నక్కపల్లి, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమంలో భాగంగా ఈనెల 28వ తేదీ శనివారం అన్ని సచివాలయ పరిధిలో నూతనంగా నిర్మించి ఉన్న కాలనీలో లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం పై ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మండల స్థాయి అధికారులతో గురువారం కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. సచివాలయానికి ఒక అధికారి బాధ్యతగా తీసుకొని లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేటట్లు సభలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సభల్లో లబ్ధిదారులుకున్న సందేహాలు తొలగించడమే కాకుండా బిల్లులు చెల్లింపులు విషయంలో మరో శిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు సభలు విజయవంతం పై గ్రామాల వారీగా సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ నిర్వహకులు హౌసింగ్ ఏఈ జగన్, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ మూర్తి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్యామల తదితరులు ఉన్నారు.

## వైసిపి కార్యకర్త కుటుంబానికి పరామర్శ..

**పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త కుటుంబానికి వైసిపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది**
**వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు పాంగి .పద్మారావు**



ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

వైసీపీ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ముంచంగిపుట్టు మండల వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు అన్నారం. మండలంలోని రంగేలసింగి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త మాజీ వార్డు సభ్యులు తమర్బా పండన్న సతీమణి రోహిల బుధవారం మరణించడంతో విషయం తెలుసుకున్న వైయస్సార్సీపి ముంచంగిపుట్టు మండల పార్టీ అధ్యక్షులు పాంగి. పద్మారావు గురువారం పార్టీ కార్యకర్తలతో కలిసి రంగేలసింగి గ్రామానికి చేరుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబాన్ని ఓదార్చి సానుభూతిని తెలిపారు. ఎటువంటి సహాయం కావాలన్నా తమకు తెలియజేయాలని పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అందులో ఎటువంటి సందేహం లేదని పద్మారావు భరోసా ఇచ్చారు. అనంతరం మూడవరోజు కార్యానికి ఒక బస్తా బియ్యం ఆర్థిక సాయాన్ని కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సన్యాసిరావు , దాసు , పులిరాజు , రమేష్, హనుమంతరావు ,జగన్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## విద్యుత్ శాఖలో ముగ్గురు బదిలీలు

రాజవొమ్మంగి సెప్టెంబర్, 26, ప్రభాతవా

రాజవొమ్మంగి 33/11 కె.వి.సబ్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులు బదిలీలు జరిగాయని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.దివాకరరావు తెలిపారు.. రాజవొమ్మంగి జూనియర్ ఇంజనీర్ సురేష్ కుమార్ అనపర్తి కార్యాలయానికి బదిలీ అయ్యారన్నారు. గడుఓకుర్తి సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ దుర్గారావు జగ్గంపేట సెక్షన్ కు బదిలీ కాగా, కింద్ర సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ నర్సీపట్నంకు బదిలీలు జరిగాయని తెలిపారు. రాజమండ్రి సర్కిల్ కార్యాలయం నుండి పోలేశ్వరరావు జూనియర్ ఇంజనీర్ గా బదిలీపై రానున్నారని దివాకరరావు వెల్లడించారు.

## వైస్సార్సీపీకి అన్ని పదవులకు రాజీనామా...

**జిల్లా బి.సి సెల్ అధ్యక్షులు అధికారి సత్యనారాయణ**



రాజవొమ్మంగి సెప్టెంబర్, 26, ప్రభాతవా

వైస్సార్సీపీ అల్లూరి జిల్లా బి.సి. సెల్ అధ్యక్షులు, పార్టీ సభ్యత్వంతో బాటు దూసరపాము వార్డు. మెంబర్, ఉపసర్పంచ్ పదవులకు రాజీనామాను చేసినట్లు అధికారి సత్యనారాయణ తెలిపారు. పార్టీ పదవులు రాజీనామా పత్రాన్ని మండల వైస్సార్సీపీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణకు పంపించామన్నారు.. దూసరపాము పంచాయితీ రెండో వార్డు మెంబరు, ఉపసర్పంచ్ పదవికి రాజీనామా పత్రాలను సర్పంచ్ చీడి శివకు అందజేసామని అధికారి సత్యనారాయణ వెల్లడించారు.

## శిథిలాల నుండి శిఖరాల పైకి స్వర్ణాంధ్రాభివృద్ది

**100రోజుల్లో కూటమి ప్రభుత్వ ప్రస్థానం ౹ ఎంపీటీసీ కరకా వెంకటరమణ**




మోతూగూడెం, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా వై.రామవరం మండలం డొంకరాయి గ్రామం లో మార్కెట్ వీధి లో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎంపీటీసీ సభ్యులు కరకా వెంకట రమణ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడిన రమణ గారు ఈ క్రొత్త ప్రభుత్వం 100 రోజుల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ సొమ్మును పెంచి అది కూడా మూడు నెలల ముందు అంటే ఏప్రిల్ నుండే పెంచి,రాష్ట్రం లో పెన్షన్ల పండుగ చేసి, ప్రతి లబ్ధిదారుడి ఇంట పండగ వాతావరణం కల్పించారు 175 అన్నా క్యాంటిన్లను ఏర్పాటు చేసారు. అని తొలి సంతకం మెగా డిఎస్సి ఫైల్ పై చేసి నిరుద్యోగులకు శుభవార్త చెప్పారు అనిల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజలను భయం నుండి విముక్తి చేసింది అని వరదలను సమర్థంగా ఎదుర్కొని వెనువెంటనే సహాయక చర్యలు చెప్పట్టి ఈ దేశం లో ఆదర్శప్రాయంగా నిలబడింది అని కొనియాడారు. రానున్న మరో 100 రోజుల్లో మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చంద్రబాబు నాయుడు గారు, పవన్ కళ్యాణ్ గారు, లోకేష్ గారి నాయకత్వం లో జరుగుతాయి అని భరోసా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నీలాపు సత్యనారాయణ గంగిరెడ్ల గురుమూర్తి మావూరి సత్యనారాయణ, అనిల్ శివ బాబీ మూర్తి సచివాలయ సెక్రెటరీ మురళి తదితరులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో డిటిఎఫ్ నూతన కార్యవర్గం

**అధ్యక్ష కార్యదర్శులుగా సాసం వినోద్,లక్ష్మణరావు ఏకగ్రీవ ఎన్నిక**

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త



మండలంలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం జీకేవీధి కేంద్రంగా డిటిఎఫ్ అల్లూరు జిల్లా కమిటీ సభ్యులు జర్ర సింహాచలం సమక్షంలో జిల్లా కార్యదర్శి వీరయ్య దొర అధ్యక్షతన నిర్వహించారు. అధ్యక్ష కార్యదర్శులుగా సాసం వినోద్ కుమార్, లక్ష్మణరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని హక్కుల పరిరక్షణకై కృషి చేస్తామన్నారు. జీవో నెంబర్ త్రీ పునరుద్ధరణ, సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్సి అమలు, జీవో నెంబర్ 117 రద్దు, ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ పోస్టులను పెంచి విద్యా వ్యవస్థను పటిష్టపరిచేలాగా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తామని హామీ ఇచ్చారు. నిరంతరం ఉపాధ్యాయుల హక్కులకై పోరాడుతామని తమకు ఇచ్చిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ సంఘం ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

**జిల్లా పర్యాటక మండలి అధ్యక్షులు ఎఎస్ దినేష్ కుమార్**



పాడేరు, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

ఈ నెల 27వ తేదీ శుక్రవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా పర్యాటక మండలి అధ్యక్షులు, కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక తలారిసింగి కూడలి నుండి కలెక్టరేట్ వరకు గిరిజన జానపద నృత్యాలు, సంగీత వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహిస్తామని అనంతరం సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలనతో వేడుకలు జరుగుతాయని తెలిపారు. అతిధుల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం పర్యాటకంపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతి ప్రధానం, యువ టూరిజం కో-ఆర్డినేటర్లకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని, అరకు-లంబసింగి స్వదేశీ దర్శన్ -2.0 లోగో ఆవిష్కరణ ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో రాజకీయ ప్రతినిధులు, ప్రజలు పాల్గొని కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.

## రోడ్డుపై 'గుంత'... రోడ్డు దిగితే 'చింత'...!

**అస్తవ్యస్త రహదారులతో**
**వాహనదారుల అవస్థలు**





కొయ్యూరు, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

రోడ్డు నిండా గుంతలు, అలాగని పక్కకు దిగుదామంటే బురద మయమైన గోతులతో చింతలు.. ఇది మండల కేంద్రా నికి వెళ్లే ప్రధానరహదారి దుస్థితి. మండలంలోని పలు గ్రామాలలో రోడ్లు ప్రస్తుత వర్షాలతో చిత్తడి చిత్తడిగా ఉన్నప్పటికీ కొంతమేర నయమే అయినప్పటికీ, మండల కేంద్రానికి ప్రధాన రహదారియైన కాకరపాడు నుండి కొయ్యూరు సుమారు 5కి.మీ.ల రోడ్డు వాహనదారులను, ప్రయాణికులను తీవ్ర అసహనానికి గురిచేస్తుంది. రోడ్లపై ఎక్కడకక్కడ గుంతలు ఉండడంతో, పక్కకు దిగి వెళ్దామని అనుకుంటే రోడ్డు ఎడ్జిలు శిధిలమై ఉండటంతో పాటు పెద్ద పెద్ద గోతులు బురదమయమై ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక వాహనాలు ఎదురుపడినప్పుడు రోడ్డు దిగలేక, ఎదుట వాహనానికి దారి ఇవ్వలేక వాహనదారుల పడే పాట్లు అన్నీ ఇన్ని కావు. కాకరపాడు హైవే రోడ్డు నుండి మండలకేంద్రమైన కొయ్యూరుకు 5కి.మీ.మేర రోడ్ విస్తరణ పనులు ప్రతిపాదనలకే పరిమితమయ్యాయి. దీనితో మండల కేంద్రానికి నిత్యం వచ్చి పోయే వాహనాలు ఈ ఆపసోపాలు పడక తప్పడం లేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్ర రోడ్డును విస్తరించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ పథకాలపై మండలస్థాయి అధికారులతో సమన్వయ సమావేశం

పాడేరు, సెప్టెంబర్, 26, ప్రభాతవాం



పాడేరు మండలం ఎంపీడీఓ కార్యాలయంలో అమృత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు మరియు రాయితీలు లబ్దిపొందని గ్రామ రైతులను గుర్తించి వారితో మండల స్థాయి అధికారులతో సమావేశం గురువారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎంపీడీఓ కె.సాయి నవీన్ మాట్లాడుతూ గ్రామాలలో ఇక మీదట ఎటువంటి సమస్యలు అయినా గ్రామ సభల ద్వారా పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. అలానే అమృత సంస్థ వారు చేస్తున్న యాక్టివిటీస్ అన్ని గిరిజన రైతులకు లబ్ధి కలిగించేలా ఉన్నాయన్నారు. ఉపాధి ఏపీడీ వెంకట రమణ ఉపాధి హామీ పథకాల మీద లబ్ధిదారులకు వివరించారు. హౌసింగ్ ఎఈ ఈశ్వరరావు మాట్లాడుతూ పీవిటిజి గ్రామ రైతులకు నూతన ఇంటి నిర్మాణానికి సంబంధించిన పథకాల కోసం వివరించారు. ఈ కార్యక్రమం లో బాగంగా 120 రేషన్ కార్డు లు చేర్పుల కొరకు , 67 ఆధార్ కార్డు లు అప్డేట్ కొరకు, 87 జాబ్ కార్డులు, 60 అర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా లకు సంబంధించి మొత్తం 412 దరఖాస్తులు అధికారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో 56 మంది లబ్ధిదారులు,వ్యవసాయ శాఖ అధికారిని సూర్య కుమారి, అమృత సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చట్రాపల్లి బాధితులకు అల్లూరి జిల్లా సర్పంచుల బాసట

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త



కొండ చరియలు విరిగి వరద ప్రభావంతో ప్రమాదం బారిన పడిన చట్రాపల్లి బాధితులకు ఆదుకోవడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని సర్పంచుల రాష్ట్ర సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు కుందేరి రామకృష్ణ అన్నారు. గురువారం అల్లూరి జిల్లా సర్పంచులతో చట్రాపల్లి గ్రామాన్ని సందర్శించి బాధితులకు నిత్యవసర సరుకులు,ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులపై ప్రభుత్వం చిన్నచూపు సరికాదని మైదాన ప్రాంతాలలో ప్రమాదం సంభవిస్తే తక్షణమే స్పందించే అధికార యంత్రాంగం గిరిజన ప్రాంతమైన చట్రాపల్లిలో ప్రకృతి విపత్తు విలయతాండవంతో ఒకరు మృతి చెంది నలుగురు గాయాలు పాలైన తూ తూ మంత్రంగా వ్యవహరించడం పై మండిపడ్డారు. మైదాన ప్రాంతాలలో ప్రమాదం సంభవిస్తే మృతి చెందిన వారికి కోట్ల రూపాయలు ప్రకటించే ప్రభుత్వం గిరిజన మహిళ మరణిస్తే ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించడంపై హాస్యస్పదమన్నారు. అందరిని సమాన భావంతో చూడాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. భవిష్యత్తులో వరద కారణంగా ప్రమాదం మరింత సంభవించే అవకాశం ఉన్నందున వేరేచోట బాధితులకు పునరవాసం కల్పించే ఏర్పాట్లను నిర్లక్ష్యం చేయడమెంటని ప్రశ్నించారు. మానవత దృక్పథంతో ఉపాధ్యాయులు ఉద్యోగ సంఘాలు స్వచ్ఛందంగా సహాయాన్ని అందించాయని ప్రభుత్వం ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. బాధితులకు తక్షణమే గృహాలను నిర్మించి ఆసుపత్రిలో పాలైన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బాధిత గ్రామానికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకూ పోరాడుతామన్నారు. జీకేవీది మండల పరిధిలో పలుచోట్ల భారీ నష్టం వాటిల్లిందని తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీకేవీది పంచాయితీ సర్పంచ్ కొర్ర సుభద్ర, రింతాడ పంచాయితీ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, హుకుంపేట పంచాయితీ సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ, పెదవలస పంచాయితీ సర్పంచ్ పాంగి కృష్ణవంశీ, స్థానిక ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి బాలయ్య, మాజీ సర్పంచ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కళాశాలలో స్వచ్ఛతాహి సేవ ప్రారంభించిన ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి

పాడేరు, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ మరియు నెహ్రూ యువ కేంద్రం విశాఖపట్నం వారిచే గురువారం కళాశాలలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనముచట్టబ్బాయి ప్రారంభించారు. దీనిలో భాగంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ 150వ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వము స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 1 వరకు "స్వభావ స్వచ్ఛత-సంస్కార స్వచ్ఛత అనే దీంతో నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బి రమేష్ బాబు డాక్టర్ డి గణేష్ జి దామోదర్ రావు జి గౌరీ శంకర్రావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ కాలేజీ క్యాంపస్ అంతటినీ పరిశుభ్రంగా క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచాలని అలాగే నూతన భవనం ముందు పిచ్చి మొక్కలను తొలగించి వివిధ రకాలైన మొక్కలను నాటడం జరిగినది. వాలంటీర్లు తరచూ మొక్కలను పరిశీలించి వాటిని సంరక్షించాలని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్ రసూల్ మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ ను నివారించ డానికి తగిన బాధ్యత తీసుకొని దత్తత గ్రామ లలో అవగాహన కార్యక్రమాలునిర్వా హించాలని అయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థి నీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం అమ్ముతున్న మహిళఅరెస్టు

**25 మద్యం బాటిల్స్ స్వాధీనం.**



నర్సీపట్నం సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కోటవురట్ల గ్రామములో పినపాత్రుని మాధవి, భర్త రాము అనే మహిళ ఇంటిదగ్గర అక్రమంగా మద్యం అమ్ముతుండగా గురువారం కోటవురట్ల ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది ఎస్సై గంగరాజు, కానిస్టేబుల్ వెంకట్రావు,రవళి సిబ్బందితో రైట్ చేసి 25 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకొని ,ఆమెపై కేసు నమోదు చేసినట్లు కోటవురట్ల ఎస్సై రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ , అక్రమంగా మద్యం విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చిలగడ దుంపలకు గిరాకీ



దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

గిరిజన రైతులు పండించిన చిలకడదుంపలకు మంచి గిరాకీ ఏర్పడుతుందని గిరిజన రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని సోవ్వ పంచాయతీ దేవుడు వలస, మాలింగ వలస, మాలివలస, దేవుడు వలస, కోరంజిగూడ, గ్రామంలో విస్తరంగా చిలగడ దుంపలు సేకరణలో గిరిజన రైతులు 50 కిలోల బస్తకు రూ 16 నుంచి రూ 18 వందలోరకు గిరాకు పలికిందని గిరిజన రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఎప్పుడు లేని విధంగా సిలబడదుంపలకు గిరాకీ ఏర్పడిందని గిరిజనుల రైతులు మట్టం ఆనందరావు, గుల్లూరి రవికుమార్, మురళి, బసవరాజ్ ఆనందం చేస్తున్నారు.వ్యక్తం చేస్తున్నారు.

## నేడు ఎనిమిది పంచాయితీలకు విద్యుత్ అంతరాయం

రాజవొమ్మంగి సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

శుక్రవారం రాజవొమ్మంగి 11 కే.వి. విద్యుత్ లైన్ పరిధిలో గల జడ్డంగి ఫీడర్ విద్యుత్ లైన్ల మరమ్మతులు, లైన్లకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలు నరుకుతున్న కారణంగా రాజవొమ్మంగి మండలనికి సంబంధించిన పంచాయతీలు అమీనాబాద్ , చెరుకుంపాలెం, చికిలింత ,జడ్డంగి , లోదొడ్డి , మారేడుబాక , వాతంగి , వంచంగి పంచాయితీల్లో గల గ్రామాలకు ఉ.08.00 గం. నుండి మధ్యాహ్నం 1 గం.వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగు తుందని డి.ఇ, బి.దివాకరరావు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించ వలసిందిగా బి.దివాకరరావు కోరుతున్నారు..

## ఘనంగా కొప్పిశెట్టి బుజ్జి జన్మదిన వేడుకలు...

నక్కపల్లి, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త



ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ టిడిపి జిల్లా యువ నాయకులు కొప్పిశెట్టి బుజ్జి జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో ఉన్న పార్టీ అభిమానులు యువకులు కార్యకర్తలు గురువారం ఘనంగా ఉపమాక గ్రామంలో నిర్వహించారు. బుజ్జి చేత మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బుజ్జికి శు భాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా ,మండల పార్టీ నాయకులు గుర్రం రామకృష్ణ, అమలకంటి అబద్ధం, పెద్దిరెడ్డి శ్రీను, వెలగ శ్రీనివాసరావు, మెరుగు నాగేశ్వరరావు, ప్రగడ వీరబాబు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సివిల్ సప్లై కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోడపాటి శివ దత్తు, పలువురు సర్పంచ్లు, ఎంపీటీసీలు, పార్టీ అభిమానులు, అల్లు మోహన్, జి. సత్తిబాబు, గొర్ల శ్రీను, తోలేటి శ్రీను ,పిక్కి గంగరాజు, కోదండరావ్, కోదండ చుట్టుపక్క గ్రామానికి చెందిన అభిమానులు ఉన్నారు.

## ఘనంగా లడ్డు వేలం పాట..



నక్కపల్లి, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం నక్కపల్లిలో జాతీయ రహదారి ఆనుకుని ఉన్న కృష్ణా క్లబ్ ఆవరణలో ఉన్న శ్రీ బాల వినాయక ఉత్సవ కమిటీ బుధవారం సాయంత్రం నిర్వహించిన లడ్డు వేలం పాటలో దేశెట్టి శ్రీను, ఆశ దంపతులు వినాయక లడ్డును 12,600 కి వేలం పాట లో పాడి దక్కించుకున్నారు. ఈ వినాయక ఉత్సవంలో ఎంతో ఎదురుచూసిన బంపర్ ప్రైజ్ అయిన మొదటి ప్రైజ్ స్మార్ట్ టీవీ గంగిశెట్టి రోహిత్ గెలుచుకున్నారు. అనంతరం ఈ వినాయకుని భారీ గజమాలతో అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు .

## వెంకట్ నగర్ కాలనీలో అన్నసమారాధన.. శర్మకు సత్కారం



నక్కపల్లి, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

పట్టణం లోని వెంకట్ నగర్ కాలనీలో సిద్ది వినాయక నవరాత్రి మహెూత్సవం ముగింపు సందర్భంగా గురువారం భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. సిద్ది వినాయక యూత్ కమిటీ ఆధ్వర్యంలో సుమారుగా 4000 మంది భక్తులు ఈ అన్నసమారాధన కార్యక్రమం లో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. స్వామివారిని పట్టణ ప్రజలు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సామాజిక కార్యకర్త నవర నూకరాజు శర్మ ను టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ సమక్షంలో కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## ముత్యాల నాయుడు జిల్లా అధ్యక్ష పదవి పట్ల హర్షం

నక్కపల్లి, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త



రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు, వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులుగా మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు లను నియమించడం పట్ల నక్కపల్లి మండలం చెందిన పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందు చూపుతో ఒక నిజాయితీ గలిగిన నాయకుడికి జిల్లా పగ్గాలు చెప్పడం ఎంతో ఆనందదాయకంగా ఉందని మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ వర్షం వ్యక్తం చేస్తూ ఇది చాలా శుభ పరిణామం అన్నారు.

## రహదారి బుగ్గిమయం ఆదమరిస్తే అంతే





నక్కపల్లి, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక -జానకయ్యపేట గ్రామాలకు ఆనుకుని వున్న ప్ర దాన రహదారి మరింత ప్రమాదకరంగా మారింది. జానకయ్యపేట గ్రామానికి సమీపంలో పొలాల్లో గత ప్రభుత్వం జగనన్న కాలనీ స్థలాలను ఇచ్చింది. కొందరు గృహాలు నిర్మించుకున్నారు. ఈ కాలనీ గృహాలకు ఆనుకుని వున్న జానకయ్యపేట-ఉపమాక ప్రధాన రహదారిపై కొందరు వ్యక్తులు నల్లటి బుగ్గిని డంపింగ్ చేస్తున్నారు. ప్రతీ రోజూ స్థానికంగా వున్న ఒక రసాయన పరిశ్రమ నుంచి ట్రాక్టర్ల పై ఈ బుగ్గిని తీసుకువస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. వర్షం పడ్డంతో బుగ్గితో వున్న ఈ రహ దారి అధ్వాన్నంగా మారింది. రాత్రి వేళల్లో బైక్ లపై వెళ్లేవారు ఆదమరిస్తే పల్టీ కొడుతున్నారు. ఈ రహదారితో పాటు పక్కన వున్న పొలాల్లో కూడా నల్లని బుగ్గి మేటలు కనబడుతున్నాయి. ఈ కారణంగా రహదారి పూర్తిగా దెబ్బతింటుంది. పాఠశాలలకు సైకిళ్లపై వెళ్లే పిల్లలు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఇటుకబట్టీల నిర్వహణ కోసం ఒక వ్యక్తి ఈ బుగ్గిని ఈ రోడ్డుపై డంపింగ్ చేస్తున్నా సంబంధిత అధికారులెవ్వరూ పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## 28న మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం పై లబ్ధిదారులకు అవగాహన సమీక్షించిన ఎండిఓ దెందుకూరి



నక్కపల్లి, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమంలో భాగంగా ఈనెల 28వ తేదీ శనివారం అన్ని సచివాలయ పరిధిలో నూతనంగా నిర్మించి ఉన్న కాలనీలో లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం పై ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మండల స్థాయి అధికారులతో గురువారం కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. సచివాలయానికి ఒక అధికారి బాధ్యతగా తీసుకొని లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేటట్లు సభలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సభల్లో లబ్ధిదారులకున్న సందేహాలు తొలగించడమే కాకుండా బిల్లులు చెల్లింపులు విషయంలో మరో శిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు సభలు విజయవంతం పై గ్రామాల వారీగా సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ నిర్వహకులు హౌసింగ్ ఏఈ జగన్, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ మూర్తి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్యామల తదితరులు ఉన్నారు.

## నేటి మీకోసం రద్దు : జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్

పాడేరు, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

ఈనెల 27వ తేదీ శుక్రవారం జరగనున్న మీకోసం కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఫిర్యాదుదారులకు ఎటువంటి సమస్య లేకుండా ఈ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ ప్రకటించారు. ఫిర్యాదుదారులు గమనించి నీకోసం కార్యక్రమంలో ఫిర్యాదులు అందజేయడానికి రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

### అందరి సహకారంతోనే పరిశ్రమలలో

## ప్రమాదాల నివారణ సాధ్యం

### హై లెవెల్ కమిటీ ఛైర్ పర్సన్ వసుధా మిశ్రా ఐఏఎస్

అనకాపల్లి, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త



అందరి సహకారం, భాగస్వామ్యంతోనే ప్రమాదాల నివారణ సాధ్యమని హైలెవల్ కమిటీ చైర్ పర్సన్ రిటైర్డ్ ఐఏఎస్ వసుధా మిశ్ర అన్నారు. గురువారం అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్ లో ఎసెన్షియా ఫార్మా ప్రమాద ఘటనాస్థలిని , పరవాడ ఫార్మాసిటీ లోని సినర్జిన్ యాక్టివ్ ఇన్గ్రేడియంట్స్ సంస్థ, యూనిట్-3 లో జరిగిన ప్రమాద స్థలిని ప్రభుత్వం నియమించిన హై లెవెల్ కమిటీ సభ్యులు, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పరిశీలించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు, హై లెవెల్ కమిటీ సభ్యులకు ప్రమాదం జరిగిన తీరును, కారణాలను కంపెనీ ప్రతినిధులు వివరించారు. మొదటగా అచ్యుతాపురం సెజ్ లో ఎసెన్షియా ఫార్మా ప్రమాద ఘటనాస్థలిని పరిశీలించి అనంతరం లారస్ లేబ్స్ యూనిట్-%××% లో ఉన్న సమావేశ మందిరం లో వివిధ విభాగాల ఉన్నత అధికారులు, ఎసెన్షియా ఫార్మా కంపెనీ ప్రతినిధులతో జరిగిన సమావేశం లో ప్రమాదంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రమాదానికి గల కారణాలను, చోటుచేసుకున్న వైఫల్యాలను అధికారులు శాఖల వారీగా వివరించారు. అనంతరం వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమై వారి సూచనలు, సలహాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హై లెవెల్ కమిటీ చైర్ పర్సన్ వసుదా మిశ్రా మాట్లాడుతూ అందరి సూచనలు, సలహాలు స్వీకరించటానికి ఈమెయిల్ ఐడి, వాటప్ప్ గ్రూప్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని కమిటీ కన్వీనర్ కు ఆదేశించారు. కమిటీ రిపోర్టులో మంచి సూచనలను తప్పకుండా పొందుపరుస్తామని తెలియజేశారు. పరిశ్రమలలో ప్రమాదాల నివారణకు అందరి సహకారం, నిర్ణీత పరీక్షల నిర్వాహనలో భాగస్వామ్యం అవసరమని, అప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమని అన్నారు. అనంతరం పరవాడ ఫార్మాసిటీ లోని సినర్జిన్ యాక్టివ్ ఇన్గ్రేడియంట్స్ సంస్థ, యూనిట్-3 లో జరిగిన ప్రమాద స్థలిని పరిశీలించి అనంతరం వివిధ పరిశ్రమల ప్రతినిధులతో విశాఖ ఫార్మా లిమిటెడ్ సమావేశం మందిరంలో సమావేశమై వారి సూచనలు, సలహాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ పరిశ్రమలలో ప్రమాదాల నివారణకు అందరి సహకారం అవసరమని, దానికై విలువైన సూచనలు సలహాలు ఇవ్వటానికి ముందుకు రావాలని కోరారు. పరిశ్రమల పరిరక్షణకు, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం నుండి తమ పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హై లెవెల్ కమిటీ కన్వీనర్, డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చంద్రశేఖర్ వర్మ, ఎవి పటేల్ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చీఫ్ ఇంజనీర్ ప్రసాద్, డైరెక్టర్ ఆఫ్ బోయిలర్స్ ఉమామహేశ్వరరావు, ప్రొఫెసర్ రాఘవన్, ఆర్డీవో చిన్నికృష్ణ, జోనల్ మేనేజర్ ఏపీఐఐసీ హరి ప్రసాద్, జిఎం ఇండస్ట్రీస్ శ్రీధర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అడవి బిడ్డలకు అందని ద్రాక్షాల ప్రభుత్వ పాఠశాల : సిపిఎం




వి.ఆర్.పురం, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

పాలక ప్రభుత్వాల నిర్లక్ష్యానికి అడవి బిడ్డలకు నేటికీ ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రానికి పక్కా భవనం అందని ద్రాక్షాలా మరాయని సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబులు ఆరోపించారు. గురువారం మండలంలోని ములకనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోగల వీరపాపనకుంట గ్రామంలో సిపిఎం శాఖ మహాసభ జరిగింది. కార్యక్రమానికి పూనెం సత్యనారాయణ, సోయం చిన్నబాబు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. వీరపాపనకుంట గ్రామంలో పాఠశాల లేక, గిరిజన విద్యార్థులు మూడు కిలో మీటర్లు కాలి నడకన వెళ్లి, గొల్లగూడెం గ్రామంలోని పాఠశాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో నేటికీ అంగన్వాడి కేంద్రం, కనీసం ఆశా కార్యకర్త సైతం లేకపోవడం విచార కరమన్నారు. దీంతో గ్రామస్తులకు అత్యవసర వేళలో ప్రథమ చికిత్స అందే అవకాశం లేదన్నారు. తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి,వీరపాపనకుంట గ్రామంలో పాఠశాల, అంగన్వాడీ కేంద్రం మంజూరు చేయాలని,ఆశా వర్కర్ ను నియమించాలని వారు డిమాండ్ చేశారు. మహాసభ అనంతరం పార్టీ శాఖ నూతన అధ్యక్ష, కార్యాదర్శులుగా భద్రయ్య, మోసం శేఖర్ ను సభ్యులు ఎన్నుకున్నారు.కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పులి సంతోష్ కుమార్, మండల నాయకులు పంకు సత్తిబాబు, కమ్మ చిచ్చు సత్యనారాయణ, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులు మంచినీటి సమస్య తీర్చిన జమాల్ ఖాన్




చింతూరు, సెప్టెంబర్, 26 ప్రభాతవార్త

సాంఘిక సంక్షేమ హాస్టల్ లో త్రాగునీటి సమస్యను ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జామల్ ఖాన్ గురువారం పరిష్కారించారు. 200 మంది విద్యార్థులు ఉంటున్న వసతి గృహంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని,ఉన్న బోరు పూడిపోయి నీరు సక్రమంగా రాక విద్యార్థులు కాలకృత్యాలు తీ ర్చుకునేందుకు కూడా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. హాస్టల్ వార్డెన్ తాతాజీ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ను సంప్రదించి హాస్టల్ యొక్క పరిస్థితిని నీటి తీవ్రతను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్య తెలుసుకున్న జమాల్ ఖాన్ హాస్టల్ కు స్వయంగా వెళ్లి పరిస్థితిని సమీక్షించటం జరిగింది. అనంతరం గురువారం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బోరు వేయించారు. విషయం స్థానిక ఎంపీడీవో రవికుమార్ తెలుసుకొని బోరు ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. ప్రభుత్వ ఉద్యోగి వార్డెన్ స్థాయి వ్యక్తి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను జమాల్ ఖాన్ దృష్టికి తీసుకువెళ్లి నందుకు నేడు రూ 60 వేల రూపాయల వ్యయంతో మంచినీటి బోరు ఏర్పాటు చేయటం ఎంతో సంతోషకరమన్నారు. స్థానిక సమస్యలపై జమాల్ ఖాన్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ప్రజలు సమస్యలు చెప్పిన వెంటనే స్పందించి స్తూ ప్రజల సౌకర్యాలను కల్పిస్తూ ప్రజలకు కలిగే సమస్యలను తన సమస్యలుగా భావించి తానే స్వయంగా వెళ్లి పరిస్థితిని గమనించి తమ సిబ్బంది ద్వారా ప్రజా సమస్యల పరిష్కరిస్తున్న వైద్యులు జమాల్ ఖాన్ సేవలు అభినందనీయమన్నారు. జమాల్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల వారి కలలను క్రమశిక్షణతో మెలగాలని మంచినీరులా,అందరికీ ఉపయోగపడేలా సమాజంలో నడుచుకోవాలని నీరు ఎంత ముఖ్యమో సమాజంలో యువత కూడా అంతే ప్రాముఖ్య పాత్ర కలిగి ఉంటారని నేటి యువకులే నాటి మంచి సంఘ నాయకులు అవుతారని మంచి పనులను అలవాటు చేసుకుంటూ చెడు పనులకు దూరంగా ఉంటూ సమాజానికి ఉపయోగపడేలా తయారవ్వాలని ఈ సందర్భంగా సూచించారు. జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో వరద ముంపు గురై గత సంవత్సరం పాడైన బోర్ ను కూడా 6000 రూపాయల వ్యయంతో ప్రెస్సింగ్ చేయడం జరిగింది. హాస్టల్ విద్యార్థుల త్రాగునీటిసమస్య ను పరిష్కరించినందుక జమాల్ ఖాన్ను విద్యార్థులు హాస్టల్ సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, ట్రస్ట్ కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ట్రస్ట్ సభ్యులు ఎస్ కే రియాజ్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురానికి తాగు నీటి కష్టాలు తీర్చండి

గొలుగొండ సెప్టెంబర్, 26 ప్రభాతవార్త



లింగంపేట పంచాయతీ శివారు రామచంద్రపురం గ్రామంలో తాగునీటి కష్టాలు తీర్చడి అంటూ మహిళలు ఆందోళన చేపట్టారు. గ్రామ ప్రజలకు తాగునీటిని అందించే 5వేలు లీటర్లు సోలార్ వాటర్ ట్యాంకు పథకం ఉన్నప్పటికీ వాతావరణ ప్రభావం వల్ల మీరు సరఫరా జరగలేదు. . ఈ పథకాన్ని మాజీ మంత్రి ప్రస్తుత స్పీకర్ అయ్యన్నపాత్రుడు 2017లో మంజూరు చేశారు. సోలార్ ట్యాంక్ కావడంతో రెండురోజులుగా వాతావరణం మార్పుతో నీటి సమస్య ఏర్పడిందన్నారు. గ్రామంలో ఉన్న రెండు చేతిబోర్లు ఒక్క బోరు నూతనంగా నిర్మించడంతో బురద నీరులా వస్తుందని తెలిపారు. మరో బోరు రిపేర్ దీంతో గత మూడు రోజులుగా తాగునీటికట్లు పడుతున్నామని మహిళలు బిందెలు ఖాళీ బిందెలతో నిరసన తెలియజేశారు. అధికారులు తమ సమస్యను పరిష్కారం చేసి తాగునీరు అందించాలని కోరుతున్నారు. లింగంపేటలో భారీ మంచినీటి పథకం నుండి తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మహిళలంతా కోరుతున్నారు.

### వందరోజుల్లో మంచి చేసిన

## మంచి ప్రభుత్వం..

### ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి





రాజవొమ్మంగి సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో మంచి చేసిన మంచి ప్రభుత్వ మని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. గురువారం రాజవొమ్మంగి మండలంలో గల చికిలింత, లోదొడ్డి, వాతంగి. గ్రామాల్లో మంచి ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. చికిలింత లో ఇంటింటికీ తిరిగి మంచి ప్రభుత్వ స్టిక్కర్లను అంటించారు. అనంతరం జరిగిన సభలో వందరోజులు ప్రభుత్వ. ప్రగతి, తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన నుండి తను సొంతంగా అంబులెన్స్ ఏర్పాటు , రాజవొమ్మంగి ఏ. పి.ఆర్.లో విద్యార్థినులకు త్రాగునీటి పైపులైన్, కష్టకాలంలో ఉన్నవారికి ఆర్థిక సహాయాలను అందిస్తున్నట్లు సభలో శిరీషాదేవి వివరించారు. లోదొడ్డి లో ఇంటింటా స్టిక్కర్లను అంటించి ప్రభుత్వ అభివృద్ధి ని ఎమ్మెల్యే వివరించారు. వందరోజుల్లో చేసిన ప్రగతిని ఎమ్మెల్యే సభలో వివరించారు. మంచి ప్రభుత్వ కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. లోదొడ్డి గ్రామానికి త్రాగునీటి పథకం, పాకవెల్తీ..హోసనగిరి, కిండంగి,సార్లంక గ్రామాలకు రహదారులు సౌకర్యాలు, కిండంగికి విద్యుత్ సౌకర్యానికి సహకరించాలని సర్పంచ్ లోతా రామారావు ఎమ్మెల్యే ను.కోరారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్టాల్, ప్రభుత్వ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లోదొడ్డి పంచాయితీ కార్యదర్శి హేమశ్రీ ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు ఎమ్మెల్యే ని శాలువా కప్పి సన్మానించారు. వాతంగిలో కూడా కార్యక్రమాలు జరిగాయి. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, నియోజకవర్గ టిడిపి పార్టీ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్, మండల టి.డి.పి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మండల జనసేన అధ్యకులు బోదిరెడ్డి త్రిమూర్తులు, మండల బీజేపీ అధ్యక్షులు తాము సూరిబాబు, లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు, చికిలింత సర్పంచ్ కె.సూరిబాబు, మండల టి.డి.పి.ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, యంపీడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ అల్లు సత్యనారాయణ, ఏ. పి.యం ఆదినారాయణ, ఏపిఓ సురేష్ కుమార్, సి.డి.పి.ఓ ఎల్.దేవమణి, పశువైద్యాధికారి తరుణ్ కుమార్, ఏ. ఇ వీరభద్రరావు, విద్యుత్ సబ్ ఇంజనీర్ సురేష్ కుమార్, యం.ఇ. ఓ..2 టి.సూరయ్యరెడ్డి, ఏ. ఇ సీతారాం నాయక్, సి.ఐ సన్యాసినాయుడు, ఎస్.ఐ చిన్నబాబు, ఐ సి డీఎస్ సూపర్ వైజర్లు అమ్మిరాజు, నాగజయలక్ష్మి, పంచాయితీ కార్యదర్శులు రాంబాబు, హేమశ్రీ, శ్రీనివాస్, వి.ఆర్.ఓ వెంకటరెడ్డి, మండల నాయకులు గణజాల తాతారావు, మాజీ ఎంపిపి రెడ్డి రమణ, చీడిపల్లి అప్పారావు, కొచ్చా లోకేష్, ముప్పన సావిత్రి, కొప్పిలి శ్రీనివాస్ రెడ్డి, తమదాల సత్యనారాయణ, కాకర శంకురమయ్య, జనుమూరి రాజబాబు, ఆవూరి సింహాచలం, కొచ్చా రాంబాబు, బారంగి అనుదీప్, చెక్కా పండుబాబు, వజ్రపు అప్పారావు, కోటంశెట్టి సత్యనారాయణ, కొపూరి రత్నం, పెదిరెడ్ల సత్యనారాయణ, జెట్టి మధు, భారీ ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి సి.ఐ సన్యాసినాయుడు పర్యవేక్షణలో జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.

## విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు.. సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



గొలుగొండ సెప్టెంబర్, 26 ప్రభాతవార్త

విద్యార్థులు నైపుణ్యం తో పాటు వ్యక్తిగత భావం కూడా పెంపొందించుకోవాలని శ్రీ సత్య సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో బ్యాచ్ రచన పోటీలు నిర్వహించారు. జిల్లా పరిషత్, జూనియర్ కళాశాలలో శ్రీ సత్య సాయి సేవా సంస్థల నారాయణ సేవ జిల్లా ఇన్చార్జి దుల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ పోటీలను ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులు గురువులు పట్ల ప్రేమ అనురాగం కలిగి ఉండాలని, దైవభక్తిని పెంపొందించుకోవాలని తద్వారా సమాజంలో గుర్తింపుని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు కొంగ సింగి భజన మండలి కన్వీనర్ సత్యనారాయణ, సత్య సాయి సంస్థల వాలంటీర్లు, జి వి రమణ, సంస్థ కన్వీనర్ రామకృష్ణ తోపాటు పలువు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నక్కపల్లి సబ్ రిజిస్టర్‌గా "చెన్న"

నక్కపల్లి, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త

నక్కపల్లి సబ్ డివిజన్ సబ్ రిజిస్టర్ గా చెన్న నరసింహా మూర్తి నియమితులయ్యారు. ప్రస్తుతం కోటవురట్ల సబ్ రిజిస్టర్ గా పనిచేస్తున్నారు. ఇక్కడ పనిచేసిన జిలాని గౌసియా బేగం సబ్బవరం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. బేగం ఉత్తమ అధికారిగా మన్నలను పొందారు. నరసింహమూర్తి శుక్రవారం బాధ్యతలు చేపట్టనున్నారు.

### అల్లూరి జిల్లా అధ్యక్షులుగా

## పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు

### వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలిగా మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి నియామకం:

పాడేరు, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త



వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా వైసిపి అధ్యక్షులుగా పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వరరాజు ను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటి వరకు అల్లూరి జిల్లా అధ్యక్షులుగా పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి వ్యవహరిస్తు ఉన్నారు.వీరిద్దరికీ పార్టీ అధిష్టానం పదవులను మార్పు చేసారు.పాడేరు ఎమ్మెల్యేగా ఉన్న విశ్వేశ్వరరాజు వై సీ పీ ఎస్టీ సెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా ఉండగా ఆ పదవి పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని నియమిస్తు ఉత్తర్వులు జారీ చేయగా అల్లూరి జిల్లా అధ్యక్షులుగా పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.భాగ్యలక్ష్మి ని రాష్ట్ర కమిటీలో చోటు కల్పిస్తూ అదనంగా వైసిపి పొలిటికల్ అఫైర్ కమిటీ సభ్యులుగా నియమించారు.ఇక నుంచి పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు అల్లూరి జిల్లా వ్యాప్తంగా పర్యటనలు చేస్తూ అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న అరకు,పాడేరు,రాంప చోడవరం నియోజక వర్గాల్లో వైసిపి బలోపేతానికి అలాగే భవిష్యత్ లో జరగ నున్న స్థానిక సంస్థల ఎన్నికలు సర్పంచ్,ఎంపీటీసీలు, జెడ్పీటిసిలు ఎన్నికలను ఎదుర్కోవలసి ఉంది.ఎప్పటి నుంచి ఆదిశగా పార్టీని బలోపేతం చేస్తూ పటిష్ట పరచడానికి ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు కృషి చేయాల్సి ఉంది.

### కరోనా కోవిడ్ -19 భోజన బిల్లులను

## ప్రభుత్వం మంజూరు చేయాలి

### చైతన్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రవికుమార్ డిమాండ్


పాడేరు, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త



కోవిడ్ 19 లో కరోనా కోవిడ్ సోకిన రోగులకు పాడేరు యువజన శిక్షణ కేంద్రంలో (కుమ్మరి ఫుట్ ) వై టి సి లో చికిత్స పొందుతున్న వారికి అప్పటి ఐటీడీఏ పి ఓ సలీజమాల వెంకటేశ్వరన్ ఆదేశాలు కు మొదటి దశ లో మూడు పూటలా ఉదయం రాగి మాల్ట్, అల్పాహారం, మధ్యాహ్నం చికెన్ భోజనం, రాత్రి బోజనం, పుల్కా తో వాటర్ ఐదు లీటర్లు, (వాటర్ బాటిల్స్ మంచి నీరు) రాత్రి భోజనము మెనూ ప్రకారం బోజనాలను పెట్టిన భోజన బిల్లులు ఇప్పటి వరకు రాష్ట్ర ఖజానా నుండి గత ప్రభుత్వం మంజూరు చేయలేదని చైతన్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రవికుమార్ పెనుమాక గురువారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటన తెలిపారు, పాడేరు ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయ కుమార్, ఆప్పటి గిరిజన సంక్షేమ సహాయ అధికారి ATWO రజని పర్యవేక్షణ లో తాము మా సంస్థ ఆధ్వర్యంలో కొన్ని రోజులు బోజనాలను పెట్టామని ఇప్పటి వరకు అధికారులు నిర్లక్ష్యంగా తమకు రావలసిన బిల్లు మంజూరు చేయలేదని ,ఆరకు, చింతపల్లి వై టి సి ల్లో కూడా భోజనాల బిల్లును చెల్లింపు చేయలేదని వాపోయారు,రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అయినా బిల్లును మంజూరు చేయాలని రవికుమార్ ప్రకటన లో కోరారు, గతంలో అనేకసార్లు పాడేరు ఐటీడీఏ గ్రీవిన్స్ లో బిల్లు కోసం అర్జీ పెట్టనా అధికారుల ఎండార్స్మెంట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఖజానా ద్వారా బిల్లు రానున్నాయని లిఖితపూర్వకంగా ఎండార్స్మెంట్ ఇచ్చారు,గత ప్రభుత్వం ఐటీడీఏ నిధులు కూడా కోవిడ్ కేర్ సెంటర్ కి నిధులు వాడుకొని సుమారు ఎనభై లక్షలు రూపాయలు వరకు వడుకున్నారని మా లాంటి ఫుడ్ వెండర్స్ కి (సి ఎఫ్ ఎం ఎస్) ద్వారా ప్రభుత్వం ఇవ్వనున్నామని ఎండార్స్మెంట్ లో పేర్కొన్నారు అని ఇప్పటి ఐటీడీఏ పీవో అప్పటి సబ్ కలెక్టర్ ఎండర్స్మెంట్ కాపీ పంపారని ఇప్పటి కైనా ఆయా వై టి సి ల్లో ఫుడ్ వెండర్స్ కి కరోనా కోవిడ్ కేర్ సెంటర్ భోజనాలు బిల్లు మంజూరు కు జిల్లా కలెక్టర్ చొరవ చూపి నిధులు వచ్చేలా ప్రయత్నం చేయాలని రవికుమార్ పెనుమాక కోరారు,

## లూసం, చౌడుపల్లిలో ఐసిడిఎస్ పోషణ వేడుకలు

కొయ్యూరు, సెప్టెంబర్, 26, ప్రభాతవార్త



పోషణ వేడుకల్లో భాగంగా గురువారం కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రాజేంద్ర పాలెం సెక్టార్లోని లూసాం చౌడుపల్లి గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా హామ్లెట్ గ్రామాల్లో 6 సం. లోపు పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో బరువులు, ఎత్తులు తీయటం ఎంత ప్రాముఖ్యమో? గ్రామస్తులకు వివరించారు. అలాగే అంగన్వాడీ కార్యకర్తలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుపుతూనే, తల్లిదండ్రులు కూడా తమ ప్రతిబిడ్డ వయస్సు కు తగినట్లు ఎత్తు బరువులు ఎంత ఉండాలి? అనే విషయంపై డెమో చేసి చూపించారు. ఏడుగురు గర్భవతులకు సామూహిక సీమంతం చేశారు. గ్రామంలో పోషణర్యాలీ చేసి గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రతలు తెలియజేసారు. పోషణ వేడుకలు నిర్వహణ పట్ల గ్రామస్తులు సంతొషం వ్యక్తం చేశారు. కాగా పోషణ స్టాల్ కూడా ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, సిడిపిఓ విజయకుమారి, సూపర్వైజర్ మహాలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, రాజేంద్రపాలెం సెక్టార్ పరిధి18మంది కార్యకర్తలు ,ఆశ ,మెడికల్ టీం పాల్గొన్నారు.

## కళారంగానికి చెన్నా సేవలు ఆదర్శప్రాయం

జగదాంబ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త




మూడున్నర దశాబ్దాలుగా సాంస్కృతిక రంగానికి ప్రముఖ సంఘసేవకుడు చెన్నా తిరుమలరావు అంది స్తున్న సేవలు ఆదర్శప్రాయ మైనవని ఉపకార్ ట్రస్ట్ అధ్యక్షులు డా.కంచర్ల అచ్యుతరావు అన్నారు. ఫ్యామిలీ మెలోడీస్ ఆద్వ్యంలో గురువారం సాయంత్రం అక్కయ్యపాలెం స్వరాలయ స్టూడియోలో కళా సేవకుడు చెన్నాతిరుమలరావును ఘణ:ఘ్నూ షణ్మాహణజ:ఛ్నాఖ/? ఋ ష:ధఙ్భంగా కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ కళల్ని, కళాకారుల అభ్యున్నతికోసం అహర్నిశలు శ్రహజస్తున్న నిస్వార్థ సేవకులు చెన్నాతిరుమలరావును సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. సన్మానగ్రహీత చెన్నాతి తతిరుమలరావు మాట్లాడుతూ తనపై ఇంతటి అబిమానాన్ని చూపిస్తున్న కళాకారుల్ని, సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా నిర్వహించిన ప్రత్యేక సినీ సంగీత విభావరిలో విశ్వప్రసాద్, హర్షప్రియ పాడిన 'ఈ రేయి తీయనిది' మనోహర్, కోమలి పాడిన లలిత ప్రియకమలం, శివనారాయణ,దుర్గ పాడిన ప్రియతమా నను పలుకరించు, బొమ్మిడి సత్యనారాయణ మాధురి పాడిన అలివేణి ఆణిముత్యమా, ఎస్ఎన్ రావు సాత్విక, పాడిన మాదారి తేనే పాటలను మధురంగా ఆలపించి అందరి మన్ననలు పొందారు.

## అవగాహనతోనే హైపర్‌టెన్స్‌తో వచ్చే కంటి సమస్యలకు చెక్

ఆరిలోవ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



హైపర్‌టెన్షన్‌తో వచ్చే కంటి నరాల ఉబ్బుతో దీర్ఘకాల తీవ్రమైన తలనొప్పి, ద్వంద్వ దృష్టి, మసకగా కనిపించటం వస్తుం దని ప్రారంభ దశలో నేత్రవైద్యున్ని కలిస్తే సమస్య సరిచేస్తారని ఎల్వీప్రసాద్ అసుపత్రి విభాగధిపతి డా. వీరేంద్ర సచ్‌దేవా అన్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రిలో నిర్వహించిన ఇడియో పతిక్ ఇంట్రాక్రానియల హైపర్‌టెన్సన్ అనే ఆనారోగ్య సమస్యపై నిర్వహించిన అవగాహన కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ మహిళల్లో ముఖ్యంగా 20 నుంచి 50 ఏళ్ళ వారిలో సైరాయిడ్స్, యాంటిబయోటిక్స్, గర్భనిరోధక, విటమిన్-ఎ మందులు దీర్ఘకాలంగా వాడుతున్న వారికి ఈ ముప్పు వస్తుందన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించి కంటినరాలలో గానీ మెదడులో గానీ ద్రావణం చేరిఉంటే తొలగించి సమస్య పరిష్కారానికి కృషిచేయవచ్చని నిర్లక్ష్యం పాటిస్తే చూపుకోల్పోయే ప్రమాదం ఉంటుందని అన్నారు. పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వ్యాధి లక్షణాలు, ఎవరెవరికీ ముప్పు, చికిత్సా విధానాలు, ఎలాంటి పరిణామాలకు దారితీస్తోంది వైద్యబృందం వివరించారు. డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు.

## ప్రపంచ ఆల్జీమర్స్ డీసీజ్ దినముపై అవగాహన : డాక్టర్ కుప్పిలి సురేష్‌బాబు

మధురవాడ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



ముసలితనంలో ఎదురయ్యే అనేక శారీరక సమస్యలతో పాటు మరింత ఇబ్బంది పెట్టే భారంగా మార్చే ఒక సమస్య ఈ అల్జీమర్స్ వ్యాధి సాధారణంగా వయసు పైబడిన కొద్దీ మతిమరుపు సహజము జనరల్ గా ఈ మతిమరుపు 65సంవత్సరములు దాటిన వారిలో వచ్చును మెదడు పనితీరులో వచ్చే మార్పుల వలన ఈ మతిమరుపు వచ్చును కారణములు వృద్ధాప్యంలో వచ్చే మతిమరుపుకు ఆల్జీమర్స డీసీజ్ ప్రధాన కారణము తలకు దెబ్బలు తగలడం వలన మెదడు కణాలు దెబ్బతినడం వలన మెదడులో నీరు పట్టడం వలన విపరీతమైన ఒత్తిడి వలన 70శాతం వరకు వంశపారంపర్యంగా వస్తుంది. తరుచూ చేసే పనులు మర్చిపోతారు. ఇంటికి త్రోవ మర్చిపోవడం తనపేరు మర్చిపోవడం, భార్యపిల్లలు పేర్లు మర్చిపోవడం గుర్తించలేకపోవడం లెక్కలు వేసే సామర్థ్యం తగ్గుతుంది. తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమనగా తలకు గాయాలు తగలకుండా చూసుకోవాలి మెదడుకు పదును పెట్టే పనులు చేయలని అనగా క్యారం బోర్డు చదరంగం ఆటను ఆడడము ఒత్తిడికి దూరంగా ఉండాలి, రక్తపోటును మధుమేహం ఆదపులో ఉంచుకోవాలి కేవలం మతిమరుపు ఉన్నంత మాత్రాన ఈ వ్యాధినినిర్ధారించే లేము. వ్యాధి నిర్దారణ పరీక్షలు ఏమనగా అవి ఎంఆర్ఐ స్కాన్ పెట్ స్కాన్ కొన్ని రకల రక్త పరీక్షలు నివారణ చికిత్స ఎలా అనగా వ్యాధిని నివారించడానికి గాని తగ్గించడానికి గాని ఎటువంటి శాశ్వత చికిత్స లేదు తాత్కలిక ఉపశమనం కొరకు వ్యాధి తీవ్రతను తగ్గించుటకు కొన్ని మందులు ఉన్నాయి. ప్రారంబంలోనే గుర్తించి వైద్యున్ని సంప్రదిస్తే కొంతవరకు తగ్గుతుంది. ఈ వ్యాధికి కచ్చితమైన కారణం ఇంతవరకు తెలియలేదు. పై విధంగా ప్రపంచ అల్జీమర్స్ దినం పై అవగాహనను దిపిఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్ విశాఖ శాఖ సామాజిక ప్రజా వైద్యులు డాక ్టరు కుప్పిలి సురేష్‌బాబు తెలిపారు.


## 27,28,29 తేదీల్లో కళాభారతిలో 'వైశాఖి నృత్యోత్సవం'

జగదాంబ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

సాంప్రదాయ నాట్యప్రియులు ఎప్పుడెప్పుడని ఎదురుచూసే 'వైశాఖి నృత్యోత్సవం'ను ఈనెల 27,28,29 శుక్ర,శని,ఆదివారాల్లో ప్రతిరోజు సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో జరగనున్నాయి. యునెస్కో వారి అంతరాజతీయ నాట్యమండలి సభ్యత్వం, ఐఎస్ఒ 9001-2015 యోగ్యతాపత్రం కలిగినప్రతిష్టాత్మక సంస్థ నటరాజ్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమి వయవస్థాపక అధ్యక్షులు బత్తిన విక్రమ్‌గౌడ్ సంచాలకత్వంలో జరుగుతున్న అఖిలభారత శాస్త్రీయ నృత్యోత్సవాలలో ఇది 16వ సంపుటి, విశాఖనగరానికి మకుటాయమానంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనా నాణ్యత, నైపుణ్యాలు, ప్రమాణాలు కలిగిన విభిన్న సంస్థలు, వ్యక్తుల సమాహారం ఈ ఉత్సవం.ఈ ఏడాది మూడు రోజులపాటు నిర్వహించే వైశాఖి నృత్యోత్సవంలో మొత్తం 11 వైవిధ్యభరితమైన బృందం, ఏకకేళీ నాట్యప్రదర్శనలు చోటు చేసుకుంటాయి.నాట్యం ప్రదర్శించే కళాకారులకు వారి స్థాయిని బట్టి నిపుణుల కమిటి ఎంపిక చేసిన వారికి పురస్కారాలను ఏరోజుకారోజు అతిధుల చేతుల మీదుగా అందచేస్తారు.కార్యక్రమానికి ముందు పావుగంట సేపు భారతీయ కళల ద్వారా ధ్యానం' అన అంశాన్ని ఈ ఏడాది నుంచి ప్రవేశపెట్టడం గమనార్హం.27వ తేదీ తొలిరోజు దర్మశ్రీ అవార్డుగ్రహీత ప్రతిభా ప్రహ్లాద్ (న్యూఢిల్లీ) భరతనాట్యం, పౌశాలీ చటర్జీ బీందం (పశ్చిమ బెంగాల్) మణిపురి నాట్యం జై మా దుర్గా కళాపరిషత్ బృందం (ఒడిషా) సంబల్‌పురి నృత్యం 28 శనివారం పద్మశ్రీ అవార్డుగ్రహీత ఇలియానా సిటారిస్టిఇ బృందం (ఒడిషా) ఒడిస్సీ నట్యశ్రీ అవార్డు గ్రహీత గీతా నారాయణ్ సూదగాని (ఆంధ్రప్రదేశ్) కూచిపూడి దుర్గా ఆర్యబృందం (జర్మనీ) కతక్ రీతూ ఆకాష్ లావని జానపద నృత్యం నాగపూర్.29వ తేదీ కళైమామని అవార్డు గ్రహీత మూర్తి మాధవపెద్ది (తమిళనాడు) కూచిపూడి రూపశ్రీ మహాపాత్రా బీందం (ఒడిషా) మహారి నాట్యశ్రీ అవార్డు గ్రహీత చిత్ర సకుమారన్ (మోహినీయాట ం) కేరళ కళింగపైకా సృజనాత్మక బృందం (ఒడిషా) పైకా జానపద నృత్యం ప్రదర్శిస్తారన్నారు.

## 'టీ విత్ ఎవ్రీథింగ్' నాటక ప్రదర్శన

ఆరిలోవ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



'ది టోర్న్ కర్టెన్స్' మాలా పాషా ఆధ్వర్యంలో బీచ్ రోడ్ పార్క్ హొటల్‌లో ఈ నెల 28న 'టీ విత్ ఎవ్రీథింగ్' నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు గ్రూప్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. 1971లో స్థాపితమైన ది టోర్న్ కర్టెన్స్ గ్రూపు 53 ఏళ్లుగా హైదరాబాద్‌లోని పురాతన సంస్థగా భారతదేశం, యు ఎస్, కెనడా, దుబాయ్ దేశాలలో 100 పైగా నాటకాలు, 300 పైగా ప్రదర్శనలను అందించినదని, విశాఖలోని థియేటర్ ప్రేక్షకుల కోసం ది పార్క్ హొటల్లో 'టీ విత్ ఎవ్రీథింగ్' నాటక ప్రదర్శన ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. 'ది గుడ్ డాక్టర్' నుండి స్వీకరించిన 'టీ విత్ ఎవ్రీథింగ్' ప్రఖ్యాత రష్యన్ నాటక రచయిత అంటోన్ చెకోవ్ రాసిన కథలు, నాటకాల ఆధారంగా అనేక లఘు నాటికలు చేరి ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా మాలా పాషా మాట్లాడుతూ సామాజిక ప్రభావాన్ని సృజించుటలో మేము ముందుంటామని, నగరంలోని పురాతన థియేటర్స్ నందు ఒకరిగా, మేము సామాజిక మార్పుకు దోహదం చేసే అంశాలు ఎంచుకుంటామని, మరెన్ని వివరాలు కొరకు 9959611757 నెంబరును సంప్రదించాలని కోరారు.

## టయోటా డ్రీమ్‌కార్ ఆర్ట్ కాంటెస్ట్ విజేతల పేర్లు ప్రకటన

అల్లిపురం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

17వ గ్లోబల్ టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెటయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట విజేతల పేర్లు ప్రకటించారు. టయోటా స్ మెమరీ కార్ పేరుతో రూపొందించిన పలువురు ఊహాత్మక సృష్టి 90దేశాలు ప్రాంతాలలో 712,845ఎంట్రీల యొక్క విశేషమైన పూల్ నుంచి టాప్ 26 ప్రపంచ ఫైనలిస్టలలో స్థానాన్ని సంపాదించుకున్నారు. 12-15ఏళ్ల విభాగంలో విశాఖ నగరానికి చెందిన యంగ్ ఆర్టిస్ట పి లక్ష్మి సహస్ర విజేతగా నిలిచారు. ఆమె సాదించిన అత్యుత్తమ విజయానికి గుర్తింపుగా, ఆమెకు యూఎస్డీ 3వేలు బహుమతి లభించింది. టయోటా డ్రీమ్ కార్ ఆర్ట కాంటెస్ట 2004లో టొయోటా మోటార్ కార్పొరేషన్ ద్వారా ప్రారంభించబడిందని టీకేయం ప్రాంతీయ ప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు. పిల్లలను వారి డ్రీమ్ కార్లను ఊహించడానికి రూపొందించడానికి ప్రోత్సహిస్తుందన్నారు. 144దేశాలు ప్రాంతాల నుంచి 9.4మిలియన్లకు పైగా పిల్లలు పాల్గొన్నారన్నారు. 15ఏళ్లు అంతకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ఈ పోటీని మూడు విభాగాలుగా విభజించామన్నారు. ఈసంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా 26మంది విజేతలు ఎంపికయ్యారన్నారు.

## 3నుంచి దుర్గామల్లేశ్వరి ఆలయ శరన్నవరాత్రి మహోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ

### -దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



ఆక్టోబర్ 3నుంచి దుర్గామల్లేశ్వరి ఆలయ శరన్నవరాత్రి మహోత్సవాలు పోస్టర్ ను దక్షిణ నియోజకవర్గం ఎమె ్మల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆలయ అధ్యక్షులు మార్గాన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రాంనగర్లో వెలసిన దుర్గా మల్వేశర ఆలయం దగ్గర దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వచ్చే నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఉత్సవాలు జరుగను న్నాయి. ఈసందర్భంగా దుర్గా దేవి ఉత్సవాలు పోస్టర్ విశాఖ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆవిష్కరించారు. 3వ తేదీన అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపుతో పాటు బాలత్రిపురసుందరీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. 4వ తేదీ గాయిత్రీ దేవి గా 6న లలితా త్రిపుర సుందరీదేవిగా , 7వ తేదీన మహా చండీదేవిగా, 7వ తేదీన మహాలక్ష్మీ దేవిగా 9వ తేదీన శ్రీకనకదుర్గాదేవిగా , 11వ తేదీన మహిషాసుర మర్ధని దేవిగా, 12వ తేదీన రాజరాజేశ్వరి దేవిగా అమ్మవారికి అలకరించి దుర్గాదేవి శరన్నవ రాత్రి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈకార్యక్రమంలో ఉత్తరాంధ్ర బీసీ సంఘ కన్వీనర్ రాజుగౌడ్ యాత, నెక్కెళ ్ళ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## స్టెప్పులతో హుషారెత్తించిన ఎఎన్ఆర్ సినీ గీతాలు

జగదాంబ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



ఆల్‌ఫ్రెండ్స్ మ్యూజిక్ అసోసియేసన్ ఆధ్వర్యంలో నటసామ్రాట్ డా.అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకుని స్వరార్చన సంగీత సంస్థ నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం ఆకట్టుకుంది. దీనిలో భాగంగా ఎఎన్ఆర్ నటించిన పలు చిత్రాల్లోని హుషారైన పాటలు డి.భూవతిరావు,కృష్ణంరాజు,నర్సింగరావు, వెంకట్, రంజిత తదితర గాయనీమణుల సహకారంతో ఎఎన్ఆర్ నటించిన చిత్రాల్లోని హుషారైన గీతాలను మధురంగా ఆలపించారు. ఈ సందర్భంగా ప్రేమ్‌నగర్ చిత్రంలోని 'నేను పుట్టాను ఈ లోకం ఏడ్చింది' పాటను గాయకుడు డి.భూపతిరావు స్టెప్పులేస్తు ఆలపించిన దృశ్యం అందరిని హుషారెత్తించింది. గాయకుడు కృష్ణంరాజు ఆలపించిన పలు పాటలు అందరిని అలరించాయి.ఈకార్యక్రమంలో కొణతాలరాజు, సన్‌మూర్తి, సిహెచ్.వి.సత్యనారాయణ,ఫణిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యశాఖాధికారి ఆధ్వర్యంలో లోటస్ హాస్పిటల్ తణిఖీలు

మధురవాడ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



జిల్లా వైద్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు టీం తో కలిసి సిరిపురంలో గల లోటస్ హాస్పిటల్ యూనిట్-1, యూనిట్ -2 ఆసుపత్రును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈరెండు ఆసుపత్రులకు అల్ట్రాసౌండ్ స్కానింగ్ రిజిస్ట్రేషన్ ఉన్నదీ లేనిదీ తనిఖీ చేసి ఫారం ఎఫ్‌లు ఆన్లైన్‌లో అప్లోడ్ చేస్తున్నారో లేదో అని 5శాతం ఉచిత స్కానింగ్స్ చేస్తున్నారో లేదో అని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్ మైంటైన్ చేయలని , గర్భస్థ పిండ లింగనిర్ధారణ చట్ట రీత్యానేరం అని తెలిపే సైన్ బోర్డు ప్రతీ స్కాన్ సెంటర్ వారు నిర్దేశిత ప్రదేశాలు డిస్ప్లే చేయలని ఆదేశిస్తూ పలు సూచనలు చేశారు ప్రతీ స్కాన్ సెంటర్ లోను గైనకాలజిస్ట రేడియాలజిస్ట్ తప్పనిసరిగా ఉండాలని డాక్టర్స్ అర్హత సర్టిఫికేట్స్ స్కానింగ్ కేంద్రములో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈసందర్భంగా డా. బి ఉమాపతి, డిపిఎంఒ బి నాగేశ్వరరావు, డెమా నాగభూషణం ఎంపిహెచ్ఈఒ , ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐపిలపై వైట్‌ఓక్ క్యాపిటల్ మ్యూచువల్ ఫండ్ నివేదిక

ఆరిలోవ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ ను మార్కెట్ సైకిల్ ఎగువన ప్రారంభించడం లేదా దిగువన ప్రారంభించడంలలో ఏది మంచిది అనే శీర్షికతో వైట్‌ఓక్ క్యాపిటల్ ఏఎంసి యొక్క మునుపటి ఎస్ఐపి నివేదికకు కొనసాగింపుగా, కంపెనీ ఎస్ఐపి ఎగువనా లేదా దిగువనా పై మరిన్ని అంతర్దృష్టులతో ముందుకు వచ్చింది. ఈక్విటీ మార్కెట్ దాని ఎగువ నుండి 20 శాతం కంటే ఎక్కువ పడిపోయిన అన్ని కలాలను పరిగణనలోకి తీసుకుంటుంది. దిగువ పట్టిక ఇద్దరు పెట్టుబడిదారుల పెట్టుబడి సారాంశాన్ని సూచిస్తుంది. ఒకరు వివిధ మార్కెట్ సైకిల్ ఎగువన రూ. 10,000 నెలవారీ ఎస్ఐపీ ను ప్రారంభించారు. మరొకరు దిగువన ప్రారంభించారు. అనే దానిపై వివరాలు పొందుపరిచారు. మార్కెట్ సైకిల్ దిగువన ప్రారంభమైన ఎస్ఐపీలకు రాబడి స్వల్పంగా ఎక్కువగా ఉన్నప్పటికీ, ఎగువన ప్రారంభమైన ఎస్ ఔ పీలకు రూపాయి టర్మ్ లో సంపూర్ణ లాభం చాలా ఎక్కువగా ఉండటం గమనార్హం. అలస్యంగా ప్రారంభించడం వల్ల దీర్ఘకాలంలో కాస్ట్ ఆఫ్ డిలే భారీగా ఉంటుంది. మార్కెట్ దిగువ స్థాయికి చేరుకోవడానికి ఎంత ఎక్కువ సమయం పడుతుందో, మిగిలిన అన్ని విషయాలను స్థిరంగా ఉంచే కాస్ట్ ఆఫ్ డిలే అంత ఎక్కువగా ఉంటుంది. మీరు ఎగువన ప్రారంభించారా లేదా దిగువనపారంభించారా అనే దానితో సంబంధం లేకుండా రాబడి యొక్క స్వల్ప వ్యత్యాసం కూడా దీర్ఘకాలికంగా తొలగిపోతుంది.

## హెల్త్ సిటీలో రెయిన్బో ఆసుపత్రి, స్టార్ పినాకిల్ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీలు

### -జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు

మధురవాడ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు టీంతో కలిసి హెల్ ్త సిటీ లో గల రెయిన్బో ఆసుపత్రిని, స్టార్ పినాకిల్ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈరెండు ఆసుపత్రులకు అల్ట్రాసౌండ్ స్కానింగ్ రిజిస్ట్రేషన్ ఉన్నది లేనిదీ తనిఖీ చేసి ఫారం ఎఫ్‌లు ఆన్లైనోలో అప్లోడ్ చేస్తున్నారో లేదో , 5శాతం ఉచిత స్కానింగ్స్ చేస్తున్నారో లేదో అని అడిగి తెలుసుకున్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్ట రీత్యానేరం అని తెలిపే సైన్ బోర్డు ప్రతీ స్కాన్ సెంటర్ వారు నిర్ధేశిత ప్రదేశాలు డిస్ప్లే చేయాలని ఆదేశిస్తూ పలు సూచనలు చేశారు. ప్రతీ స్కాన్ సెంటర్ లోను గైనకాలజిస్ట రేడియాలజిస్ట తప్పని సరిగా ఉండాలని స్కానింగ్ కేంద్రములు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమంను పర్యవేక్షించి వాక్సిన్ పోటేన్సియల్ గురించి వాక్సినేషన్ కు ముందుగా ప్రణాళిక వేసుకోవడం గురించి తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న వారందరికి అభయాప్‌లో ఐడి లు శతశాతం క్రియేట్ చేయాలని తెలియజేశారు. సిబ్బంది అందరికి ఎఫ్ఆర్ఎస్ హాజరు వేయాలని సమయపాలన పాటించాలని లీవ్ రిజిస్టర్ మూమెంట్ రిజిస్టర్ మైంటెన్ చేయాలనీ తెలియజేశారు. అదేవిధంగా అక్కడ జరుగుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ఆక్టివ్ సర్వేలెన్స్ ఆఫ్ మలేరియా డెంగ్యూ కేసులు ఉన్నవో లేవో నఅఇ సర్ ్వ లేన్స్ చేయాలని తెలిపారు. నీరు కాచి చల్లార్చిన నీటిని నిల్వలు లేకుండా చేసుకోవాలని మురికి కాల్వలు ఎప్పటి కప్పుడు శుభ్రత చేయించేకోవాలని దోమకాటుకు గురికాకుండా దోమ తెరలు వాడాలని ఆరోగ్య సిబ్బందికి స్థానిక ప్రజలకు తెలియజేశారు డా.బి ఉమాపతి, పిడిఎంఒ బి నాగేశ్వరరావు డెమోసంబంధిత వైద్యాధికారులు నాగభూషణం ఎంపిహెచ్ఈఒ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జీ తెలుగులో సరిగమప సీజన్ 16 లాంచ్

ఆరిలోవ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

వినోదాల పరంపరను కొనసాగిస్తూ జీ తెలుగు పాపులర్ షో సరిగమప సరికొత్త సీజన్తో వచ్చేస్తోందని మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో విజయవంతంగా 15 సీజన్లు పూర్తిచేసుకున్న జీ తెలుగు సరిగమప తన తదుపరి సీజన్ను ఘనంగా ప్రారంభిస్తోందని మీడియా ప్రతినిధి తెలపారు. సరిగమప సీజన్ -16 దినెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్ ఈ నెల 29న, సా 6గంటలకు ప్రారంభమవుతుందని, అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్నదన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన గాయకులకు ప్రోత్సహించే లక్ష్యంతో డ్యాన్సింగ్, సింగింగ్ షోలతో మట్టిలో మాణిక్యాలను జీ తెలుగు గుర్తిస్తుందని ఇందులో భాగంగానే విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చేసుకున్న సింగింగ్ షో సరిగమప కొత్త సీజన్ ప్రారంభం కానుందన్నారు. ఈ సీజన్లో గాయనీ గాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ అనే మూడు జట్లుగా పోటీపడతారని, ఈ జట్లకు మెంటర్లుగా రేవంత్, రమ్య బెహరా, అనుదీప్ నాయకత్వం వహిస్తారన్నారు. యాంకర్‌గా శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా సంగీత దర్శకుడు కోటి, గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యా నిర్ణేతలుగా వ్యవహరించనున్నారన్నారు. ఈ సందర్భంగా చీఫ్ కంటెంట ఆఫీసర్ అనురాధ గూడురు మాట్లాడుతూ యువ అసాధారణ ప్రతిభావంతులకు ఎల్లప్పుడు లాంచ్ ప్యాడ్‌గా ఉన్న జీ తెలుగు సరిగమప సీజన్ 16ను ప్రారంభించడం చా సంతోషంగా ఉందన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ముత్తంశెట్టి కుటుంబం

విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు ముత్తంశెట్టి శివనందీష్ లు మర్యాదపూర్వకంగా కలిసారు.

## ధర్మాన్ని కాపాడి అర్చికులను ప్రోత్సహిస్తున్న బ్రహ్మకుమార్సీనికి అభినందనలు : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్

అగనంపూడి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



ఓం శాంతి ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం అగనంపూడి బ్రాంచ్ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా ,అన కాపల్లి జిల్లాలోని ప్రముఖ అర్చకులను గాజువాక ఎమ్మెల్యే రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న దేవాలయాల్లో అర్చకులు భగవంతుని దేవతల్ని భక్తిశ్రద్ధలతో పూజించి మన పండుగలు కొనసాగిస్తూ పిల్లల దగ్గర నుంచి పెద్దవారి వరకు విశ్లేషంగా చెప్పడంతో మనసాంప్రదాయాలను కొనసాగిస్తున్నారని అన్నారు. రాష్ట్ర అర్చక సమైక్య ఉపాధ్యక్షులు రాష్ట్ర ధార్మిక పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు రొంపిచర్ల సింగరాచార్యులు మాట్లాడుతూ అంతరించిపోతున్న మన సాంప్రదాయాలను సనాతన ధర్మాన్ని పునర్దించడానికి అర్చకులను ప్రోత్సహించే విధంగా బ్రహ్మకుమారీస్ ఇటువంటి కార్యక్రమం చేయడం మిగిలిన సంస్థలకు ఆదర్శంగా ఉంటుందని అన్నారు. కేంద్ర కార్యాలయం నుంచి విచ్చేసిన బికె మంజనాథ్‌బాయిజీ పర్యవేక్షణలో అర్చికుల సన్మాన కార్యక్రమం జరిగింది. విశాఖ జిల్లా బ్రహ్మకుమారిస్ అధ్యక్షులు బికే వేణి అక్కయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కోఆర్డినేటర్ బికే సోమేశ్వర అక్కయ్య, 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు విజయలక్ష్మీ, అగనంపూడి దివ్య జ్యోతి భవన్ ఇంచార్జి బీకే రామకోటి రాష్ట్ర బ్రాహ్మణ సంఘం వెల్ఫేర్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అందుకూరి కిరణ్‌కుమార్ జి పూర్ణానంద శర్మ, ఏడిసి చైర్మన్ నారాయణ కూటమి నాయకులు కర్రీ దశంద్ర గవర సోమశేఖర్ గొన్న రమాదేవి పాల్గొన్నారు.

## నర్సింగపేట, రేపాక ఆశ్రమ పాఠశాలలను సందర్శించిన ఎటిడబ్ల్యూఓ

కూనవరం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కూనవరం మండలంలోని నర్సింగపేట, రేపాక ఆశ్రమ పాఠశాలలను సహాయ గిరిజన సంక్షేమ అధికారి కె.సుజాత గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా నర్సింగపేట బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల హాజరు పట్టి ్టకను పరిశీలించి, స్టో ్టర్‌రూం మరియు వంట గదులను పరిశీలించారు. విద్యార్థినుల ఆరోగ్య సమస్యలపై వారిని అడిగి తెల్సుకున్నారు. అనంతరం రేపాక బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి అక్కడ ఉపాధ్యాయులతో విద్యార్థుల ఆరోగ్య విషయాలపై మాట్లాడుతూ సీజన్‌లో దోమకాటు వలన మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలు వచ్చే అవకాశాలున్నాయని సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## నేడు చిల్డ్రన్ ఎరీనాలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త




ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం వుడా చిల్డ్రన్ ఎరీనాలో వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. టూరిజం.పిస్ థీమతో వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 6 గంటలకు స్థానిక ఆర్.కె.బీచ్‌రోడ్‌లో అందరి భాగస్వామ్యంతో టూరిజం వాక్ జరుగుతుందని ఉదయం9 నుంచి 12 గంటల వరకు వివిధ అంశాలపై పోటిలు ఉంటాయని గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక బీచ్‌రోడ్డులో విశ్వప్రియ ఫంక్షన్ హోలు నుంచి విక్టరీ ఎటసీ వరకు టూరిజం వాక్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని టూరిజం, జీవిఎంసీ, వీఎంఆర్డీఏ అధికారులను ఆదేశించారు. ఉదయం 9 గంటలకు నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎస్సేరైటింగ్, ఆర్ట్, పెయింటింగ్ పోటీలను జాగ్రత్తగా నిర్వహించాలని డీఈవో, ఆర్.ఐవో, డీవీఈవోలను ఆదేశించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మూడు విభాగాల్లో బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం 6 గంటలకు నుంచి స్థానిక ఉడా చిల్డ్రన్ ఎరీనాలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు, కళాకారుల ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా టూరిజం సంబంధించిన ఆవిష్కరణలు చేయనున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.

## వరద బాధితులకు విశాఖ కోపరేటివ్ బ్యాంకు విరాళం రూ.25లక్షలు

జగదాంబ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



వరద భాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిఎడ్ రూ.25 లక్షలు విరాళంగా అందించింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ది విశాఖపట్నం కోఆపరే టివ్ అర్బన్ బ్యాంకుతోపాటు మరో 13 బ్యాంకులు రూ.52,90,000 సహాయంగా అందించాయి. సామాజిక భాధ్యతగా అర్బన్ బ్యాంకులు అందించిన ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోపరేటవివ అర్బన్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిఎడ్ కార్యదర్శి చలసాని రాఘవేంద్రరావు, అధ్యక్షులు చిట్టూరి రవీంద్ర, ఉపాధ్యక్షుల ఎస్‌కె.అబ్దుల్ జిలాని,ఇతర ప్రతినిధులు అందచేసారు. 14 అర్బన్ బ్యాంకులు అందచేసిన రూ.52,90,000 సహాయంలో ది విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ రూ.25,00,000 అందచేసింది.

## ఆకట్టుకున్న నటసామ్రాట్ అక్కినేని సినీ గీతాలు

జగదాంబ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



ద్వారకానగర్ పౌర గ్రంధాలయంలో ఆల్‌ఫ్రెండ్స్ అసోసియేషన్ నటసామ్రాట్ అక్కినేని సినీ సప్తాహం ముగింపు కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం జరిగిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అందరిని ఆకట్టుకుంది. దీనిలో భాగంగా గాయనీ, గాయకులు కృష్ణంరాజు,డి.భూపతిరావు, ఫణిభూషణ్, సిహెచ్. వి.సత్యనారయణ, రంజిత తదితరులు ఆలపించిన నటసామ్రాట్ అక్కినేని నటించిన పలు చిత్రాల్లోని సినీ గీతాలను మదురంగా ఆలపించి ప్రేక్షకుల మన్ననలు పొందారు.ఈ కార్యక్రమంలో కొణతాలరాజు,సన్‌మూర్తి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమయ్యింది. సోమేష్ సంగీత పర్యవేక్షణలో వాద్యసహకారం అందించారు. సంగీత ప్రియులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్తు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : సిఐ

శృంగవరపుకోట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరూ మత్తుపదార్థాలు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్.కోట సిఐ వి.నారాయణ మూర్తి తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలు మేరకు గురువారం ఎస్.కోట లోని చైతన్య డిగ్రీ, ఇంటర్ కళాశాలలో డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలు దుష్ప్రరిణా మాలుపై అవగాహన సదుస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ నారాయణమూర్తి పాల్గొని మాట్లాడారు. నేటి యువత ముఖ్యంగా మత్తు మాదకద్రవ్యాలు ఎక్కువగా సేవిస్తున్నారని దీంతో మంచి భవిష్యత్ కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డ్రగ్స్ సేవించడం వల్ల కలిగే ఆరోగ్య పరిస్థితి, కుటుంబం ఆర్థిక పరిస్థితిపై ఎన్డీపిఎస్ చట్టాలపై వీడియో ప్లెక్సీ, కరపత్రాలు రూపంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో స్టూడెంట్స్, టీచర్స్, పోలీసు సంయుక్తంగా యాంటీ డ్రగ్స్ కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు కళాశాలలో డ్రగ్స్ కంప్లైంట్ బాక్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సి.హెచ్.గంగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు బాడంగి విద్యార్థులు



బాడంగి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 24న పారాదిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో అండర్ 14 విభాగంలో కె.రమ్య, ఎ.ప్రియాంక, సి.హెచ్ నీలిమ, పి.రేవతి, ఎం.ప్రసన్న, ఎస్.యశ్వంత్, అండర్ 17 విభాగంలో కె.జ్యోతి, ఎం.శ్రీను జిల్లాస్థాయిలో ప్రతిభ చూపే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని వ్యాయామ ఉపాధ్యాయులు గొరె బంగారునాయుడు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడిని హెచ్ఎం దత్తి సత్యనారాయణతో పాటు పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## గ్రామ సందర్శనతోనే సమస్యలకు పరిష్కారం

దత్తిరాజేరు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



దత్తిరాజేరు గ్రామంల ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు గ్రా సందర్శన ముఖ్య ఉద్దేశ్యమని తహశీల్దార్ పి.విజయబాస్కర్ అన్నారు. పాచలవలస గ్రామంలో గ్రామ సందర్శన కార్యక్రమం గురువారం నిర్వహించారు. పాఠశాలను మధ్యాహ్న భోజనం అంగన్వాడీ కేంద్రాలతో పాటు రేషన్‌డిపోను పరిశీలంచారు. పాఠశాలను మధ్యాహ్న భోజనం అంగన్వాడీ కేంద్రాలతో పాటు రేషన్‌డిపోను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలను చురుకుగా ఉన్నారని అంగన్వాడీ కార్యకర్తలను తహశీల్దార్ అభినందించారు. సచివాలయంలో సాంకేతిక పరికరాలు లేకపోవడంతో సిబ్బంది సరిగా పని చేయడం లేదని తహశీల్దార్ దృష్టికి గ్రామస్తులు తెలియజేశారు. సచివాలయానికి డిజిటల్ అసిస్టెంట్‌ని నియమించాలని కోరారు. మా గ్రామానికి రెండు అంగన్వాడీ భవనాలు పంచాయతీ భవనం మంజూరు చేయాలని టిడిపి నాయకుడు గుసిడి వేణు, తహశీల్దార్‌ని అడిగారు. చెరుకుపల్లి పారిశుద్యం లేక కాలువలో చెత్త పెంచుకుపోయిందని దానివల్ల దోమలు చేరి అంటువ్యాధులు ప్రబలి విషజ్వరాలు వస్తాయని అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుషిడి వేణు, దుప్పాడ చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మనిషికి మరణం ఉంది.. నేత్రానికి పునర్జన్మ ఉంది



పార్వతీపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

మనిషి నేత్రానికి మరణం లేదని మనిషి మరణించిన అతని నేత్రం మరొకరికి దానం చేయటం వల్ల నేత్రానికి పునర్జనమ్మ ఉంటుందని జిఆ అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి అన్నారు. మన్యం జిల్లా సీతానగరం మండలంలోని పెదఅంకలాం గ్రామానికి చెందిన వారణాసి అప్పలనరసమ్మ (82) జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యరీత్య మరణించింది. అయితే జిల్లాలో నిర్వహించిన నేత్రదానం పక్షోత్స వాల్లో నేత్రదానానికి సంబందించి అవగాహన, ప్రాముఖ్యతను వివరించిన కారణంగా ఆమె కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఆర్.ఎం.ఒ, నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ శ్యామలతో నేత్రాలను దానం చేయాని ఆమె నేత్రాతో ఇంకొక ఇద్దరికి కంటి చూపును ప్రసాదించే బాగ్యం మాకు కలిగించాలని కోరారు. ఆమె వెంటనే జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డిని సంప్రదించి వెంటనే ఏర్పాటు చేయమని చెప్పారు. ఆయన వెంటనే విజయనగరం ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ నేత్ర నిదిని సంప్రదించిన వెంటనే సిబ్బంది జిల్ల ఆసుపత్రికి చేరుకుని అపపలనర్సమ్మ కళ్లకు సంబందించి రెండు కార్నియాలు సేకరించారు. వాటితో పూర్తిగా అంధత్వంతతో బాధపడుతున్న ఇద్దరు అంధులకు అమర్చి వారికి కంటిచూపును ఇవ్వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ నేత్ర నిధి అస్తాలమిక్ టెక్నీషియన్ రమణ, నేత్ర వైద్య సహయకుడు రమేష్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు

మక్కువ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే జనసైనికులు కూటమి నేతలు చూస్తూ ఊరుకునేది లేదని నియోజకవర్గ సమన్వయకర్త గేదెల రిషివర్ధన్ అన్నారు. ఇలాంటి అవాకులు చవాకులు పెఇతే మున్ముందు తీరవ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని మాజీ మంత్రి పేర్ని నానిని హెచ్చరించారు. తిరుమల లడ్డు విషయంలో క్తీ నెయ్యికి అవకాశం కల్పించిన వైసిపి ఇప్పటికి ఆ తప్పును ఒప్పుకోకుండా చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి కూటమి నాయకులపై నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. అందులో భాగంగా పవన్ కల్యాణ్‌ని పోతు పేరంటాలు అని అనడం చాలా పెద్ద తపుపడు వ్యాఖ్య అని దానినిక ఉపసంహరించుకోకపోతే జనసైనికులు త్వరలోనే తగు గుణపాఠం చేస్తారని గుర్తు పొట్టుకోవాలని అన్నారు. అలాగే పేర్నినాని పవన్‌కల్యాణ్‌కు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేస్తూ రిషివర్ధన్ ఒక ప్రకటన విడుదల చేశారు.

## మత్తు పదార్థాల అరికడితేనే భవిష్యత్ తరాలకు మనుగడ



గుర్ల, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

మత్తు పదార్థాలు అరికడితేనే భవిష్యత్ తరాలకు మనుగడ ఉంటుందని వినియోగం నానాటికి పెరిగిపోతుందని దీనిపై విద్యార్థుల తల్లి దండ్రు సరైన దృష్టిసారించి వీటి వినియోగాన్ని అడ్డుకోవాని చీపురుపలి సిఐ శ్రీనివాసరావు తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు సంలక్పం నినాదంతో బుదవారం రాత్రి గుర్ల జంక్షన్ వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థుఉ సరదా కోసం మొదలు పెట్టిన అలవాట్లు వాటి జీవితాలు నాశనం అవుతున్నాయన్నారు. మత్తు పద్దారాలు అమ్మకాలు జరిగిన వాడినా ఎవరికి తెలిసిన సమాచారాన్కిన అందించాలన్నారు. వారి వివరాఉ గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ నారాయణరావు, ఎఎస్ఐ కామేశ్వరరావు, తదితర సిబ్బంది గ్రామప్రజలు పాల్గొన్నారు.

## తారు రోడ్డుకు మట్టి గ్రావెల్..!

గరివిడి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



గరివిడి నడిరోడ్డున ప్రజలు ధూళి దుమ్ముతో సహజీవనం చేస్తున్నారు. ధూళి దుమ్ము పీల్చుతూ ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్నారు. గరివిడి రైల్వే గేటు సమీపం గర్భాం రహదారి అతుకుల గతుకులుమయమైంది. ఈ రహదారిపై రాక పోకలు సాగడం ఒక సాహసంగా నిలుస్తోంది. అడుగుకో మడుగు, మడుగుకో గొయ్యి అన్న చందంగా ఉంది గరివిడి ప్రధాన రహదారి. ప్రజల నివసిస్తున్న నడిబోడ్డున ఉన్న ఈ రహదారి గతులకుమై ప్రజలు రాకపోకలు ఇబ్బందిగా ఉన్న ఏక్కరూ పట్టించుకోకపోవడంతో వాహన చోదకులు పాదచారులు అవస్థలు నడుమ తమ ప్రయాణాలు సాగిస్తున్నారు. గోతుల తారు రోడ్డుని మరమ్మతుల చేయాల్సి న అధికారులు ఆ దిశగా అడుగులు వేయక పోవడంతో నిత్యం వందలాది లారీల రాకపోలు సాగిస్తున్న నేపథ్యంలో వాహన యజానులు గోతుల్లో మట్టి గ్రావెల్ వేసి తాత్కాలికంగా తమ వాహనాలు రాకపోకలు కొనసాగించుకుంటున్నారు. ప్రైవేటు వ్యక్తులు మట్టి గ్రావెల్తోఓ ఎగసిపడుతోంది. ఒక కిలోమీటరు దూరం బారీ వాహనాలు రాకపోకలతో దుమ్ము దూళి పీల్చే దయనీయ స్థితిని ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా తక్షణమే మరమ్మతులు చేపట్టాలని గోతుల్లో నింపిని గ్రావెల్‌ని తొలగించాలని ప్రజానీకం ముక్తకంఠంతో కోరుతున్నారు. పాలక అధికార గణం ఈ రహదారి మరమ్మతులపై దృష్టి పెట్టి నపివాసితులకు రోగాలు బారి నుంచి కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే వాహన చోదకులకు తమ రాకపోలకకు మార్గం సుగమం చేయాల్సిన అవశ్యం ఉంది ఆదిశగా అధికార పాలకులు ప్రయత్నిస్తారని ఆశిద్దాం.

## గద్దెకు ఘన సన్మానం



చీపురుపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గద్దేబాబూరావుకు రాష్ట్ర సివిల్ సప్లయి కార్పొరేషన్ డైరెక్టర పదవి వరించడం వల్ల చీపురుపల్లి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఉదయం గద్దే నివాసం వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాకుడు కరణం మురళీమోహనరావు, జనపాల ప్రసాద్‌బాబు, డి.రవి ఆధ్వర్యంలో చీపురుపల్లి జి.శిగడాం గరివిడి మండలాల నుంచి పలువురు తెఉగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు గద్దేబాబూరావుని ఘనంగా సన్మానించారు. డైరెక్టర్ పదవి దక్కడం పట్ల టిడిపి నాకుఉ గద్దెకు బోకేలు అందజేసి అభినంధనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దన్నాన రామచంద్రుడు, కరణం మురళీమోహనరావు, రౌతు నారాయణరావు, దన్నాన రామచంద్రుడు, అరతి సాహూ, సబి సోనియా మహంతి అప్పలనాయుడు, జలపాడ ప్రసాద్‌బాబు, డి.రవి ఇజ్జురోతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కళ్లెంపూడిలో గ్రామ సందర్శన



లక్కవరపుకోట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

మండలంలోని కళ్లెంపూడి గ్రామంలో సర్పంచ్ గుడిసె రామకృష్ణ ఆద్వర్యంలో అధికారులు గ్రా సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రూపేష్ పాల్గొని రగామంలో సందర్శించి ప్రజల నుంచి సమ్యలపై ఆరా తీశారు. గ్రామంలోని గుడిసె వీధిలో మురికి నీటి కాలువ సమస్యపై ఫిర్యాదు చేశారని సమస్య పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. అలాగే అంగన్వాడీ భవనం పాడవ్వడంతో విద్యార్థుల్ని ప్రభుత్వ పాఠశాల భవనంలోకి మార్చాలని సూచించినట్లు ఎంపిడిఒ తెలిపారు. ఐసిడిఎస్ ఆద్వర్యంలో జరిగిన పౌష్టిక ఆహర వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సీమంత కార్యక్రమంలో పాల్గొననట్లు తెలిపారు. ఈ గ్రామ సందరశనంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారని ఎంపిడిఒ తెలిపారు.

## ప్రజా సహకారంతో మూడేళ్ల పాలన విజయవంతం

చీపురుపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



చీపురుపల్లి జడ్పీటీసీ మూడేళ్ళ పదవీ కాలాన్ని విజయవంతంగా పూరి చేశామని వలిరెడ్డి శిరీష తెలిపారు. గురువారం జడ్పీటీసీ చాంబర్ నందు జడ్పీటీసీ మాట్లాడారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చీపురుపల్లి మండ జడ్పీటీసీగా సుమారు మూడు సంవతసరాలు పూర్తి చేసుకున్నామని పెద్దలు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి క్యాక్రమాలు చేశామని తెలిపారు. ఇంకా గ్రామాల్లో ప్రజలు ప్రజాప్రతినిధులు ఏవైనా సమస్యలు, పనులు మా దృష్టికి తీసుకుని వస్తే వాటిని కూడా గుర్తించి పరిష్కరిస్తామన్నారు. ఎంపిపి, స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటిసిలు నాయకులు అందరి సహకారంతో చీపురుపల్లి మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుంచుతామన్నారు.

### నేషనల్ కౌన్సిలేషన్ అండ్ సెంటర్ ఎసబిల్ హ్యూమన్ ట్రాఫికింగ్ కార్యక్రమంలో

## పాల్గొన్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి




సాలూరు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

విజయవాడలో గురువారం ఉదయం నోవోటల్‌లో నేషన్ కౌన్సిలేషన్ అండ్ సెంటర్ ఎసబిల్ హ్యూమన్ ట్రాఫికింగ్ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సంద్యారాణి స్వాగత ప్రసంగం చేశారు. ఈ ప్రోగ్రాంలో హూం మినిస్టర్ వంగలపూడి అనిత, డీజీపి ద్వారకా తిరుమలరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి సూర్యకుమారి, సబ్ సెక్రటరీ సౌరబ్‌గౌర్, యుఎస్.కన్సులెట్ లార్సన్ ఇంకా ప్రజ్వల స్థాపకురాలు సునీత క్రిష్టసన్ పాల్గొన్నారు.

## గర్భిణీలకు పోషక విలువ కలిగే పదార్థాలు వాడాలి

పాచిపెంట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :



బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పోషక విలువ కలిగిన పదార్థాలు ఎంతో దోహదపడతాయని సిడిపిఒ బి.అనంతలక్ష్మి అన్నారు. మండలంలోని పి.కోనవలస సెక్టార్ పరిధిలో గల ఆజూరు అంగన్వాడీ కేంద్రంలో పోషకపదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ పౌష్టికాహారం అవశ్యకతను పిల్లలు మొదటి వెయ్యి రోజులు సంరక్షణ, ఆహార పోషణ ఆరోగ్యంపైన ఆకుకూరలు కాయగూరలు, చిరుధాన్యాలుపైన పరిశుభ్రతలపై అవగాహన కల్పించారు. పోషక ఆహారం ప్రదర్శన, పలువురు గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుందరరావు, గ్రామ పాఠశాల టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్స్‌కు సర్టిఫికేట్స్ అందించిన జిల్లా కలెక్టర్




కురుపాం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

జిల్లాలో గల ట్రాన్స్‌జెండర్స్‌కు సంబందించిన సర్టిఫికేట్స్‌ను మన్యం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షరాలు గీతారాణి మట్లాడుతూ ట్రాన్స్ జెండర్స్ ఐడెంట్ కార్డ్స్, టిజి సర్టిఫికేట్స్ తమకు కలెక్టర్ అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా పలు సమ్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళామని అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని వైడిఓ నెట్‌వర్క్ సెంటర్, జిల్లా ట్రాన్స్ జెండర్ అద్యక్షురాలు గీతారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు జిల్లాలో గల ట్రాన్స్ జెండర్స్ పాల్గొన్నారు.

## చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన : మాజీ ఎమ్మెల్యే

రామభద్రపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 28వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాలలో జరిగే పూజలో పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే శంబంగి చిన అప్పలనాయుడు తెలిపారు. బొబ్బిలి పట్టణంలో గల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు వైసిపి నాయకులు, బొబ్బిలి మండలంలో గల జడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు వైసిపి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గిరి సీమలో మంచి ప్రభుత్వ కార్యక్రమం

కురుపాం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



మారుమూల గిరిజన ప్రాంతాల్లో జనసేన ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం జనసేన పార్టీ కురుపాం మండల కన్వీనర్ వంశీ ఆధ్వర్యంలో తిత్తిరి పంచాయతీ బల్లేరు కూడా గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామంలో గిరిజనులు ఎదుర్కొంటున్న వారి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా వైద్య విద్య రవాణా సౌకర్యం మంచినీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతునన వియాన్ని ఆ గ్రామ ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమం కురుపాం నియోజకవర్గ సమన్వయకర్త కద్రక మలేశ్వరరావు, జి.ఎంవలస మండల పార్టీ అధ్యక్షుడు వారాణాసి శివకుమార్, సీనిర్ నాకులు తాడే శ్రీరాములనాయుడు, టిడీపీ నాకులు నిమ్మల నీల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పురిటిపెంటలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం



గజపతినగరం,సెప్టెంబరు 26 ప్రభాతవార్త :

మండలంలోని పురిటిపెంట పంచాయితీలో గురువారం ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే... అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా హాజరైన ఎస్.విమలమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఇంటికి వెళ్లి ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరిస్తూ రానున్న కాలంలో చేపట్టబోయే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రతి ఇంటికి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వైకుంఠ ప్రదీప్ కుమార్, గొర్లె బంగారునాయుడు, గంట్రేటి ఆదిలక్ష్మి, దాలి వెంకటరమణ, లెంక స్వామినాయుడు, బుజ్జి రాజు, పార్టీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

## మాజీ మంత్రి పడాల అరుణకు ప్రముఖుల పరామర్శ



గజపతినగరం,సెప్టెంబరు 26 ప్రభాతవార్త :

మాజీ మంత్రి, జనసేన రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటి సభ్యురాలు పడాల అరుణను పలువురు రాజకీయ ప్రముఖులు గురువారం పరామర్శ చేశారు. కొద్ది రోజుల క్రితం ఆమె కుమారుడు, జనసేన నాయకుడు శరత్ చంద్ర మరణించిన సంగతి తెలిసిందే. గురువారం శరత్‌చంద్ర పెద్దకర్మ చేపట్టారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన అనకాపల్లి ఎంఎల్ఏ కొణతాల రామకృష్ణ, మాజీ ఎంఎల్ఏ బొత్స అప్పలనర్సయ్య, బడ్డుకొండ అప్పలనాయుడు, ఆర్పి భంజదేవ్,లోక్ సత్తా రాష్ట్ర అద్యక్షుడు భీశెట్టి బాబ్జీ, జెడ్‌పిటిసి రాజేశ్వరి, మాజీ ఎంపీపీలు కొండపల్లి కొండలరావు, కంది తిరుపతినాయుడు, జనసేన నాయకులు గురాన అయ్యలు పరామర్శించిఓదార్చారు. అనంతరం శరత్ చంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జనసేన జిల్లా నాయకులు , పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కూడా హాజరై అరుణను పరామర్శ చేశారు.

## విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలి

శృంగవరపుకోట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



ఎస్.కోటలోని సాంఘిక సంక్షేమశాఖ కళాశాల బాలికల వసతి గృహంలో ఇటీవల జరిగిన ఫుడ్ పాయిజన్‌తో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు విద్యార్థులను గురువారం మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఫుడ్ పాయిజన్ ఎలా జరిగిందో గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులను కడుబండి కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎం.వెంకటక్ష్మి, మాజీ రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, పోతనాపల్లి సర్పంచ్ కె.వెంకటరావు, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం



రామభద్రపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ యువతకు 20 క్షలు ఉద్యోగాల కల్పన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మానవ వనరుల ఐటి శ్రాఖమంత్రి లోకేష్ ఆధ్వర్యంలో పని చేస్తుందని ఆశలు పెట్టుకున్న యువత ఆకాంక్షలు నెరవేరుస్తుందని స్థానిక బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.ఎస్‌కె.రంగారావు అన్నారు. గురువారం ఉదయం స్థానిక మండల పరిధిలోని నాయుడు వలస గ్రామంలో మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథగా పాల్గొని ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదరిక నిర్మూలనకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఆకుల సులోచన రాణి, మండల స్థాయి అధికారులతో పాటు స్థానిక సర్పంచ్ నడిమింటి లక్ష్మి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, పార్లమెంటు కమటీ ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు, తదతరులు పాల్గొన్నారు.

### కొండపేట గణపతి నిమజ్జన ఉత్సవాలకు హాజరు కావాలని

## ఎమ్మెల్యే లోకం నాగమాధవికి ఆహ్వానం

నెల్లిమర్ల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :



నగరపంచాయితీ పరిధిలోని తూర్పు మహారాజుపేట (కొండపేట)లో భారీ స్థాయిలో ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్న గణపతి నిమజ్జన ఉత్సవానికి హాజరు కావాలని కొండపేటకు చెందిన ఉత్సవ నిర్వహణ కమిటి ప్రతినిధులు ఎంఎల్ఏ లోకం నాగమాధవిని ఆహ్వానించారు. గురువారం గ్రామ పెద్దలు ఆల్తి శ్రీనివాసరావు, నడిపేన నారాయణరావు తదితరులు ఆమెను కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. అలాగే ఉత్సవ విశిష్టతను కూడా వివరించారు. 1934 నుంచి తమ గ్రామంలో వర్గ విభేధాలు, కుల మతాలు లేకుండా ఏటా ఈ ఉత్సవాలను భారీగా నిర్వహిస్తున్నామని, ఈ ఉత్సవాన్ని గ్రామ దేవత ఉత్సవంలాగానే నిర్వహించి ఇంటి ఆడపడుచులను, బంధువులను ఆహ్వానించి భారీ స్థాయిలో నిర్వహించడం ఆనవాయితీ అని ఆమెకు వివరించారు. ఈ ఏడాది 400 లీటర్ల కాశీ గంగతో గణపతి విగ్రహాన్ని తయారు చేసి ప్రతిష్ట చేశామని ఆమెకు వివరించారు. ఎంఎలఎను కలిసిన వారిలో ఆల్తి శ్రీనివాసరావు,నడిపేన నారాయణరావులతో పాటు ఆల్తి తేజేశ్వరరావు, మజ్జి లక్ష్మీనారాయణ, జనసేన నాయకులు మజ్జి రాంబాబు, చంటి, యువకులు ఉన్నారు.

## మండల స్థాయిలో క్రీడా పోటీలు



దత్తిరాజేరు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

మండల స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలను జిల్లాస్థాఇ క్రీడా పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని మరడాం జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం బంగారాజు అన్నారు. మండాం హైస్కూల్ మండల స్థాయి క్రీడా పోటీలను గురువారం ప్రారంభించారు. మండల పరిదిలోని ఉనన ఆరు జిల్లా పరిషత్ హైస్కూల్ ఒక్క మోడల్ స్కూల్ గురుకుల పాఠశాల నుంచి విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ క్రీడలు ప్రతి రోజు ఆడటం వల్ల శారీరక మానసిక ఉల్లాసం లబిస్తుందన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థి దశలో ఎంతో కీలకమన్నారు. ఈ పోటీల్లో క్రీడాకారు క్రీడా స్ఫూర్తితో మెలగాలని అన్నారు. గెలుపోటములు సహజమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త శంకరరావు, టీడిపి నాయకులు అప్పలనాయుడు సాంబ రామారావు పిటిలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం


మక్కువ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో గల 33(11 కెవి సబ్‌స్టేషన్‌లో మెయింటెన్‌ఐస వలన నేడు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు మక్కువ, దుగ్గేరు, వెంకట బైరిపురం ఫీడర్‌లలో విద్యుత్ అంతరాయం కులుగుతుందని ఎఈ గోపాలరావు నాయుడు తెలిపారు. వినియోగదారులందరూ సహకరించాలని ఆయన కోరారు.

## గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

### మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్



నెల్లిమర్ల,సెప్టెంబరు 26 ప్రభాతవార్త :

ప్రభుత్వం మంజూరుచేసిన ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ జిల్లా ప్రోజెక్టు డైరెక్టర్ వి.శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మొయిద విజయరాంపురం గ్రామంలో గురువారం గ్రామ సందర్శన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. ఇళ్ల నిర్మాణాలను లబ్దిదారులు వచ్చే మార్చినాటికి పూర్తి చేయాలని , ఇందుకు సంబంధించి నిదులు సిద్దంగా ఉన్నాయని అన్నారు. ఇళ్ల కాలనీల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిసి వసతి గృహాన్ని ,ప్రాధమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను, అంగన్‌వాడీ కేంద్రాలను, వెల్‌నెస్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అట్టాడ కృష్ణ, తహసీల్దార్ బి.సుదర్శనరావు, గృహ నిర్మాణ శాఖ ఎఇ రొంగలి పవన్‌కుమార్, ఎంఇఒ 1 ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, సిఎస్‌డిటి వివిఆర్ జగన్నాధరావు, వ్యవసాయాధికారి ఎం.పూర్ణిమ, పంచాయితీ కార్యదర్శి యడ్ల రమణ, టిడిపి నాయకుడు అంపోలు మాధవరావు, జనసేన నాయకులు పతివాడ అచ్చింనాయుడు, చందక రామకృష్ణ పాల్గొన్నారు.

# వచ్చే ఏడాది నుంచి ప్రతి క్లాస్‌కు ఒక టీచర్ విధానం

- తొలుత ప్రభుత్వ స్కూళ్లలో కనీస మౌళిక సదుపాయాలు కల్పిస్తాం
- సంస్కరణల అమలు, ప్రమాణాల మెరుగుదలలో టీచర్లకు భాగస్వామ్యం
- ఐదేళ్లలో దేశంలోనే ఆదర్శంగా ఏపీ స్కూళ్లను తయారు చేస్తాం
- శ్రీకాకుళంలో ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన మంత్రి నారా లోకేష్



శ్రీకాకుళం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వ స్కూళ్లలో ప్రతి క్లాస్‌కు ఒక టీచర్ విధానాన్ని అమలు చేస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. శ్రీకాకుళం ఎచ్చెర్లవీధిలోని మున్సిపల్ కార్పోరేషన్ ప్రాథమిక పాఠశాలను మంత్రి నారా లోకేష్ గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. 1 నుంచి 5 తరగతి విద్యార్థుల తరగతి గదులను మంత్రి పరిశీలించారు. పలు ప్రశ్నలు అడిగి విద్యార్థుల చదువు కొనసాగుతున్న తీరుపై వాకబు చేశారు. మీకు ఇష్టమైన సబ్జెక్ట్ ఏమిటని ప్రశ్నించినప్పుడు ఇంగ్లీష్, ఈవీఎస్ సబ్జెక్టులని విద్యార్థులు చెప్పారు. స్కూల్‌లో మధ్యాహ్న భోజనం ఎలా ఉంది? అమ్మా నాన్నలు ఏం చేస్తున్నారు? యూనిఫాం, బ్యాగ్స్ బాగున్నాయా? తదితర ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల వర్క్ బుక్‌ను పరిశీలించిన మంత్రి చిన్నారుల హ్యాండ్ రైటింగ్ మెరుగుదల కోసం కాపీ రైట్ బుక్స్ రాయిస్తున్నామని టీచర్లు చెప్పగా, వారిని అభినందించారు. రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో ఇదే విధానాన్ని అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని లోకేష్ చెప్పారు.



**టీచర్‌గా మారిన మంత్రి లోకేష్ :** స్కూల్ తనిఖీ సందర్భంగా మంత్రి లోకేష్ టీచర్‌గా మారి విద్యార్థుల ఐక్యూ టెస్ట్ చేశారు. పలు వస్తువుల పేర్లను ఇంగ్లీష్‌లో అడిగి తెలుగులో సమాధానాలు రాబట్టారు. అబ్బాయిలు క్లాస్ రూం తలుపు విరగ్గొట్టారని ఒక బాలిక చెప్పడంతో మీరు రౌడీల మాదిరి ఉన్నారురా అంటూ సరదాగా వారితో చమత్కరించారు. విద్యార్థులకు ఏం కావాలని అడిగినప్పుడు బెంచీలు కావాలని చెప్పడంతో త్వరలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి, ముఖ్యంగా అమ్మను బాగా చూసుకోవాలని చెప్పారు. అలాగే చేస్తామంటూ విద్యార్థులు మూకుమ్మడిగా సమాధానమిచ్చారు.

**టీచర్లు, ఎంఈఓతో మంత్రి సమావేశం :** తరగతి గదులు పరిశీలన అనంతరం టీచర్లు, ఎంఈఓ, స్కూల్ సిబ్బందితో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. ప్రభుత్వ స్కూళ్లపై అవగాహన కోసమే తాను ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ స్కూల్ నిర్మాణం జరిగి వంద సంవత్సరాలు అయ్యిందని టీచర్లు చెప్పగా మంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కొన్ని తరగతి గదులు శిథిలావస్థకు చేరుకున్నాయని తామే సొంతంగా రూ.50వేలు ఖర్చుచేసి చిన్న చిన్న మరమ్మతులు చేయించినట్లు చెప్పారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లలో తొలుత కనీస మౌళిక సదుపాయాలు కల్పించి తర్వాత అన్నింటినీ ఒకేలా అభివృద్ధి చేస్తామని చెప్పారు.



**ప్రమాణాలను మెరుగుదలకు భాగస్వామ్యం వహించండి :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు మెరుగుదలకు కలెక్టర్ నుంచి టీచర్ వరకు అందరూ భాగస్వామ్యం వహించాలని కోరారు. రాబోయే ఐదేళ్లలో దేశంలోనే ఆదర్శంగా ఏపీ స్కూళ్లను తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితులన్నింటినీ ఒకేసారి మార్చడం సాధ్యం కాదని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి నాణ్యత పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల వర్క్ అడ్జస్ట్‌మెంట్ ద్వారా కొన్నింటిని సరి చేశామని, వచ్చే ఏడాది మరింత పకడ్బందీగా అమలు చేస్తామని చెప్పారు. మంత్రి లోకేష్ వెంట ఎమ్మెల్యే గొండు శంకర్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ఉన్నారు.

## వంద రోజుల్లోనే సంతృప్తికర పాలన : ఎమ్మెల్యే కూన

ఆమదాలవలస, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



వంద రోజుల్లోనే రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజలకు సంతృప్తికర పాలన అందుతుందని ఎమ్మెల్యే కూన రవి కుమార్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో వంద రోజుల పాలనపై పోస్టర్ లను విడుదల చేశారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాలుగోసారి బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకుని వెళ్తున్నారని అన్నారు.కూటమి ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ విడతల వారీగా పనులు చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్, తమ్మినేని విద్యాసాగర్, తమ్మినేని చంద్రశేఖర్, సంపదరావు మురళీరావు, సిమ్మ మాధవి, బొడ్డేపల్లి గౌరీపతి, కూన అప్పలనాయుడు, తమ్మినేని అప్పలనాయుడు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మద్దిల కేశవరావు



కంచిలి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కంచిలి తెలుగుదేశం పార్టీ నాయకుడు మద్దిల కేశవరావు అన్నారు. గురువారం కంచిలి పంచాయతీ పరిధిలో బల్యాపుట్టుగ, చిన్నపాత్రపడ, పెద్దపాత్రపడ, డాకరాపల్లి గ్రామాల్లో ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్‌లు ఎన్నికల్లో హామీలు ఇచ్చిన విధంగా పీఠం ఎక్కిన వెంటనే అవ్వతాతలకు, వికలాంగులకు, వితంతువులకు 4వేలు పెంచడం అందజేశారని చెప్పారు. అలాగే దీపావళికి ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీ అధికారం పార్టీపై ఎన్ని కుట్రలు చేసినా నారా చంద్రబాబునాయుడు పట్టించుకోకుండా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. ఇప్పటికే భోగాపురం విమానాశ్రయం పూర్తి కావస్తుందని ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిల భాస్కరరావు, మద్దిల ఆనంద్, దుబ్బ రామయ్య, సర్పంచ్ ప్రతినిధి లండ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

### మాకు న్యాయం చేయాలంటూ

## ఎమ్మెల్యే ఎంజీఆర్ వద్ద రైతన్నలు మొర

కొత్తూరు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



భూముల రీసర్వేలో తమకు అన్యాయం జరిగిందని కొత్తూరు మండలం కర్లెమ్మ రైతన్నలు స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వద్ద గురువారం వారి మొరను ఆలపించారు. గురువారం మండలంలోని మెట్టూరు బిట్ 3 (ఇరుపాడు)లో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొన్నారు. విషయాన్ని తెలుసుకున్న కర్లెమ్మ రైతాంగంలో కొంత మంది రైతులు ఆయన్ని కలిశారు. ఈ సందర్భంగా గతంలో జరిగిన భూ రీసర్వేలో కొంత మంది అధికారులు చేసిన తప్పిదాలను మోసాలను ఆయనకు వివరించారు. తక్షణమే తప్పిదాలకు కారకులైన అధికారులపై సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు చేపట్టాలని రైతులు కోరారు. రైతుల మొర ఆలకించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కొత్తూరు తహశీల్దార్‌తో మాట్లాడి భూ రీసర్వేపై జరిగిన పూర్తి నివేదికను అందించాలని ఆదేశించినట్లు తెలిసింది. అనంతరం ఎమ్మార్వో నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందించి రైతన్నలకు న్యాయం చేస్తానన్న భరోసా ఎమ్మెల్యే ఇచ్చినట్లు కొంత మంది రైతన్నలు తెలియజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్, రైతు ప్రతినిధులు పెదకోట యతిరాజు, ఎం.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## పరుగు పందెంలో రాష్ట్ర పోటీలకు వీరఘట్టం విద్యార్థులు



వీరఘట్టం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

పరుగు పందెం పోటీల్లో వీరఘట్టం బాలురు హైస్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంబుర, పీడీ ఎస్.ఉమామహేశ్వరరావులు గురువారం విలేకర్లకు తెలిపారు. శ్రీకాకుళంలోని ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో తమ హైస్కూల్‌కు చెందిన పి.సంజన 3 కిలోమీటర్ల పరుగు పందెంలో జిల్లాలో ప్రథమ స్థానం సాధించారు. అలాగే ఎస్.నందకిషోర్ 3 కిలోమీటర్ల పరుగుపందెంలో జిల్లాలో ప్రథమ స్థానం సంపాదించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు. అదే విధంగా ఎస్.జశ్వంత్ 6 కిలోమీటర్ల పరుగు పందెంలో జిల్లాస్థాయిలో విజయం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు. వచ్చే నెలలో రాష్ట్రస్థాయిలో పోటీలు కూడా శ్రీకాకుళంలోనే జరుగుతాయని వారు తెలిపారు. ఇక్కడ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికవ్వడం పట్ల విద్యార్థులకు పలువురు అభినందించారు.

## సివిల్ సప్లయి హమాలీల కూలిరెట్లు జీఓ విడుదల చేయాలి

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



సివిల్ సప్లయ్ హమాలీల కూలిరేట్లు అగ్రిమెంట్ జీఓను వెంటనే విడుదల చేసి అమలు చేయాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలతో కార్మికులు రెండో రోజు గురువారం విధులు నిర్వహించారు. ఏపీ సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం (ఏఐటియుసి) రాష్ట్ర సమితి పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లాలో గల 15 ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్స్ వద్ద గత రెండు రోజులుగా నిరసన కార్యక్రమాలు కార్మికులు చేపట్టారు. రెక్కలు కష్టానికి తగ్గ కూలీ రేట్లు ప్రభుత్వం అందించక అర్థాకలితో అలమటిస్తున్న హమాలీ కార్మికులకు తక్షణమే కూలీ రేట్లు అగ్రిమెంట్ జీఓ విడుదల చేసి అమలు చేయాలని, ఇరవై తేదీ తర్వాత ఇస్తున్న కూలీ రేట్లు బిల్లు ప్రతి నెల 10వ తేదీ లోపు హమాలీలకు చెల్లించాలని, రేషన్ షాపుల్లో కుదింపును ఆపి, పాత పద్ధతిలో సరుకులు రవాణా చేయాలని కోరుతూ కోటబొమ్మాళి సివిల్ సప్లై గొడౌన్స్ గేటు వద్ద ఆ సంఘం నాయకులు మక్కనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు కట్టుకుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు అమలయ్యేటట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.శ్రీమన్నారాయణ, చిక్కాల గోవిందరావు, కల్నాయక్ పర్యవేక్షిస్తున్నారు.

## దసరా నవరాత్రి ఉత్సవాల శుభరాట ఆవిష్కరణ

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



మండలం ఈదుపురం గ్రామంలో దుర్గాదేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా శుభరాట ఆవిష్కరించారు. 22వ వార్షికోత్సవ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నీలగిరి రామ కృష్ణ సిద్ధాంతి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్తు ప్రేమ్‌కుమార్ యాదవ్, కొత్తపల్లి సంతోష్, అల్లరి రాము, బుంగ రాజు, గిరి, జగదీష్, గోపాల్, రాజేష్, తరుణ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు సంక్షేమ పాలన అందించడమే

## కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, సెప్టెంబరు 26ప్రభాతవార్త:

పేదలకు సంక్షేమ పాలన అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండల కేంద్రం జెఆర్‌పురంలో గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, గత వైసీపీ రాక్షస పాలనలో పేదలు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. గ్రామంలో ఇంటింటికీ ఆయన తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిషిణి జగన్నాధంనాయుడు, డీజీఎం ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



మున్సిపాలిటీలో పలు వార్డుల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. 4, 5, 6 వార్డుల పరిధిలో నిర్వహించిన కార్యక్రమాల్లో కౌన్సిలర్ గేదెల శేఖర్, నారా యణ బెహరా, మాజీ కౌన్సిలర్ ధర్మరాజు, సచివాలయం అడ్మిన్ షేక్ జీనత్, మున్సిపల్ మేనేజర్ యాదం అప్పలస్వామి, 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి పాల్గొన్నారు. 16 మరియు 17 వార్డుల పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్‌లు నాగరాజుపాత్రో, జన్నెల సంతోష్, జనసేన ప్రతినిధి కర్రి నాగరాజు, జిల్లా మైనార్టీ ప్రతినిధి గిలాని, సచివాలయం అడ్మిన్ ప్రియాంక తదితరులు ఆర్‌అండ్‌బి బంగ్లా ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రజలకు సంక్షేమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బాకి ఎర్రమ్మ, హేమలత, గీతారాణి, సీతామహాలక్ష్మి, రజని, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పండగలా కొత్తమ్మతల్లి ఉత్సవాలు

- కోటబొమ్మాళి ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో ఇనుమడింపజేస్తాయి



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

కోటబొమ్మాళి ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో ఇనుమడింప జేస్తామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కళింగ వైశ్య రాష్ట్ర అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా స్థానిక శ్రీకొత్తమ్మతల్లి ఉత్సవాలు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో రాష్ట్ర పండగలా నిర్వహిస్తుండడం మా మండల ప్రజలకు గర్వకారణమన్నారు. ఈ నేపథ్యంలోనే ఉత్సవాలను వచ్చే నెల 1 నుంచి 3వ తేదీ వరకు జరగనున్న కొత్తమ్మతల్లి ఉత్సవాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారుల సమన్వయంతో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గాను ఇటీవల రెండు మూడు పర్యాయాలు స్థానిక పెద్దలతో సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగిందని అయితే ఇప్పటికే విద్యుత్ అలంకరణలు, రోడ్డు పునఃనిర్మాణం పనులు, ఆలయానికి పెయింటింగ్‌లు పూర్తయ్యాయని, ఉత్సవాలకు వచ్చిన భక్తుల కోసం ఉచిత అన్నదానం, ప్రసాదాల నిర్వహణ కోసం ఏర్పాట్లు అన్ని సాంస్కృతిక, సాంఘిక, పగటి వేషాలు, కబడ్డీతో పాటు ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్సవాలు నేపథ్యంలో ఇప్పటికే కోటబొమ్మాళిలో పండగ వాతావరణాన్ని తలపించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే వచ్చిన భక్తులతో పాటు స్థానికులు కూడా అన్ని విధాల సమాయం సహకారాలు అందిస్తూ సుదీర్ఘ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు మన కుటుంబ సభ్యుల్లా ఆదరించి సాగనంపాలని ఆయన గ్రామస్తులను కోరారు. కోటబొమ్మాళి గౌరవాన్ని, మంత్రి అచ్చెన్నాయుడు ప్రతిష్టలకు ఎటువంటి భంగం కలగకుండా అందరి సహాయ సహకారాలు అందించాలని గోవిందరాజులు కోరారు.

## వరిలో సుడిదోమపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

మెళియాపుట్టి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



మెళియాపుట్టి మండలం ఇల్లాయిపురం, గొడ్డ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి అధ్యక్షతన నిర్వహిం చడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో వాతా వరణం అనుకూలంగా ఉన్నందువలన వరిలో సుడిదోమ ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అలాగే పాము తెగులు (కుళ్ల తెగులు), అగ్గితెగులు ఆశించే అవకాశం ఉందని, కావున రైతులు విధిగా పొలాలను తరచూ పరిశీలన చేస్తూ తగు యాజమాన్య పద్ధతులు చేపట్టాలని రైతులను కోరారు. సుడిదోమ వారి యొక్క మొదలు వద్ద ఆశించి రసం పీల్చడం వలన సుడులు సుడులుగా ఎండిపోవడం జరుగుతుందని, దీని వలన రైతులకు దిగుబడులు తగ్గే అవకాశం ఉన్నందు వలన జాగ్రత్తలు వహించి తగు యాజామన్య పద్ధతులు తీసుకోవాలని సూచించారు. సుడిదోమ నివారణకు పొలాన్ని మూడు రోజులు ఆరబెట్టి అనంతరం డైనోటేఫ్యూరాన్ 80 గ్రాములు లేదా పెయిమెట్రోజెన్ 120 గ్రాములు లేదా ఇమిడక్లోరోఫైడ్+ఇథిప్రోలు 50 గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్లు నీటిలో కలుపుకుని పిచికారి చేయాలని తెలిపారు. పాముపొడ తెగులు ఆశించిన పొలాలకు హెక్సా ఒకనజోలు 400 ఎంఎల్ లేదా ప్రోఫికొనజోల్ 200 ఎంఎల్ అలాగే అగ్గి తెగులు ఆశించిన పొలాలకు ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు మందుకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుట్టుపల్లి ఎల్ఐపురం సర్పంచ్‌లు, కూటమి నాయకులు జగన్ అప్పారావు, వ్యవసాయ సహాయకులు షన్ముఖ, ప్రకాష్ పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త

## మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం పలికిన ఎన్ఇఆర్

రణస్థలం, సెప్టెంబరు 26ప్రభాతవార్త :



జిల్లా పర్యటనకు గురువారం విచ్చేసిన రాష్ర ఐటీ మంత్రి నారా లోకేష్‌కు మండల కేంద్రం జెఆర్‌పురం రామ తీర్థాలు జంక్షన్ వద్ద ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వర రావు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ఎమ్మెల్యేతో పాటు కూటిమి నాయకులను ఆయన అప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డీజీఎం ఆనందరావు పాల్గొన్నారు.

## వంద రోజుల్లో అద్భుతాలు సృష్టించిన ప్రభుత్వం



బూర్జ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

వంద రోజుల్లోనే అద్భుతాలను సృష్టించి రాష్ట్ర ప్రజలకు సంతృప్తికరమైన పాలన అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం మండలం లోని పాలవలస గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులతో ఆయన గ్రామంలో ఇంటింటా పర్యటించి వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమాన్ని, అభివృద్ధి గూర్చి ప్రజలకు వివరించారు. ఇంటింటా వంద రోజులు పాలనపై కరపత్రాలు పంపిణీ చేసి స్టిక్కర్లును అంటిం చారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గత వైసీపీ పాలనలో అన్ని రంగాలకు చెందిన ప్రజలు దుర్భరమైన జీవితాన్ని అనుభవించి నరకాన్ని చూశారని తద్వారా విసుగు చెంది పని చేసే మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారన్నారు. వారి రుణం తీర్చుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కంకణం కట్టుకున్నారన్నారు. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపిస్తున్న ఇది మంచి ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ ఆన్నెపు రామకృష్ణనాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు, మండల టీడీపీ అధ్యక్షుడు వావిలపల్లి రాంజీ, తెలుగుదేశం నాయకులు పైడి సత్యప్రసాద్, పిల్ల కన్నమనాయుడు, స్థానిక నాయకులు జల్లు పోలినాయుడు, కొత్తకోట శ్రీధర్, చక్రధర్, ఎంపీడీఓ తిరుపతిరావు, వ్యవసాయశాఖ ఏఓ శ్రీనివాసరావు, గృహనిర్మాణశాఖ ఏఈ కొరికాన లక్ష్మీనారాయణ, తెలుగుదేశం, జనసేన పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, కూటమి ప్రభుత్వ నాయకులు, వివిధ శాఖల అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద మహిళ చికిత్సకు ఆర్థిక సాయం

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



ఒడిశా జయంతిపురంనకు చెందిన సంతోష్‌బెహరా అనే వ్యక్తికి తలకు బలమైన గాయం కావడంతో ప్రభుత్వ ఆసు పత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరు పేద కుటుంబం కావడంతో తేలుకుంచి గ్రామానికి చెందిన యువభారత్ సేవా ఫౌండేషన్ 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసింది.

## శ్రీ ముఖలింగం గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం'



జలుమూరు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీముఖలింగేశ్వర స్వామిని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శ్రీముఖ లింగంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని ఈ వంద రోజుల ఎన్‌డీఏ పాలనలో సీఎం చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత 'ఇది మంచి ప్రభుత్వం' అనిపించుకుంటున్నారన్నారు. అనంతరం రూ.20లక్షల రూపాయల నిధులతో శ్రీముఖలింగేశ్వర స్వామి ఆలయానికి ఉత్తర మరియు పడమర వైపు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాన చేశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ ప్రతినిధి మెండ రాంబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బగ్గు గోవిందరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలమల చంద్రభూషణ్, సర్పంచ్‌లు తమ్మనగారి సతీష్‌కుమార్, పంచిరెడ్డి రామచంద్రరావు, గరుగుబెల్లి రమణమూర్తి, పొన్నాన దాలయ్య, గుండ మన్మథరావు, తహశీల్దార్, ఎంపీడీఓ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెల్లిగడ్డ బ్రిడ్జిని పరిశీలించిన ఆర్ అండ్ బి అధికారులు

సంతకవిటి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



మండలంలో సిరిపురం గ్రామం సమీపంలో ఉన్న రెల్లిగడ్డ బ్రిడ్జిను గురువారం నాడు ఆర్‌అండ్‌బి అధికారులు పరిశీలించడం జరిగింది. మొన్న తుపాన్ కారణంగా వరదకు కొట్టుకుపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సంతకవిటి నుంచి పొందూరు వెళ్లే వాహనాలకు అంతరాయం ఏర్పడింది. దీనికి తాత్కాలిక ప్రతిపాదన మరమ్మతులు చేపడుతున్నట్లు వారు తెలిపారు. బ్రిడ్జిని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి అధికారులు, టీడీపీ కార్యకర్తలు, నారాయణప్పడు తదితరులు పాల్గొనడం జరిగింది.

## 28న వైకాపా తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



ఆమదాలవలస, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

తిరుమల పవిత్రతను లడ్డు విశిష్టతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపవిత్రం చేసినందుకు గాను ఆ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు వైఎస్సార్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో మరియు మండల కేంద్రాల్లో వైఎస్సార్ పార్టీ శ్రేణులు స్థానిక దేవాలయాల్లో ప్రత్యేకపూజలు చేసి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రతిష్టను లడ్డు పవిత్రతను ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింప జేయాలని మాజీ స్పీకర్ జిల్లా పార్లమెంటరీ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు తమ్మినేని సీతారాం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు దిగ్విజయం చేయాలని కోరారు.

### సంపూర్ణ సమీకృత దాణాను

## పాడి రైతులు సద్వినియోగపర్చుకోవాలి

సరుబుజ్జిలి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



మండలంలోని పాడి రైతులందరూ 60శాతం సబ్సిడీపై అందజేస్తున్న సంపూర్ణ సమీకృత దాణాను (టిఎంఆర్) సద్వినియోగపర్చుకోవాలని, ఈ దాణాతో పశువులకు తగ్గ సంపూర్ణ ఖనిజాలు, విట మిన్లు కలిపి ఒకే ఫీడ్‌లో అందు తాయని సరుబుజ్జిలి పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ సుబ్రహ్మణ్యం అన్నారు. మండల కేంద్రంలో మరియు సలాంత్రి గ్రామంలో గురువారం లబ్ధిదారులకు సంపూర్ణ సమీకృత దాణాను సబ్సిడీపై అందజేశారు. ఒక యూనిట్‌కు రెండు వందల కేజీలు చొప్పున దాని విలువ 3160 రూపాయలుగా, 60శాతం సబ్సిడీ 1850 రూపాయలుగాను పాడి రైతులు చెల్లించవల్సిన విలువ 1300 రూపాయలకు ఒక యూనిట్ చొప్పున రైతులకు టీఎంఆర్ పశుదాణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తపురం పశువైద్య శాఖ అధికారి డాక్టర్ సంతోష్‌కుమార్ షలంత్రి ఎంపీటీసీ శివ్వాల సూర్యనారాయణ, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# ఆశలన్నీ గల్లంతే..

## ఒక్క మ్యాచ్ ఆడకుండానే ఔట్

### టీమిండియా నుండి ముగ్గురు ప్లేయర్ల విడుదల

**ఢిల్లీ:** ఎన్నో ఆశలతో భారత్ జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన ప్లేయర్లు ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండానే స్క్వాడ్ నుండి ఔటయ్యారు. ఈ నెల 27వ తేదీన కాన్పూర్‌లో బాంగ్లాదేశ్‌తో జరగనున్న రెండో టెస్టు మ్యాచ్ సిరీస్‌కు ఎంపికైన సర్ఫరాజ్ ఖాన్, ధృవ్ జురెల్, యశ్ దయాల్‌లు తాజాగా భారత్ జట్టు నుండి అనివార్య పరిస్థితుల్లో తప్పుకోవాల్సి వచ్చింది. ఈ బంగ్లాదేశ్-భారత్ మధ్య టెస్ట్ మ్యాచ్‌కు మధ్యలో ఈ సారి దేశవాళీ క్రికెట్ మ్యాచ్ ఇరానీ కప్ మ్యాచ్ కూడా జరగనుంది. ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ రంజీ ఛాంపియన్ ముంబైతో పాటు, మిగిలిన భారత్‌లోని జట్లు తలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో అక్టోబరు 1వ తేదీ నుండి జరిగే ఇరానీ కప్ కోసం ఎంపిక కావడంతో భారత్ టెస్టు జట్టు నుండి ఇప్పుడు ఈ ముగ్గురు ఆటగాళ్లను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు విడుదల చేసింది. దీనికి సంబంధించి ఇరానీ కప్ కోసం ఎంపిక చేసిన ముంబై జట్టులో సర్ఫరాజ్‌కు ఇప్పటికే చోటు దక్కించుకున్నాడు. ఇక ధృవ్ జురెల్, యష్ దయాల్ మిగిలిన భారత్ జట్టులో సభ్యులు కావడంతో ఇరానీ కప్‌లో మిగిలిన జట్ల తరపున వీరు ఎంపిక కానున్నారు. దీంతో ఈ ముగ్గురు ఇరానీ కప్‌లో పోటీపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాగా భారత్, బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి అంతర్జాతీయ టెస్టు మ్యాచ్‌లో ఈ సర్ఫరాజ్ ఖాన్, ధృవ్ జురెల్, యశ్ దయాల్‌లు బెంచ్‌పై వేచి ఉన్నారు. అలాగే 2వ టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో పోటీ పడే టీమిండియాలో ఎంపికైనా, గ్రౌండ్‌లోకి వచ్చి ఒక్క బంతి కూడా కొట్టకుండానే ఇప్పుడు ఆ జట్టు నుండి వైదొలగాల్సి వచ్చింది. ఈ నెల 27 నుండి భారత-బంగ్లాదేశ్ మధ్య రెండో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇరానీ కప్ మ్యాచ్ అక్టోబరు 1వ తేదీ నుండి మొదలు కానుంది. ఒకవేళ టీమిండియా తరపున టెస్టుల్లో కనిపిస్తే అవకాశం లేకపోవడంతో ఇక తప్పనిసరి పరిస్థితుల్లో ఈ ముగ్గురు ఆటగాళ్లు ఇరానీ కప్ మ్యాచ్‌కు తలపడే జట్లలో చేరాల్సి ఉంటుంది.

## భారత్ రెజ్లర్ ఫోగాట్‌కు డోపింగ్ నిరోధక సంస్థ నోటీసులు

**ఢిల్లీ:** భారత్ స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్‌కు జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) నోటసులు జారీ చేసింది. ఎప్పుడు ఎక్కడ ఉన్నారనే అంశంపై 14 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఈ నెల 9న హరియాణలోని ఖర్ఖోడ గ్రామంలో డోప్ టెస్టు నిర్వహించాలనుకుంటే ఆ సమయంలో ఫోగాట్ అందుబాటులో లేకపోవడంతో డోపింగ్ నిరోధక సంస్థ ఈ నోటీసులు జారీ చేసింది. కాగా పారిస్ ఒలింపిక్స్ ఫైనల్స్‌కు చేరిన వినేశ్ ఫోగాట్ 100 గ్రాములు అధిక బరువు




కారణంగా అందులో పోటీ నుండి అనర్హతకు గురైంది. ఆ తర్వాత కెరీర్‌కు వీడ్కోలు చెప్పిన ఫోగాట్ కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయాల్లోకి అడుగు పెట్టింది. హరియాణాలోని జులానా నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థికిగా అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచింది. ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో తలమునకలై ఉంది. ఈ నేపథ్యంలో ఎప్పుడు,ఎక్కడ ఉన్నారనే వివరాలను అందించనందుకు గాను ఫోగాట్‌కు నోటీసులు ఇచ్చినట్లు జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ వెల్లడించింది. డోప్ నిరోధక అధికారి హాజరైన సమయంలో ఫోగాట్ అందుబాటులో లేరని, అందుకే ఈ నోటీసులు జారీ చేశామని స్పష్టం చేసింది.


## వన్డే సిరీస్ భారత్ కైవసం

**ఢిల్లీ:** అండర్-19 యూత్‌వన్డేలో భారత్ ఆస్ట్రేలియాను చిత్తుగా ఓడించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను భారత్ 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. సిరీస్‌లో భాగంగా గురువారం జరిగిన నామమాత్రపు మూడో వన్డేలో భారత్7 పరుగులతేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 324 పరుగులు చేసింది. కెప్టెన్ మొహమ్మద్ అమాన్ 71 పరుగులు, ఓపెనర్ రుద్రపటేల్ 77పరుగులతో అర్ధ సెంచరీ చేసి రాణించగా, హరివంశ్ సిగ్ 46 పరుగులు,కిరణ్ చోర్‌మలే 30 పరుగులు, హార్దిక్ రాజ్ 30 పరుగులు చేసి పర్వాలేదనిపించారు. ఆసిస్‌బౌలర్లలో ఎయిడెన్ ఓకాన్నర్ 4 వికెట్లు పడగొట్టగా, లాచ్లన్‌రనాల్డ్ 2వికెట్లు, క్రిస్టియన్ హోవ్, హ్యారీ హోయెక్స్‌ట్రాతలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం 325 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా కెప్టెన్ ఒలివర్ పీక్ 111 పరుగులు, స్టీవెన్ హోగన్ 104 పరుగుల సెంచరీలతో కదం తొక్కడంతో లక్ష్యానికి చేరువగా వచ్చింది. ఎయిడెన్ ఓ కాన్నర్ వేగంగా 35 పరుగులు చేసినప్పటికీ ఆసిస్ లక్ష్యాన్ని చేరుకోలేక పోయింది. అయితే ఆఖర్లో భారత్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఆసిస్‌కు పరాభవం తప్పలేదు.

## భారీ స్కోర్ దిశగా శ్రీలంక

### న్యూజిలాండ్‌పై తొలి ఇన్నింగ్స్‌లో 306 పరుగులు

**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో శ్రీలంక భారీ స్కోరు దిశగా దూసుకు పోతోంది. గాలే వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు సత్తా చాటులోంది. ఈ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేస్తూ తొలి రోజు గురువారం ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 306 పరుగులు చేసింది. దినేశ్ చండీమల్ 116 పరుగులతో సూపర్ సెంచరీ చేసి కదం తొక్కగా, ఏంజెలో మాథ్యూస్ 78 పరుగులతో నాటౌట్‌గాను, కమిందు మెండిస్ 51 పరుగులతో నాటౌట్‌గా అర్థ సెంచరీలు చేసి రాణించారు. దిముత్ కరుణరత్నే 46 పరుగులతో ఫర్వాలేదనిపించగా, పథుమ్ నిస్సంకకేవలం ఒక్క పరుగుకే ఔటై నిరాశపరిచాడు. న్యూజిలాండ్ బౌలర్లలో టిమ్ సౌథీ, గ్లెన్ ఫిలిప్స్‌తలో వికెట్ పడగొట్టగా, కరుణ రత్నే రనౌటయ్యాడు. కాగా రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం న్యూజిలాండ్ జట్టు శ్రీలంకలో పర్యటిస్తోంది. ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో శ్రీలంక 63 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను మట్టి కరిపించింది. ఈ మ్యాచ్‌లో కమిందు మెండిస్ సెంచరీతో, ప్రభాత్ జయసూర్య 9 వికెట్లు తీసి లంక గెలుపులో ప్రధాన పాత్ర పోషించారు.




## మకావ్ ఓపెన్ వరల్డ్ టోర్నీ ప్రిక్వార్టర్ ఫైనల్లో శ్రీకాంత్

**ఢిల్లీ:** ప్రపంచ మాజీ నంబర్ వన్, భారత్ బ్యాడ్మింటన్ స్టార్ ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్ నాలుగు నెలల విరామం తర్వాత బరిలోకి దిగిన తొలి టోర్నమెంట్‌లో శుభారంభం చేశాడు. మకావ్ ఓపెన్ టూర్ సూపర్- 300 టోర్నీలో ప్రిక్వార్ ఫైనల్లోకి ప్రవేశించాడు. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో అతడు 21-14, 21-15తో ఇజ్రాయెల్‌కు చెందని డానిల్ రొవెంకోపై నెగ్గాడు. 35 నిముషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో శ్రీకాంత్ రెండు గేముల్లోనూ పూర్తి ఆధిపత్యం చలాయించాడు. కాగా మరో తొలి రౌండ్‌లో ఆయుశ్ శెట్టి 21-13, 21-5తో సహచరుడు లాప్ మిశ్రాను ఓడించాడు. ఇతర మ్యాచ్‌ల్లో భారత్ ప్లేయర్లు శంకర్ ముత్తు స్వామి 14-21, 21-10, 12-21తో థాయ్‌లాండ్‌కు చెందిన పనిట్ చాపోన్ చేతిలోను, చిరాగ్ సేన్ 12-21, 17-21తో హాంకాంగ్‌కు



చెందిన లాంగ్ అంగుస్ చేతిలోను, మిథున్ 12-21, 15-21తో చైనీస్ తైపీకి చెందిన హువాంగ్ యు కాయ్ చేతిలోను, సమీర్ వర్మ 21-18, 11-21, 13-21తో చైనాకు చెందిన వాంగ్ జెంగ్ జింగ్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఇక మిక్స్‌డ్ డబుల్స్ తొలి రైండ్‌లో సిక్కిరెడ్డి-సుమీతరెడ్డి జోడీ 24-22, 10-21, 21-13తో మలేషియాకు చెందిన లూ వింగ్ కున్-హో లోఈ జంటను ఓడించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. అలాగే రుత్విక శివాని-రోహన్ కపూర్ ద్వయం 21-23, 22-24తో థాయ్‌లాండ్‌కు చెందిన రుతానాపక్-జిహెనిదా జంట చేతిలో పోరాడి ఓడింది. మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో సిక్కిరెడ్డి-రుత్విక జోడీ 17-21, 19-21తో చైనీస్ తైపీకి చెందిన నికోల్ చాన్-యాంగ్ చు యున్ జోడీ చేతిలో పరాజయం చెందింది.

## స్పైస్‌జెట్ మూడు నెలల వేతన బకాయిలు చెల్లింపు


**ముంబై, సెప్టెంబర్ 26:** ప్రముఖ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ గురువారం ఉద్యోగుల వేతన బకాయిలు చెల్లించినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపారు. ఈ నెల 16 నుంచి 18 వరకు కంపెనీ క్యూఐపీ ద్వారా నిధులు సేకరించింది. దాంతో రూ.3వేల కోట్లు సమీకరించింది. సంస్థ ఉద్యోగులకు జూన్ నుంచి వేతనాలు చెల్లించడం లేదని గతంలో వార్తలు వచ్చాయి. దాంతో పాటు ఏప్రిల్ 2020- ఆగస్టు 2023 మధ్య ఉద్యోగుల జీతాలకు సంబంధించిన రూ.220 కోట్ల టిడిఎస్‌ను చెల్లించలేదనే వాదనలున్నాయి. ఈ వార్తలు వచ్చిన కొన్ని రోజులకే కంపెనీ క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ (క్యూఐపీ) ద్వారా నిధులు సేకరించేందుకు పూనుకుంది. ఫలితంగా క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్ నుంచి రూ.3వేల కోట్లను సమీకరించింది. ఈ సొమ్ములోని కొంత మొత్తాన్ని ఉద్యోగుల వేతనాలు, టిడిఎస్ చెల్లించేందుకు వినియోగించినట్లు కొందరు అధికారులు తెలిపారు. కంపెనీ



ప్రకటించిన క్యూఐపీలో దాదాపు 87 దేశీయ, అంతర్జాతీయ సంస్థలు పాల్గొని ఈ ఇష్యూను సబ్‌స్క్రైబ్ చేసుకున్నాయి. ఇదిలా ఉండగా, డిజిసిఎ డేటా ప్రకారం స్పైస్‌జెట్ ఎయిర్‌లైన్ మార్కెట్ వాటా తగ్గిపోతోంది. జనవరిలో ఈ వాటా 5.6 శాతంగా ఉంది. క్రమంగా ఇది తగ్గిపోతూ ఆగస్టులో 2.3 శాతానికి చేరింది. 2021లో ఎయిర్‌లైన్ మార్కెట్ వాటా 10.5 శాతంగా నమోదవ్వడం విశేషం. సంస్థ పరిధిలోని విమానాల సంఖ్య 2019లో 74గా ఉండేది. 2024లో వీటి సంఖ్య 28కి చేరింది.

## పుంజుకుంటోన్న 'అనిల్' వ్యాపార సామ్రాజ్యం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:** ఆసియా లోనే అపర కుబేరుడైన ముఖేష్ అంబానీ తమ్ముడు అనిల్ అంబానీ కూడా 2008లో 42 బిలియన్ డాలర్ల నెట్‌వర్త్‌తో ప్రపంచంలోనే ఆరో అత్యంత సంపన్నుడిగా ఉండేవారు. తర్వాత ఆయన అనేక ఒడుదు డుకులను ఎదుర్కొంటూ రూ.24వేల కోట్ల విలువైన బాండ్లను చెల్లించ లేక రిలయన్స్ కేపిటల్ 2021లో దివాళా తీసే వరకూ వచ్చేశారు. వరుస పరాజయాలు ఎదుర్కొం టున్న అనిల్ అంబానీకి చూసి చాలా మంది ఇక ఆయన పుంజు కోలేడనే అభిప్రాయానికి వచ్చేశారు. కానీ ఎన్ని వైఫల్యాలు ఎదురైనా దృఢనిశ్చయంతో ముందుకు సాగిన అనిల్ అంబానీ అద్భుతమైన పునరాగమనం చేస్తున్నారు. ఈ యేడాది సెప్టెంబర్ నెల రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి అనుకూలమైనదిగా మారుతోంది. ఎందుకంటే 18 నుంచి 21 తేదీల మధ్య కేవలం మూడు రోజుల్లోనే గ్రూప్ తమ అప్పులు దాదాపు తీరిపోయినట్లు ప్రకటించింది. దీర్ఘకాలిక నిధుల సేకరణ ప్రణాళికలను కూడా అమలు చేస్తోంది. రిలయన్స్ పవర్ భారీ ఆర్డర్‌ను అందుకుంది. దాని షేర్లను పెంచుకుంది. ఇక రిలయన్స్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ రుణ రహితం దిశగా వేగంగా కదులు తోంది. రిలయన్స్ కమ్యూనికేషన్స్ నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ నుంచి అనుకూలమైన వార్తలను అందుకుంది. అనిల్ అంబానీకి పెద్ద ఊరటగా కంపెనీ దివాలా పరిష్కార ప్రక్రియ ప్రారంభమైన తర్వాత చేసిన అంచనా ఆధారంగా రిలయన్స్ కమ్యూనికేషన్స్‌పై బకాయిలను క్లెయిమ్ చేయాలని రాష్ట్ర పన్ను శాఖ దాఖలు చేసిన పిటిషన్‌ను ఎన్‌సిఎల్‌ఎటి పక్కన పెట్టిందని తాజాగా నివేదించింది. తన నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్ కంపెనీల పురోగతితో అనిల్ అంబానీ నెట్‌వర్త్ కూడా పుంజుకుంటోంది. నిధుల చేరిక ఫలితంగా ఇటీవలి ఫైలింగ్‌ల ప్రకారం రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నికర విలువ రూ.9వేల కోట్ల నుంచి రూ.12వేల కోట్లకు పెరుగుతుందని అంచనా వేశారు.



## వయాకామ్ బోర్డులోకి నీతా, ఆకాశ్ అంబానీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:** ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్, వాల్ట్ డిస్నీకి చెందిన మీడియా వ్యాపారాల విలీ నంలో మరో ముందడుగు పడిం ది. విలీనం నేపథ్యంలో రిల యన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నీతా అంబానీ, రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ చైర్మన్ ఆకాశ్ అంబానీ వయాకామ్ 18 బోర్డులో చేరినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. వయాకామ్ 18 అనేది రిలయన్స్ ఇండ స్ట్రీస్, బోధి ట్రీ సిస్టమ్స్‌కు చెందిన మీడియా, ఎంటర్‌టైన మెంట్ విభాగం. ప్రతిపాదిత విలీనానికి ఇప్పటికే కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ), నేషనల్ కంపెనీ లా





ట్రిబ్యునల్ ఆమోద ముద్ర వేశాయి. సిసిఐ సూచనల మేరకు వ్యాపారంలో చిన్నపాటి మార్పులు మినహా ఇప్పటికే విలీన ప్రక్రియ తుది దశకు చేరింది. ఈ క్రమంలో తల్లీ, కుమారులు బోర్డులో చేరడం విశేషం. వీరితో పాటు బోధి ట్రీ సిస్టమ్స్ కో ప్రమోటర్ జేమ్స్ ముర్డోచ్, కతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీకి చెందిన మహ్మద్ అహ్మద్ అల్ హర్దన్, రిలయన్స్‌లో మీడియా, కంటెంట్ వ్యాపార విభాగం ప్రెసిడెంట్ జ్యోతి దేశ్ పాండే, శువా మొండల్ తదితరులు వయాకామ్ 18 బోర్డులో నియమితులయ్యారు. విలీనం అనంతరం ఏర్పడే కొత్త సంస్థలో రెండు స్ట్రీమింగ్ సేవలు, 120 టివి ఛానళ్లు ఉంటాయి. విలీన కంపెనీలో రిలయన్స్ ఇండస్ట్రీస్, అనుబంధ సంస్థలకు 63.16 శాతం వాటా ఉంటుంది. మిగతా 36.84 శాతం వాటా వాల్ట్ డిస్నీకి ఉంటుంది. సంయుక్త సంస్థకు ముఖేష్ అంబానీ భార్య నీతా అంబానీ నేతృత్వం వహిస్తారు. డిస్నీ మాజీ ఎగ్జిక్యూటివ్ అయిన ఉదయ్ శంకర్ వైస్ చైర్‌పర్సన్‌గా ఉంటారు. విలీనం తర్వాత రూ.70వేల కోట్ల విలువతో దేశంలోనే అతిపెద్ద మీడియా సామ్రాజ్యం ఏర్పడనుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.